

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 333, పేజీలు : 12 వెల : 6.50


## 8.30 శాతానికి పెరిగిన నిరుద్యోగం

## నడ్డాకు అధ్యక్ష పదవీ గండం!

9లో



## ప్రపంచ జనాభా 794.26 కోట్లు

### జనవరి ఫస్ట్‌కి లెక్క..

**ఐక్యరాజ్యసమితి, జనవరి 1:** కొత్త సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న తరుణంలోప్రపంచ జనాభా కూడా కొత్త గణాంకాలు నమోదుచేస్తోంది. ప్రతి తొమ్మిది సెకన్లకు ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ఒకరు జన్మిస్తుంటే ప్రతి పది సెకన్లకు ఒక్కరుచొప్పున చనిపోతున్నారు. అమెరికా జనాభాలోప్రతి 32 సెకన్లకు ఒకరు చొప్పున వలసపోతున్నట్లు తేలింది. సగటున ప్రతి 27 సెకన్లకు అమెరికాపరంగా చూస్తే ఒక్కొక్కరుచొప్పున వలసలుపోతున్నారు. ప్రపంచ జనాభా 2023 జనవరి ఒకటవ తేదీనాటికి 794.26,45,086 మందిగా ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి అంచనావేసింది. గత ఏడాది అంటే 2022 కొత్త సంవత్సర ప్రారంభ తేదీతో పోలిస్తే ≫2

## లైంగిక ఆరోపణలు: హర్యానా క్రీడల మంత్రి సందీప్ సింగ్ రాజీనామా



**న్యూఢిల్లీ, జనవరి 1:** హర్యానా క్రీడలశాఖ మంత్రి సందీప్‌సింగ్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదు కావడంతో, ఆయన తన మంత్రి పదవికి రాజీనామాచేశారు. తన ఇమేజ్‌ని దెబ్బ తీసేందుకే ఆమెతో కొందరు ఈ ఆరోపణలు చేయిస్తున్నారని సందీప్‌సింగ్ అంటున్నారు. దీనిపై క్షుణ్ణంగా దర్యాప్తు జరగాలని ఆయన కోరుతున్నారు. తాను అందుకే మంత్రి పదవికి రాజీనామా చేశానన్నారు. సందీప్‌సింగ్ మంత్రి పదవికి చేసిన రాజీనామా పత్రాన్ని హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ కట్టర్‌కు ఆది వారం అందజేశారు. మంత్రి సందీప్‌సింగ్ లైంగికంగా వేధించారని, బెదిరించారని జూనియర్ అథ్లెట్ కోచ్ ఫిర్యాదు చేయడంతో చండీగఢ్ సెక్టార్ 26 పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. తనకు అనుకూలంగా వ్యవహరిస్తే అన్ని సౌకర్యాలు కల్పిస్తానంటూ సందీప్‌సింగ్ తనను లైంగికంగా వేధించారని హర్యానాకు ≫2

## యుపి కేంద్రంగా నిరుద్యోగులకు వల

### కోట్లు కొల్లగొట్టిన టెక్కీలు

### 5 రాష్ట్రాల్లో 50 వేల మందికి టోపీ



## కాబూల్‌లో భారీ పేలుడు

### 10మంది మృతి, 8 మందికి గాయాలు

**అఫ్ఘానిస్థాన్, జనవరి 1:** అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్‌లో మరోమారు భారీ పేలుడు సంభవించింది. ఆర్మీ ఎయిర్‌పోర్టు సమీపంలో ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో భారీ శబ్దంతో పేలుడు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో 10మంది మృతి చెందగా, 8మంది తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు జరిగిన ప్రాంతాన్ని తాలిబన్లు స్వాధీనం చేసుకొని రోడ్లను మూసివేశారు. ఈ ఘటనను తాలిబన్ల ఇంటీరియర్ మంత్రిత్వశాఖ ప్రతినిధి అబ్దుల్ నాఫీ టకోర్ ధ్రువీకరించారు. అయితే, పేలుడు ఎవరు జరిపిందీ ఇంకా గుర్తించలేదన్నారు. పేలుడు ≫2



ఆదివారం గుంటూరు వికాస్‌నగర్‌లోని చంద్రబాబు సభలో తొక్కిసలాట జరిగిన దృశ్యం

# చంద్రబాబు సభలో మళ్లీ తొక్కిసలాట

గుంటూరు వికాస్‌నగర్‌లో జరిగిన 'చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ' సభలో అపశ్రుతి

కానుకలు చాలకపోవడంతో సభలో ఒక్కసారిగా తొక్కిసలాట

ఓ మహిళ అక్కడికక్కడే బలి

ఆసుపత్రిలో మరో ఇద్దరు మహిళలు మృతి

పలువురికి తీవ్రగాయాలు



తొక్కిసలాటలో గాయపడిన మహిళను తరలిస్తున్న పోలీసులు

**గుంటూరు, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్య అతిథిగా చేపట్టిన చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. సభలో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మహిళలు మృతి చెందారు. పలువురుగాయపడ్డారు. ఆదివారం గుంటూరువికాస్‌నగర్‌లో ఉయ్యూరు ఫౌండేషన్ నేతృత్వంలో ఈ కానుకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రన్న కానుకసభ గురించి రెండు రోజులుగా టిడిపి నేతలు ప్రచారం చేశారు. ఈమేరకు 30వేల టోకెన్లను నేతలు పంపిణీ కూడా చేశారు. దీంతో ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున మహిళలు, వృద్ధులు విచ్చేశారు. ఈ ≫2

### బాధిత కుటుంబాలకు చంద్రబాబు రూ.5లక్షల ఆర్థికసాయం

### సిఎం జగన్ రూ.2లక్షలు పరిహారం

2లో

# పిహెచ్‌సిలలో ఆరు ప్రత్యేక వైద్యసేవలు

### రాష్ట్రంలో వైద్యరంగం బలోపేతం

### ప్రభుత్వాసుపత్రుల్లో సూపర్‌స్పెషాలిటీ సేవలు

### ఆరోగ్యశ్రీపరిధిలో వార్షికాదాయం 5లక్షలకు పెంపు: సిఎం జగన్



**విజయవాడ, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణస్థాయి నుంచి ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాల్లో ఎటువంటి వ్యాధికైనా అవసరమైన చికిత్సలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో వైద్యరంగాన్ని పటిష్టంచేసే దిశలో ప్రభుత్వం క్షేత్రస్థాయిలోని విలేజీ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి అత్యున్నత స్థాయి వైద్యశాల వరకు ప్రత్యేకరీతిలో సదుపాయాలు అదుపులోకి తీసుకుని వస్తున్నామన్నారు. అత్యవసర వైద్యసహాయక చర్యలు అవసరమైన సందర్భంలోను ఫ్రీకాన్సరీ మందులను అందించి, వెంటనే పైస్థాయి ఆస్పత్రులకు వారిని పంపించేందుకు అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ వైద్యశాలలను సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ప్రతిప్రాథమిక ఆస్పత్రి 24గంటలు వైద్య సేవలను అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రంలోను, పొరుగురాష్ట్రాల్లోను ఎటువంటి జబ్బుకైనా వైద్యం అందజేస్తున్నామన్నారు. ఈ దిశలోనే ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిధిలో వైద్యం పొందేందుకు కనీస వార్షికాదాయాన్ని రూ.5 లక్షలు చేస్తున్నామన్నారు. ఆరోగ్య ఆసరా పరిధిని విస్తరించామన్నారు. ఈ క్రమంలో వైద్యం గ్రామీణ స్థాయి నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా రూ.16000 కోట్లుపైగా వ్యయం చేస్తున్నామన్నారు. సర్వైకల్, బ్రెస్ట్ కేన్సర్ వంటి వ్యాధులకు చికిత్సను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు. అయితే ఈ సేవలను సామాజిక వైద్యకేంద్రాలు, ఏరియా ఆస్పత్రుల్లోను లభించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యం మరింత చేరువకానుందన్నారు. అర్ధరాత్రో అపరాత్రో పేషెంటు వెళితే ఎవరూ అందుబాటులో లేరన్న విమర్శలకు ఇక తావుండదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఉదయం 8గంటల నుంచి సాయంత్ర 4 గంటలవరకు ఔట్‌పేషెంటు సేవలు అందు ≫2

## సెమీఫైనల్స్‌కు పార్టీలు రెడీ!

### కొత్తయేడాదిలో ఎనిమిది అసెంబ్లీలకు పోలింగ్

### క్యాలెండర్ దాటక మునుపే

# పెన్షన్ కానుక పంపిణీ

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నడు లేని రీతిలో ఏపీ ప్రభుత్వం ఈ జనవరి 1వ తేదికి నూతన ప్రయోగం చేసింది. వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్దిదారులకు ఈ నెల నుంచి రూ.2750 పెన్షన్‌ను అందిస్తున్న ప్రభుత్వం.ఆదివారం తొలిగంటలు( అర్ధరాత్రిదాటిన తరువాత 12.05గంటలకు) లబ్దిదారులకు నేరుగా గ్రామ వాలంటీర్లు నేరుగా ఇంటికి వెళ్ళి పెన్షన్ అందించారు. రోజు ప్రవేశించిన కొద్ది నిమిషాల్లో లబ్దిదారులకు పెన్షన్ అందడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కొత్త సంవత్సరం 64 లక్షలమందికి పైగా పెన్షన్‌దారులు ఉన్నారు. వీరిలో కొత్త 2,31,989 మంది కొత్త పెన్షదారులున్నారు. వివిధ రకాల లబ్దిదారులకు పెన్షన్ అందించారు. అవ్వతాతలు, వితంతు, ఒంటరి మహిళ, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ఇళ్ళలో సంతోషం వెల్లి విరిసింది. లబించిన సమాచారాన్ని అనుసరించి ఆదివారం ఉదయం ఆరుగంటల సమయానికి 50శాతం మందికిపైగా లబ్దిదారులకు పెన్షన్ అందింది. సాయంత్రానికి 85శాతం మంది పెన్షన్ అందజేసారు. వివిధ కారాణాల వలన అందుబాటులో లేని లబ్దిదారులకు నేటి నుంచి వరుసగా 7 రోజుల లోపు పెన్షన్‌ను అందజేసారు. పెన్షన్‌దారులకు గత ఏడాదాంతం వరకు రూ.2500ల ఫించను అందేది. ఈ ఏడాది ఈ మొత్తాన్ని రూ.2750లకు పెంచారు. అది క్యాలెండర్‌లో తేది మారిమారక ముందే పెన్షన్‌ను అందించారు.

నూతనంగా పెన్షన్ మొత్తం పెంపు నేపథ్యంలో ప్రభుత్వం వారోత్సవాలను నిర్వహిస్తుంది. రాజమండ్రిలో జరిగే కార్యక్రమంలో ఈ నెల 3న ఈ వారోత్సవాల్లో సీఎం జగన్ పాల్గొంటారని సమాచారం.

# ఎపి దారిలో బిఆర్ఎస్ 'కారు'

### పలువురు నేతలను ఆకర్షించేయత్నం, తోట చంద్రశేఖర్, రావెల కిశోర్‌బాబు బిఆర్ఎస్‌లో చేరడానికి రంగం సిద్ధం

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తమ ఉనికి చాటుకునేందుకు భారత రాష్ట్రీయ సమితి(బిఆర్ఎస్)పావులు కదుపుతుంది. పలువరు అంతగా ప్రాచుర్యంలో లేని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులను ఆకర్షించే ప్రయత్నం ఆరంభించింది. ఇందులో భాగంగా కీలకంగా జనసేన, టీడీపీ. బిఎస్‌పి, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులపై ఆకర్ష మంత్రం ప్రయోగిస్తోంది. ఇందులో భాగంగా పలువురు ఒకప్పటి కీలక రాజకీయ నేతలను పార్టీలో చేర్చుకోవడానికి రంగం సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగా విజయవాడ నగరంలో టీడీపీ వర్గపోరు అంశంతో విసిగివున్న నేతలను పార్టీలో చేరుకుంటున్నట్లు సమాచారం. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో కేసీఆర్ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, అదే వర్గంలో బిసిలూ ఉన్న నాయకులకు కొన్ని గ్రామాల్లో పట్టుఉంది. వీరిలో రియల్టర్ రంగంలో ఉన్నారు. వారిని పార్టీలోకి చేర్చుకుంటున్నారు. ఈ గ్రామాల, విజయవాడ. కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ఉన్న కొన్ని కీలక పట్టణాలు, మేజర్ పంచాయతీల్లో నాయకులు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారు. టీఆర్ఎస్‌కు



రావెల కిశోర్‌బాబు, తోట చంద్రశేఖర్

భీఆర్ఎస్‌గా జాతీయ గుర్తింపు వచ్చిన నేపథ్యంలో ఆయా గ్రామాలకు చెందిన యువకులు బ్యానర్లు కట్టారు. వీరిలో అయిదారుగురు ఇటీవల కేసీఆర్‌ను కలిసారు. వారితో ఏపీలో బిఆర్ఎస్ విస్తరించే ప్రయత్నాలపై కేసీఆర్ చర్చించారు. వీరిలో ఒకరిద్దరు లెటరు హెడ్‌లకు పరిమితమైన సంస్థల నేతలుగా గుర్తించిన కేసీఆర్ వారిపై నమ్మకం పెట్టుకోలేదు. ఫోటోలు దిగి పంపించేసారు. ఈ పరిణామం నడుమ జనసేన నేత తోట చంద్రశేఖర్ భారాసలో చేరడానికి రంగం సిద్ధమైంది. ఈయన ఐఏఎస్ అధికారిగా ఉండి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ప్రజారాజ్యం పార్టీల చేరారు. 2009లో గుంటూరు నుంచి ఎంపీఆ పోటీచేసి ఓడిపోయారు. ఆతరువాత 2014లో వైకాంగ్రెస్ తరపున ఏలూరు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2019లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి జనసేన ఎమ్మెల్యేఅభ్యర్థిగా పోటీ చేసినా గెలవలేదు. 2020 నుంచి జనసేనకు దూరంగా ఉంటున్నారు. ఈ పార్టీ కార్యక్రమాల్లో కుడా ఎక్కడా కన్పించలేదు. ఇప్పుడు కేసీఆర్ పార్టీని ఏపీకి విస్తరించడంతో అటుగా అడుగులు వేస్తున్నారు. ఆయన ఈ పర్యాయం తిరిగి ఏలూరు నుంచి ఎంపీగా బరిలో దిగాలనకుంటున్నారు. ఉత్తరాంధ్రలో కేసీఆర్ సామాజిక వర్గీయులు బీసీలుగా ఉన్నారు. వీరి ఓటులు అభ్యర్థుల గెలుపు ఓటును నిర్ణయించే స్థితిలో ఉన్నాయి. వీరిలో మేజార్టీలు టీడీపీలో ఉన్నారు. అందువలన ఆ వర్గానికి చెందిన కేసీఆర్ సామాజిక వర్గాలు టీడీపీ నుంచి బయటకు వచ్చే విధంగా కేసిఆర్ వ్యూహరచన చేస్తున్నారు. చంద్రశేఖర్‌తో పాటు ప్రస్తుతం బిజపిలో వున్న గత ఎన్నికల్లో టీడీపీ తరపున ఎంఎల్‌ఏగా గెలిచి మంత్రిగా పని చేసారు. ఆయన రాజకీయం యాక్టివ్‌గా లేరు. కిశోర్‌బాబు భారతీయ జనతాపార్టీకిరాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరనున్నారు. కేసీఆర్ టీడీపీలో ఉన్నప్పుడు రాజకీయ వ్యూహకర్తగా ఉన్నారు. అప్పట్లో ఆయన టీడీపీ రాజకీయశిక్షణా ≫2



## కబడ్డీ ఆడుతూ యువకుడు మృతి

### నూతన సంవత్సర వేడుకల్లో విషాదం

**విజయనగరం, ప్రభాత వార్త :** విజయనగరం జిల్లాలో నూతన సంవత్సర వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. కబడ్డీ పోటీలలో పాల్గొన్న ఓ యువకుడు మృతి చెందడం కలకలం రేపింది. అప్పటివరకూ ఎంతో ఉత్సాహంగా కబడ్డీ ఆడిన యువకుడు ఇక తమ మధ్యలేడంటూ తోటిఆటగాళ్లు, కుమారుడి మరణంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. **అసలేం జరిగిందంటే..** నూతన సంవత్సరం వచ్చిందంటే చాలు కొన్నిచోట్ల పరుగు పందెలు, ఎడ్ల పందెలు, కబడ్డీ, సింగింగ్ కాంపిటీషన్ ఇలా తోచిన విధంగా ఈవెంట్స్ నిర్వహిస్తుంటారు. విజయనగరం జిల్లాలో నూతన సంవత్సర వేడుకల్లో అపశ్రుతి నెలకొంది. పూసపాటిరేగ మండలం వెంపడం గ్రామంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించాలనుకున్నారు. అందుకు ≫2

# రైతుల కోసం 'అగ్రిల్యాబ్'లు

### సామాన్య రైతుల పొలాలకు ఉచితంగా బోరు

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, ఇంధన శాఖ సమన్వయంతో పనిచేయాలి: సిఎం జగన్

**విజయవాడ.జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో వినూత్న సంస్కరణలో భాగంగా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఇ-క్రాపింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. సామాన్య మధ్యతరగతి రైతాంగానికి సాగునీటి వసతి, ఉచిత విద్యుత్తుతో పాటు అతి తక్కువ ధరలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు అందిస్తున్నారని సీఎం జగన్ వివరించారు. ఏ పంటైన సాగుచేసి నష్టపోయామనే మాట రైతు నోట రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతు భరోసా కేంద్రాలతో పాటుగా హైరింగ్ సెంటర్లోను ఇంటర్నెట్, ఇతర టెక్నాలజీని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. వ్యవ సాయ రంగంలో నూతన సాంకేతిక విజ్ఞానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తునే సేంద్రీయ విధానాలను ప్రోత్సహిస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో వర్షపాతం, పంటలసాగు, ఇ-క్రాపింగ్, వ్యవసాయ మండళ్ళ సమావేశాలు, ఎరువుల పంపిణీ, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలపై సీఎం జగన్ వివరిస్తూ ఈ దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్ల బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు. 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ పనులు వేగవంత కావాలన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటం కం తలెత్తకుండా విద్యుత్తునుఅందుబాటులోకి తీసు కుని వస్తున్నామన్నారు, రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తురాయితీలను రైతులకు చెల్లించి దన్నారు. పగటిపూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేతరైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యా యం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిది గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. ఈ అంశంపై రైతులకు అవగాహన కలిగించాల్సి వుందనా న్నారు. గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన విద్యు త్తును పగటిపూట తొమ్మిదిగంటలపాటు ≫3



చేగొండి హరిరామజోగయ్య

## ఆమరణ దీక్షకు జోగయ్య సిద్ధం

### పోలీసులు అడ్డుపడినా ఆగదని వెల్లడి

**పాలకొల్లు - ప్రభాతవార్త :** మాజీ మంత్రి, మాజీ ఎంపి రాష్ట్ర కాపుసంఘ నాయకులు చేగొండి హరిరామజోగయ్య ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు. ఆరోగ్యం బాగోపోయినా దీక్ష వీడేదిలేదని పోలీసులు అరెస్టుచేసి ఎక్కడ పెట్టినా అక్కడే దీక్షకు కూర్చుంటానని ఆయన స్పష్టంచేసారు. నాలుగేళ్లుగా కాపుల రిజర్వేషన్ అమలుచేయకపోవడంతో తీవ్రంగా కాపు యువత నష్టపోయారని లక్షలాది ఉద్యోగాలను పోగొట్టుకున్నారన్నారు. కాపులను రాజకీయంగా ఉపాధిపరంగా ఉన్నత ఉద్యోగులుగా నియామకం కాకుండా అనాదిగా రెడ్డి రాజులు అడ్డుపతున్నారని విమర్శించారు. పాదయాత్రలో కాపులకు ఎన్నో హామీలిచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల్లో కాపులకు చేసిన మేలు ఏదీ లేదన్నారు. కాపులను ఎవరికివారు కరి ≫2



ఆదివారం న్యూఢిల్లీలో విద్యార్థుల నుండి న్యూఇయర్ గ్రీటింగ్స్ అందుకుంటున్న రాష్ట్రపతి ముర్ము

# ఎపి దారిలో బిఆర్ఎస్ 'కారు'

≫ తరగతుల్లో మోటీవేషన్ చేసారు. ఎన్టీఆర్ గద్దె దించడంలో చంద్రబాబుకు వ్యూహకర్త కేసీఆర్ వ్యవహరించారు. అందుకే ఆయనకు చంద్రబాబు రెండవ పర్యాయం శాసనసభ డిప్యూటీ స్పీకరు పదవికి చంద్రబాబు కేసీఆర్‌ను డిప్యూటీ స్పీకరు పదవికి పరిమితం చేసారు. పొమ్మనలేక పొగ పెట్టారు. ఈ పరిణామంతో కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చి. చంద్రబాబుతో సమయం స్థాయలో నిలిచారు. కేసీఆర్ టడీసీలో ఉన్నప్పుడ ఆయనకు సన్నిహితంగా ఉన్న నలుగురు మాజీ మంత్రులు బీఆర్ఎస్‌లో చేరనున్నారు. జనసేనకే చెందిన అనాకపల్లి అభ్యర్థి బిఆర్ఎస్‌లె చేరుతున్నారు. మాజీ ఐఆర్ఎస్‌గా ఉన్న చింతల పార్టసారది బిఆర్ఎస్‌లో చేరుతన్నారు. ఆచార్య విశ్వవిద్యాలయంలో బహుజన వర్గాల యువ నాయకులు బిఆర్ఎస యువజన నాయకులు చేరడానికి సిద్దంగా ఉన్నారు. ఏపీ విద్యార్థుల ఐక్యకార్యచరణం చేపట్టారు. జనవరి మూడు తరువాత మంచి రోజు చూస్తారు.

# సందీప్ సింగ్ రాజీనామా

≫ చెందిన అథ్లెట్ కోచ్ ఆరోపించారు. తనను సంతోషపెడ్తే కోరుకున్నచోట పోస్టింగ్ ఇప్పిస్తానని అన్నారు, అందుకు అంగీకరించకపోవడంతో తనను వేరే చోటికి బదిలీ చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, హోంమంత్రిశాఖ కార్యాలయం, డిజిపికి పిర్యాదు చేసినా, ఎవరూ పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. తననే కాకుండా ఇంకా చాలామంది క్రీడాకారిణులను సందీప్‌సింగ్ లైంగికంగా వేధించారని, ఆయనకు భయపడి వారెవరూ బయట చెప్పడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫిర్యాదుపై నిష్పాక్షిక దర్యాప్తు జరగాలని, తనకు సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వస్తున్నాయని, తనకు భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. సందీప్‌సింగ్ తనను ఈ ఏడాది ఫిబ్రవరి, నవంబర్ మధ్య కాలంలో వేధించారని ఆమె తెలిపారు. చండీగఢ్‌లోని ఆయన నివాసంలో తనను అసభ్యకరంగా తాకారని కూడా ఆమె ఆరోపించారు. ఐఎన్ఎల్‌డి పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేత, హర్యానా మాజీముఖ్యమంత్రి భూపీందర్‌సింగ్ హుడా కూడా ఈ ఆరోపణలపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

కురుక్షేత్ర జిల్లా పెహోవా అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సందీప్‌సింగ్ కూడా హాకీ క్రీడాకారుడే. జాతీయ జట్టుకు కెప్టెన్‌గానూ వ్యవహరించారు. 2018లో ఆయనపై సూర్మా పేరుతో బయోపిక్ కూడా వచ్చింది. అందులో పంజాబీ సింగర్ దిల్జిత్ దోసాంజ్ సందీప్ పాత్రను పోషించారు. 2007లో హాకీ వరల్డ్ కప్ సందర్భంగా ఢిల్లీకి రైలులో వెళ్తుండగా సందీప్‌సింగ్‌పై రైల్వే ఎఎస్ఐ పొరపాటున కాల్పులు జరపడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆ ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న సందీప్‌సింగ్ అప్పటి నుంచి తన ఇమేజ్‌ని పెంచుకున్నారు. ఈ కాల్పుల ఘటన సింగ్ యువకుడిగా ఉన్న సమయంలో జరిగింది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:01/01/23

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 863259
2nd Prize Rs.7000/- 60771
3rd Prize Rs.3500/-
11042 12570 17672 18942 35426
38079 67466 78861 89956 95092
4th Prize Rs.200/-
0750 3134 4104 4372 4852 5878 7315
8294 8554 9720
5th Prize Rs.100/-
1379 3229 4855 4914 5557 5630 5691
6243 8035 9767
6th Prize Rs.50/-
0028 1960 4107 5175 6028 7742 9052
0082 2100 4185 5396 6087 7795 9148
0100 2121 4357 5442 6261 8142 9167
0104 2231 4373 5496 6295 8152 9281
0164 2396 4388 5515 6500 8234 9306
1009 2398 4430 5523 6607 8270 9416
1029 2455 4555 5552 6700 8417 9417
1202 2593 4568 5604 6844 8444 9470
1212 2793 4593 5690 7031 8582 9541
1229 2814 4625 5773 7176 8643 9854
1420 2871 4836 5776 7187 8651
1732 3509 4837 5781 7326 8780
1801 3783 4840 5805 7481 8831
1835 3926 4868 5947 7632 8956
1891 3988 5013 5973 7654 8994

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 934342
2nd Prize Rs.7000/- 34880
3rd Prize Rs.3500/-
03976 23752 27937 29328 45337
48083 50092 60824 61853 84193
4th Prize Rs.200/-
0870 1222 2976 3402 4138 6110 6918
7587 7980 8896
5th Prize Rs.100/-
0131 3159 3883 6614 7014 7053 8151
8747 9010 9656
6th Prize Rs.50/-
0002 1754 3066 5963 6766 7969 8989
0101 1954 3103 6011 6786 7972 9069
0264 1956 3179 6079 6810 7978 9237
0282 2123 3787 6087 6857 8103 9271
0285 2169 3871 6154 6982 8109 9542
0353 2188 3919 6194 7032 8319 9721
0422 2193 4063 6325 7292 8351 9740
0816 2589 4098 6368 7487 8406 9789
0992 2655 4752 6404 7574 8476 9889
1100 2772 4761 6469 7596 8504 9899
1109 2854 4910 6493 7729 8616
1227 2953 4935 6572 7748 8621
1324 2967 4977 6601 7799 8687
1352 2980 5285 6610 7850 8810
1746 3012 5803 6757 7938 8828

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:01/01/23

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 723481
2nd Prize Rs.7000/- 49562
3rd Prize Rs.3500/-
00654 00807 02251 09581 15603
17748 19157 73207 77905 99183
4th Prize Rs.200/-
0743 2232 2246 2932 5452 6057 6359
8367 8644 9391
5th Prize Rs.100/-
0749 1345 1813 2526 4623 4956 7898
9290 9486 9834
6th Prize Rs.50/-
0143 1781 2472 3727 4955 6836 8674
0278 2008 2484 3730 4977 7251 8717
0299 2037 2657 3761 5279 7291 8858
0412 2043 2786 3784 5342 7360 8983
0594 2079 2856 3871 5439 7366 9142
0677 2088 2897 4242 5516 7565 9295
0689 2129 2959 4426 5838 7566 9451
0776 2144 3013 4434 5868 7600 9777
0934 2161 3071 4766 5875 7631 9891
0947 2249 3173 4781 6037 7694 9901
1275 2253 3180 4809 6302 7766
1475 2298 3271 4814 6410 7961
1549 2369 3435 4895 6518 8352
1705 2408 3443 4920 6526 8424
1759 2428 3636 4947 6549 8646

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 267853
2nd Prize Rs.7000/- 81576
3rd Prize Rs.3500/-
07183 17595 23904 27231 35208
38473 41385 58143 80273 95200
4th Prize Rs.200/-
0427 0498 2433 2926 3720 4710 4761
5403 6548 9299
5th Prize Rs.100/-
2299 4351 4751 5313 5633 7196 7383
7822 8518 9805
6th Prize Rs.50/-
0116 1934 3603 4833 6352 7985 9319
0701 2139 3614 4990 6464 8049 9351
0752 2180 3631 5049 6500 8290 9391
0965 2412 3695 5337 6651 8357 9444
0992 2533 3898 5425 6932 8426 9550
1145 2556 3960 5483 7004 8694 9886
1176 2563 3972 5553 7116 8761 9925
1264 2679 4004 5731 7203 8855 9931
1467 2729 4105 5740 7284 8866 9941
1641 2887 4118 5752 7402 8963 9990
1739 2952 4236 5816 7453 9050
1745 3016 4258 6094 7484 9090
1778 3059 4475 6132 7556 9132
1793 3104 4551 6148 7654 9209
1876 3461 4814 6225 7746 9294

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:01/01/23

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 924910
2nd Prize Rs.7000/- 68439
3rd Prize Rs.3500/-
12851 33230 46873 52240 55261
58340 60486 63650 77300 79993
4th Prize Rs.200/-
0082 4254 4430 4435 6415 7450 8135
8620 9233 9488
5th Prize Rs.100/-
0244 0280 0533 0591 1566 2743 3725
5701 5930 6597
6th Prize Rs.50/-
0312 1824 2687 4117 5596 7237 8590
0692 1866 2692 4245 5659 7255 8618
0710 2011 3119 4350 5667 7257 8659
0878 2027 3169 4423 5736 7492 8868
0988 2036 3351 4558 5750 7824 8925
0993 2155 3478 4592 5991 7840 9429
1091 2165 3486 4829 6158 7848 9514
1100 2270 3565 5008 6210 7874 9713
1170 2322 3737 5016 6755 7884 9738
1252 2325 3815 5037 6810 8027 9911
1468 2361 3958 5205 6891 8216
1488 2403 3961 5265 6975 8254
1551 2500 3987 5297 7105 8280
1558 2593 3991 5365 7228 8349
1750 2634 4096 5579 7233 8468

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 232539
2nd Prize Rs.7000/- 47447
3rd Prize Rs.3500/-
10123 16137 30698 58237 62738
69995 76903 78077 80545 94460
4th Prize Rs.200/-
1959 1966 2301 3595 3810 4866 5044
5691 6945 9590
5th Prize Rs.100/-
0386 1717 1903 1923 2528 8004 8241
8286 8397 9813
6th Prize Rs.50/-
0032 2030 3422 5018 6459 7485 8385
0077 2074 3483 5174 6479 7512 8392
0139 2196 3670 5291 6546 7702 8516
0181 2243 3677 5400 6602 7835 8658
0471 2586 3693 5428 6699 7841 8792
0557 2682 3704 5437 6732 7842 9277
0675 2761 3782 5623 6884 7864 9358
0761 2807 3802 5826 6906 7874 9548
0784 2828 4071 5863 7004 7938 9732
1230 2848 4102 5886 7120 7982 9911
1255 2865 4183 5939 7183 8034
1305 3159 4225 6015 7247 8067
1748 3163 4358 6033 7292 8085
1834 3189 4376 6244 7421 8327
1952 3270 4854 6394 7444 8382

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:01/01/23

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 165748
2nd Prize Rs.7000/- 67406
3rd Prize Rs.3500/-
01006 02604 06438 21163 23980
36701 55491 59036 88323 98144
4th Prize Rs.200/-
1911 3927 4017 4031 4052 7304 8821
9431 9726 9840
5th Prize Rs.100/-
0643 2942 3803 4718 6191 6929 7265
7337 7504 8675
6th Prize Rs.50/-
0077 1412 3561 4809 5947 7116 9035
0085 1488 3663 5027 5967 7492 9136
0187 1595 3733 5083 5977 7946 9141
0274 1923 3812 5186 6136 7959 9194
0334 2283 3816 5230 6158 7968 9232
0454 2323 3887 5430 6271 7972 9346
0550 2348 4069 5507 6322 8232 9401
0585 2422 4331 5556 6461 8259 9551
0681 2542 4386 5630 6504 8432 9916
0709 2595 4473 5683 6516 8456 9984
0716 2688 4525 5685 6559 8495
1001 2774 4562 5707 6801 8543
1122 2820 4737 5797 6955 8666
1279 3076 4771 5925 7078 8843
1409 3230 4804 5940 7099 8937

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 635357
2nd Prize Rs.7000/- 89749
3rd Prize Rs.3500/-
03674 19752 24185 27792 50778
52275 84432 91513 92759 93279
4th Prize Rs.200/-
0049 0322 0412 0432 1128 3564 6849
8420 9132 9224
5th Prize Rs.100/-
0387 2063 2206 2958 2977 5128 5903
6793 8528 9312
6th Prize Rs.50/-
0125 1369 2565 4707 6515 7670 9083
0147 1371 2568 4947 6637 8019 9094
0231 1424 2655 4966 6730 8173 9134
0237 1580 2661 5045 6766 8188 9212
0597 1659 2756 5180 6778 8258 9228
0697 1715 2873 5301 6790 8280 9265
0710 1896 3023 5335 6971 8333 9387
0714 2056 3104 5411 7016 8453 9488
0783 2118 3150 5470 7022 8507 9732
1068 2121 3775 5618 7048 8603 9989
1113 2204 3793 5667 7115 8632
1160 2265 3939 5936 7181 8823
1184 2343 4037 5959 7473 8984
1329 2426 4072 6292 7549 9033
1360 2488 4622 6317 7630 9080

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:01/01/23

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 366540
2nd Prize Rs.7000/- 84938
3rd Prize Rs.3500/-
27254 37066 46097 51640 53312
54034 54149 55297 57461 66147
4th Prize Rs.200/-
0206 1502 1524 2652 3505 4076 4710
6976 7608 8343
5th Prize Rs.100/-
1854 3677 3761 4604 5941 7602 9441
9473 9633 9853
6th Prize Rs.50/-
0254 1741 2987 3890 6016 7612 8977
0292 2074 3000 3933 6104 7669 9228
0332 2113 3005 4026 6165 8090 9269
0374 2147 3042 4594 6519 8220 9570
0562 2197 3062 4839 6679 8266 9576
0638 2234 3073 4908 7017 8283 9590
0793 2337 3173 5146 7112 8352 9637
0984 2352 3243 5362 7128 8411 9655
1179 2696 3324 5546 7224 8455 9818
1215 2752 3336 5595 7246 8499 9825
1423 2795 3399 5634 7258 8637
1527 2824 3405 5721 7369 8749
1601 2864 3466 5751 7507 8850
1651 2876 3615 5965 7509 8885
1666 2979 3826 6010 7567 8953

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 154795
2nd Prize Rs.7000/- 18019
3rd Prize Rs.3500/-
07349 39734 40230 47808 55564
89094 91545 91844 92333 94681
4th Prize Rs.200/-
1455 1592 3164 3610 4268 4319 7371
7537 7697 7844
5th Prize Rs.100/-
0959 2541 5310 5586 6436 7353 8202
8220 8369 8784
6th Prize Rs.50/-
0032 1536 3035 4733 6200 7072 8678
0217 1595 3137 4804 6247 7151 8744
0236 1708 3182 4865 6296 7347 8844
0239 1757 3205 4911 6327 7560 9043
0304 1786 3286 5296 6337 7656 9157
0398 1838 3390 5354 6345 7775 9181
0459 1858 3618 5684 6427 7826 9254
0502 1895 3629 5833 6512 8238 9347
0523 2047 3740 5847 6563 8392 9366
0649 2093 3864 5881 6617 8410 9759
0699 2289 4036 5926 6684 8514
0735 2514 4143 5938 6727 8571
1194 2522 4204 5942 6806 8630
1492 2717 4264 5944 6874 8638
1524 2757 4641 5949 6937 8677

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:01/01/23

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 863305
2nd Prize Rs.7000/- 96681
3rd Prize Rs.3500/-
17616 28389 39200 39511 41227
52421 63111 63947 74447 85334
4th Prize Rs.200/-
0228 0241 1629 2411 5447 7033 7502
8221 8242 8294
5th Prize Rs.100/-
0070 0696 1867 4324 5565 6170 6208
6425 6575 9178
6th Prize Rs.50/-
0126 2016 4276 5539 6780 8130 9410
0175 2268 4500 5671 6887 8153 9414
0202 2278 4543 5911 6960 8468 9448
0501 2616 4710 5930 7058 8538 9474
0780 2756 4761 5953 7063 8561 9513
0782 2783 4889 6023 7127 8601 9546
0922 2785 4995 6047 7144 8655 9578
1008 2937 5044 6151 7338 8669 9614
1040 3010 5079 6157 7512 8738 9780
1069 3075 5241 6168 7632 8762 9936
1101 3115 5404 6310 7671 8886
1209 3367 5479 6358 7784 9000
1877 3777 5495 6635 7941 9089
1892 3993 5506 6636 8009 9322
2005 4070 5520 6706 8099 9355

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 638992
2nd Prize Rs.7000/- 51935
3rd Prize Rs.3500/-
16538 27320 38194 49383 49833
51482 62688 73924 84420 95571
4th Prize Rs.200/-
0071 1099 2541 3607 5052 5428 5587
7622 8119 8338
5th Prize Rs.100/-
0286 2653 3374 4322 6020 6205 6317
6644 6801 9195
6th Prize Rs.50/-
0097 1315 2727 3976 5577 7266 8650
0141 1399 2730 4009 5622 7372 8700
0199 1459 2769 4105 5639 7507 9180
0239 1466 2787 4151 5739 7690 9226
0549 1578 3140 4498 5861 7726 9276
0620 1659 3212 4501 5900 7733 9315
0636 1756 3289 4550 6313 7768 9529
0688 2031 3357 4568 6451 7892 9637
0725 2054 3469 4879 6716 8061 9897
0794 2141 3519 4942 6850 8132 9977
0846 2182 3614 4947 6874 8200
0997 2292 3689 5098 7028 8249
1012 2485 3719 5118 7110 8291
1072 2606 3813 5369 7208 8339
1280 2690 3947 5468 7243 8443

# మళ్లీ తొక్కిసలాట

≫ క్రమంలో కానుకలు అందరికీ లభించకపోవటంతో తొక్కిసలాట జరిగింది. తమకు కూడ కానుకలు ఇవ్వాలంటూ వేదిక వద్దకు మహిళలు దూసుకొచ్చారు. దీంతో ఒక్కసారిగా తొపులాట జరిగింది. ఈ ఘటనతో ఒక మహిళ అక్కడిక్కడే మృతిచెందగా, మరో ఇద్దరు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మరో ముగ్గురు మహిళలు గాయపడ్డారు. వీరిపరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. కాగా సంఘటనా స్థలంలో మృతురాలిని ఏటీ అగ్రహారంకు చెందిన గోపిశెట్టి రమాదేవిగా గుర్తించారు.. కాగా మహిళల మృతితో కానుకల పంపిణీని నిర్వాహకులు నిలిపివేశారు.

## బాధిత కుటుంబాలకు చంద్రబాబు రూ.5లక్షల ఆర్థికసాయం

గుంటూరులో ఉయ్యూరు ఫౌండేషన్ చేపట్టిన పేదలక కానుకల పంపిణీ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగిన ముగ్గురు చనిపోయిన ఘటనపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. పేదలకు కానుకలు ఇచ్చేందుకు ఉయ్యూరు ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో తాను పాల్గొన్నానని, చంద్రబాబు తెలిపారు. కార్యక్రమం ముగిసి తాను వెళ్లిన అనంతరం జరిగిన ఘటనలో ముగ్గురు చనిపోవటం బాధాకరం అని అన్నారు. పేదలకు ఆ స్వచ్ఛంద సంస్థ చేసే కార్యక్రమాన్ని ప్రోత్సహించాలని అనే ఆలోచనతో తాను కార్యక్రమానికి వెళ్లానని అన్నారు. పేదల ఇళ్లలో జరిగిన ఈ ఘటన తనను ఎంతో కలచివేసిందని, ఘటన దురదృష్టకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థికసాయం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు.

## సిఎం జగన్ రూ.2లక్షలు పరిహారం

గుంటూరులో ఆదివారం జరిగిన తొక్కిసలాట దుర్ఘటనపై సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు మృతి తనను కలచివేసిందన్నారు. గాయపడినవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. మరణించినవారి కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున పరిహారం, గాయపడినవారికి రూ.50వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని సిఎం అధికారులను ఆదేశించారు.



తొక్కిసలాటలో గాయపడిన మహిళ

# తెలంగాణలో కొత్తగా 7 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి1:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 పాజిటీవ్ కేసులు నమోద్దై నట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,357పాజిటీవ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెంది నట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 2748మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,71, 211మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,184మంది కోలుకోగా (99.50శాతం)ఆదివారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 62కు చేరింది. ఆదివారం నమోద్దైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 6మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# కబడ్డీ ఆడుతూ యువకుడు మృతి

≫ అన్ని ఏర్పాట్లు చేశారు. కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించేలా ప్లాన్ చేశారు. చుట్టుపక్కల గ్రామాల జట్లు సైతం కబడ్డీ పోటీలో పాల్గొన్నాయి. కొవ్వాడ, ఎరుకొండ, యోరుకొండ, అగ్రహారం గ్రామాల జట్లు పాల్గొన్నాయి. కొవ్వాడ ఎరుకొండ జట్లు కబడ్డీ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో తలపడ్డాయి. కూతకు వచ్చిన వెంపడాం క్రీడాకారుడ్ని పట్టుకునే ప్రయత్నం చేశాడు యోరుకొండ ఆటగాడు రమణ. ఆ వెంటనే వెనక ఉన్న ఇతర క్రీడాకారులంతా రమణపై పడ్డారు. దీంతో రమణ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి ప్రాణం పోయింది. కబడ్డీ ఆటలో తోటిఆటగాళ్లు మీద పడటంతో ఊపిరాడక చనిపోయాడా? లేదంటే ఆటలో ఇంకేదైనా జరిగిందా అన్న అనుమానాల మధ్య రమణ డెడ్‌బాడీని కేజీహెచ్‌కు తర లించారు. బాధిత కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆటకు వెళ్లొస్తానన్న రమణ శవమైకనిపించడంతో తట్టుకోలేకపోతున్నారు. తమ కుమారుడు చనిపోవడంతో రమణ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# ప్రపంచ జనాభా 794.26 కోట్లు

≫ 0.94శాతం వృద్ధినమోదయింది. గత ఏడాది జనవరి ఒకటవ తేదీతో పోలిస్తే 7,37,72,634 మంది పెరిగినట్లు నిర్ధారణ అయింది. కొత్తసంవత్సరం లెక్కల ప్రకారంచూసినా ఈ ఏడాది కాలంలో సగటున 4.3 మంది జన్మించగా ప్రతిసెకనుకు ఇద్దరుచొప్పున చనిపోతున్నట్లు మరోపక్క ఐక్యరాజ్యసమితి జనాభా లెక్కల విభాగం తేల్చింది. అలాగే కొత్తసంవత్సరం రోజున అమెరికా జనాభా 33,42,33,854గా అంచనావేసారు. 2025 నాటికి అంతర్జాతీయ జనాభా డేటా బేస్‌ను పరిశీలిస్తే భారత్ చైనాను అధిగమిస్తుందని తెలుస్తోంది. 142కోట్లమంది జనాభాగా మారుతుందని అంచనా. ఈరెండుదేశాలే ప్రపంచంలో జనాభా పరంగా పోటీపడుతుంటే అమెరికా ఇప్పటికీ మూడోస్థానంలోనే ఉంది. నైజీరియా కూడా 2045నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్దజనాభా ఉన్నదేశంగా మారుతుందని అంచనా. ఆదేశంలో 38.8కోట్లమంది జనాభాగా రికార్డు సాధిస్తుందని తెలుస్తోంది.

# భారీ పేలుడు

≫ జరిగిన ఆర్మీ ఎయిర్‌పోర్టుకు పౌర విమానాశ్రయం 200 మీటర్ల దూరంలో ఉన్నది. ఇంటీరియర్ మంత్రిత్వశాఖ కార్యాలయానికి సమీపంలో ఉంది. అదే ప్రాంతంలో గతేడాది అక్టోబర్‌లో ఆత్మాహుతి దాడి జరగగా నలుగురు మృతి చెందారు. 2021లో తాలిబన్లు అధికారం చేపట్టిననాటి నుంచి అఫ్ఘానిస్థాన్‌లో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ అనుబంధ సంస్థకు చెందిన తీవ్రవాదులు హింసాత్మక దాడులకు పాల్పడుతున్నారు. ఆ దేశంలోని షియా వర్గీయులతోపాటు తాలిబన్ పెట్రోల్ బృందాలను లక్ష్యంగా చేసుకొని ఐఎస్ తీవ్రవాదులు దాడులకు తెగిస్తున్నారు.

## టిడిపి నాయకుల నివాసాల్లో నూతన సంవత్సర వేడుకలు

**జగ్గయ్యపేట, జనవరి 1, ప్రభాతవార్త:** జగ్గయ్యపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకుల నివాసాల్లో ఆదివారం ఉదయం చేరుకున్న పార్టీ కార్యకర్తలు, గ్రామీణప్రాంత నాయకులు నూతన ఆంగ్ల సంవత్సరం-2023 వేడుకల్లో భాగంగా పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, మిఠాయిలు పంచిపెడుతూ ఆనందోత్సాహాలు ప్రదర్శించారు. మాజీమంత్రి, టిడిపి విజయవాడ పార్లమెంటరీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్‌ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ల నివాసాలు పార్టీ కార్యకర్తల రాకతో సందడిగా మారింది. తాతయ్య పలువురు పార్టీ నాయకులు రఘురామ్ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

# పిహెచ్‌సిలలో ఆరు ప్రత్యేక వైద్యసేవలు

≫ బాటులో ఉంటాయి. ఆ తర్వాత ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో వస్తే డాక్టర్‌కు ఫోన్ చేస్తే పది నిముషాల్లో ఆస్పత్రికి చేరుకుంటారు. గతంలో ప్రతికుటుంబానికి ఒక వైద్యుడు అన్నట్లుగా పరిస్థితులు ఉండేవన్నారు. గ్రామాల్లో కుటుంబ వైద్యులు(ఫ్యామిలీడాక్టర్స్) కాన్సెప్ట్ అమలు లోకి తీసుకుని వచ్చినట్లు వెల్లడించారు. ఈ వ్యవస్థలో ప్రతి రెండు వేల కుటుంబాలకు ఒక వైద్యుడు బాధ్యుడుగా ఉంటారు. కేరళ, తమిళనాడు తరహాలో ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేసే దిశగా చర్యలు అమలుచేస్తున్నట్లు వివరించారు. ప్రతి పిహెచ్‌సిలోను ఇద్దరు వైద్యులు ఉండేలా నియామకాలు పూర్తయ్యాయన్నారు. ఇందుకు సంబంధించి వైద్యఆరోగ్యశాఖ కమిషనరేట్ పరిధిలో స్పందించాలన్నారు. 46వేలకుపైగా వైద్యరంగంలో ఉద్యోగాలను కల్పించడంతో పాటుగా, భారీ స్పెషలిస్టువైద్యులను నియమించామన్నారు. ఇంకా ఎక్కడైనా ఖాళీలు ఉంటే భర్తీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. కచ్చితంగా వైద్యులు, వైద్యఆరోగ్య సిబ్బంది ఆస్పత్రులకు హాజరు కావాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోగాని, ఆరోగ్య వికాస కేంద్రాల్లోగాని ఫీడ్ బ్యాక్ సరిగ్గా లేదని వస్తే ఎవ్వరిని ఉపేక్షించవద్దన్నారు. గ్రామీణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్య సేవలతో పాటు రక్తపరీక్షలుతో పాటు ఎక్స్‌రే, స్కాన్ వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు. ఈ దిశలో అత్యాధునీక సదుపాయాలతో ప్రతి ఆరోగ్యకేంద్రంలో ల్యాబ్‌లు ఏర్పాటు జరుగుతుందన్నారు. ల్యాబ్‌లో పరీక్షా ఫలితాలు వచ్చిన వెంటనే అక్కడే వైద్యం చేస్తారన్నారు. రాత్రిపూట వైద్యానికి వస్తే డాక్టర్‌కు ఫోన్ చేస్తే వచ్చేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్‌నర్సులు అందుబాటులో ఉంటారన్నారు.. ప్రాథమిక వైద్యానికి సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుతామన్నారు. ఇకమీదట ఆదివారం మినహా ఆరు రోజులు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అసాంక్రమితవ్యాధులకు ఔట్‌పేషెంటు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వ్యాధులకు ఈ క్లీనిక్‌లు పనిచేస్తాయి. వ్యాధి తీవ్రతను బట్టి రిఫరల్ విధానం అంటే పెద్దాస్పత్రులకు పంపించే ఏర్పాట్లు జరుగుతాయి. ఈ వ్యాధులకు మందులన్నీ రోగులకు ఉచితంగా ఇస్తారన్నారు, ఇప్పటివరకు పిహెచ్‌సీల్లో ప్రాథమిక వైద్యమే (ఎంబిబిఎస్ డాక్టరు చేసే వైద్యమే) లభించేది. ఇకమీదట ఆరు రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందించనున్నారు. ఈఎన్‌టి, డెంటల్, కంటిజబ్బులు, మెంటల్ హెల్త్, గేరియాట్రిక్, గైనకాలజీ సేవలు అందిస్తారన్నారు. పేద వర్గాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్యను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రభుత్వ నిర్దేశిత ప్రణాళికలన్నింటిని కార్యచరణలోకి తీసుకుని వచ్చే బాధ్యత అధికారులదన్నారు. అన్ని పరిస్థితులను సమన్వయం చేసుకుంటూ మన లక్ష్యాలను సాధించాలన్నారు.



ఆదివారం సీఎం జగన్మోహనరెడ్డికి టిటిడి అర్చకులు వేద ఆశీర్వచనం అందిస్తున్న దృశ్యం

# సిఎం జగన్‌కు టిటిడి అర్చకులు వేద ఆశీర్వచనం

**విజయవాడ, జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగిపోదామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. అధికారులు సంక్షేమ కార్యక్రమాల అమలులో అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. గత ఏడాది మనం అనుకున్నదానికన్నా అధికంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయగలిగామంటే అందుకు అధికారులు అంకిత భావం, చిత్తశుద్ధి కారణమన్నారు. కరోనా నియంత్రణ చర్యల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించారన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారుల, మంత్రుల సమక్షంలో కేక్ కోసారు. ముఖ్యమంత్రి నివాసంలో కేక్ ఏర్పాటు చేసిన మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు సిఎంతో కేక్ కట్ చేయించారు. శాసన మండలి చైర్మన్ కె.మోషన్‌రాజు, మంత్రులు జోగి రమేష్, విడదల రజని, ఎంపీ నందిగామ సురేష్, శాసర మండలి సభ్యులు తలశిల రఘురాం, డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, ప్రభుత్వప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కేవి రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎంవో అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ తరపున సిఎంకి గవర్నర్ స్పెషల్ సిఎస్ ఆర్‌పి. సిసోడియా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ గత ఏడాదిలో సంక్షోభకర పరిస్థితులను మనం ఎంతో సమర్ధవంతంగా ఎదుర్కొన్నామన్నారు. ఎటువంటి పరిస్థితులైన తట్టుకుని నిలవగలమనే ఆత్మస్థైర్యం గత ఏడాది నింపిందన్నారు. ఈ ఏడాది ఆ స్ఫూర్తితోనే ముందుకు సాగుదామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి సంక్షేమ ఫలాలు అందిద్దామన్నారు. ఈ విషయంలో అన్ని వ్యవస్థలను అధికారులు సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు, నూతన సంవత్సరం సందర్భంగా సిఎం నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి టీటీడీ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదాలు, టీటీడీ క్యాలెండర్, డైరీలను సిఎంకు అందించారు. ఉపము ఖ్యమంత్రి (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ టీటీడీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆమరణ దీక్షకు జోగయ్య సిద్ధం

≫ వేపాకులా వాడుకున్నారు తప్ప వారికోసం చేసింది ఏదీలేదని విమర్శించారు. పాలకొల్లు బొమ్మల సెంటర్ వద్ద నిరాహారదీక్ష చేయడానికి పోలీసులు అనుమతించని పక్షంలో తన వయస్సు రీత్యా ఆమరణదీక్షకు ప్రభుత్వం అడ్డుపడిన పరిస్థితిలో ఎక్కడవుంటే అక్కడే తన దీక్ష కొనసాగుతుంది తప్ప వెనక్కు తీసుకునే ప్రసక్తిలేదన్నారు. ఆయన ఇటీవల రంగా హత్య విషయంలో కూడా అత్యంత సంచలమైన వ్యాఖ్యలు చేసారు. కాపుల రిజర్వేషన్‌కోసం అవిశ్రాంతంగా పోరాడతానని ముఖ్యమంత్రి ఎప్పటికైనా నిజానిజాలు గ్రహించి కాపులకు రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఇంతవరకు ఏ కులానికి జరగని అన్యాయం అన్ని ప్రభుత్వాల్లోనూ కూడా ఒక్క కాపులకే జరిగిందని దీన్ని ఇప్పటికైనా సరిచేయాలని కోరారు.

## వారం - వర్జ్యం

**2-1-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ
ఏకాదశి రా.10-12; భరణి సా.04-53
వర్జ్యం తె.05-21 ల
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**వృషభం:** ప్రయాణం లాభిస్తుంది. ఊహించని సంఘటనలు జరుగుతాయి.

**మిథునం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు. సామాన్య ధన లాభ సూచన.

**కర్కాటకం:** వివాదాలు సమసిపోతాయి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** శుభ వార్తలు వింటారు. స్త్రీలకు స్థిరాస్తి కలిసొస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** ఉద్యోగులకు స్థాన చలనం. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**తుల:** ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృశ్చికం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**మకరం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. వ్యాపారులకు లాభం.

**కుంభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కళాకారులకు ప్రోత్సాహం.

**మీనం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. శత్రువులు మిత్రులవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.50 కోట్లు

మరణాలు-66.97 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 265

మరణాలు - 3


**తెలంగాణలో**

తాజా కేసులు- 7

మృతులు -0

# రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలు

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సుప్రవ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు



స్వామివారి ప్రసాదాన్ని గవర్నర్‌కు అందిస్తున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి,పక్కన ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్‌లో ఆదివారం నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు పలువురు మంత్రులు,ప్రజా ప్రతినిధులు అధికారులు స్వయంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి(దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ దంపతులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్ఛాలను అందించారు. చిరు సత్కారం చేసారు. అనుసరణగా తిరుమల తిరుపతి దేవస్థానం, విజయవాడ శ్రీకనకదుర్గమ్మ తల్లి ఆలయ అర్చకస్వాములు,పండితులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు వేదాశీస్సులు అందించారు.టీటీడీ అర్చకస్వాములు శ్రీవెంకటేశ్వర స్వామి క్యాలెండరు,డైరీలను,దుర్గమ్మ ఆలయ ప్రసాదాన్ని,అమ్మవారి చిత్రపటాన్ని ఆ దేవాలయ అర్చకులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు అందజేసారు. టీటీడీ బోర్డు చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులను సత్కరించారు.తిరుమల వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని అందజేసారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, ఎంపీ నందిగం సురేష్,ఎంఎల్సీ తలశిల రఘురామ్,బీసీ సంక్షేమ శాఖ సంచాలకులు అర్జునరావు, ఎన్టీఆర్ జిల్లా పాలనాధికారి ఢిల్లీరావు,సంయుక్త పాలనాధికారి నుపూర్ అజయ్‌కుమార్, మైనార్టీ సంక్షేమశాఖ డైరెక్టర్ కిశోర్,విజయవాడ నగర పాలకసంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ తదితరులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర అభినందనల కార్యక్రమంలో ముఖ్య సమాచార కమిషనర్ బివి రమణకుమార్, కమిషనర్లు కాకర్ల చెన్నారెడ్డి, పి.శ్యామూల్ జొన్నాథన్, ప్రొటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్య రెడ్డి, ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శి ఫరీదాలతో పాటు రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్,ఉప కార్యదర్శి నారాయణ స్వామి,శ్రీదుర్గమల్లేశ్వరస్వామి ఆలయ ఈవో భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం సీఎం జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపిస్తున్న సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి

# సిఎం జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఎస్, డిజిపి

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి కలుసుకున్నారు.ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పుష్పగుచ్ఛాన్ని అందించారు.ఈ సందర్భంగా సంక్షేమ కార్యక్రమాలపై సీఎస్ జవహర్‌రెడ్డితో సీఎం జగన్ కొద్దిసేపు మాట్లాడారు.అనుసరణగా డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎం జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఆయన స్వయంగా ముఖ్యమంత్రి నివాసగృహానికి వెళ్ళి న్యూయర్ గ్రీటింగ్స్ తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందజేసారు.డీజీపీతో సహా పలువురు పోలీసు అధికారులు ముఖ్యమంత్రిని కలుసుకుని నూతన సంవత్సరాభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఈ నూతన సంవత్సరం ప్రజలందరికి మంచి జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు.అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సహకరించాలని కోరారు. ముఖ్యంగా పోలీసుశాఖ శాంతి భద్రతల నియంత్రణలో మరింతబాధ్యతగా వ్యవహరించాలన్నారు.అత్యవసర సందర్భాల్లో వినియోగానికి అందుబాటులోకి తీసుకుని వచ్చిన తక్షణ స్పందన వాహనాలను సద్వినియోగం చేయాలన్నారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాల నియంత్రణకు దిశ చట్టం పరిధిలో మరింత కృషి చేయాలన్నారు.



# నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలి

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల,జనవరి 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సరంలో శుభాలు కలగాలని పలువురుప్రముఖులు ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో శ్రీవారినిదర్శించుకుని ఆశీస్సులందుకున్నట్లు తెలిపారు. ఆదివారం నూతన ఆంగ్ల



సంవత్సరం సందర్భంగా తెల్లవారుజామున తిరుమల శ్రీవారిని పలువురుప్రముఖులు దర్శించుకున్నారు. టిటిడి ఇన్‌ఛార్జి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, ఇన్‌ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మం, డిప్యూటీ ఇఓలు రమేష్‌బాబు, హరీంద్రనాథ్ ఏర్పాట్లుచేసి స్వామివారి దర్శనం చేయించారు. జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవీంద్రబాబు, జస్టిస్ రవినాథ్ తిలహరి, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కార్తీక్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు ముత్యాలనాయుడు, నారాయణస్వామి, ఎంపి వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, తమిళనాడు మంత్రి గాంధీ, తెలంగాణా కాంగ్రెస్ నేత భట్టివిక్రమార్క, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, సినీ నటుడు రాజేంద్రప్రసాద్ తదితరులు నూతన సంవత్సరంలో దేవదేవుడిని దర్శించుకున్నారు.

# స్విమ్మర్ల నూతన సంవత్సర వేడుకలు

**జగ్గయ్యపేట, జనవరి 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని ఓంకారేశ్వరస్వామివారి దేవాలయ పాలేటి ఘాట్‌లో స్విమ్మర్లు ఆదివారం నూతన ఆంగ్ల సంవత్సరం-2023 వేడుకలు ఆనందోత్సాహాలతో కోలాహలంగా



నిర్వహించారు. చిన్నారి స్విమ్మర్లు కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్ర మంలో డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టీమ్ మేనేజర్ ఏ కళ్యాణ్, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్ దంపతులు యలదండి శ్రీనివాసరావు-ఉమామహేశ్వరి, యూత్ కోచ్ పొట్టాబత్తిన సందీప్, స్విమ్మర్లు డాక్టర్ గుర్రం పాపారావు, తనుష్క, ఏనుగుల సీతరావమ్మ, తుపాలకు పిచ్చయ్య-లక్ష్మి దంపతులు, గురవయ్య, కేశవులు, వర్మ, గంధం రాంబాబు, ఎస్‌కె వాహబ్, చరణ్‌తేజ్, శ్రీలత, శ్రీలక్ష్మి, మాధవ్, పూర్ణ, నాగ వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో కూడా జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో స్విమ్మర్లు తలపడి జగ్గయ్యపేట ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కోచ్ పాండురంగారావు ఆకాంక్షించారు.

# రైతుల కోసం 'అగ్రిల్యాబ్'లు

≫సరఫరా చేయడానికే మీటర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు.ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ,మండల,డివిజన్.జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ట్రాన్స్‌ఫార్మర్లు,మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మీటర్లు,ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు.అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ(ఈఈఎస్‌ఎల్)తో మాట్లాడాలన్నారు.రైతులు ఐఎస్‌ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కలి ్పంచాలన్నారు.కెపాసిటర్లు కుడా ఐఎస్‌ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. నూటికి నూరుశాతం ఫీడర్లు ద్వారా ఉచిత విద్యుత్తును వ్యవసాయానికి అందిస్తామని రైతులకు మనం చెప్పిన పరిస్థితులకు అనుగుణంగా చర్యలు ఉండాలన్నారు,ఉచిత వాగ్దానానికి మనం కట్టుబడి ఉంటామన్నారు. చిన్న,మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.దీని వలన మూడు లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా అన్నారు.5లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా,ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలన్నారు.అందుకోసం ఎస్‌ఓపీ ఖరారు చేయాలన్నారు.ఇచ్చిన తేదిని ఖచ్చితంగా బోరు వేయాలన్నారు.ఆ తేదీ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోను తప్పిపోకూడదన్నారు.బోరు వేయడంతోనే సరిపోదన్నారు.నీరు పడిన తరువాత ఖచ్చితంగా నెల రోజుల లోపు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి,పంపుసెట్ బిగించాలన్నారు.

# సంక్రాంతికి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 1 ప్రభాతవార్త:** రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, ఉభయ తెలుగురాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వేజోన్ మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్07050 ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 07న శనివారం తిరుపతి నుంచి బయల్దేరుతుందని వీటితోపాటు, వికారాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు వెళ్లే నెంబర్07051 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు వికారాబాద్ నుంచి ఈ నెల 08 ఆదివారం, కాకినాడ టౌన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07057 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 09న సోమవారం, కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07058 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10మంగళవారం, తిరుపతి నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 07070 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 11న బుధవారం, వికారాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07071 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 గురువారం, నర్సాపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07071 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13న శుక్రవారం, కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07073 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 14 శనివారం, హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07083 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు ఈ నెల 12న గురువారం, తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07084 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 13న శుక్రవారం, హైదరాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07085 ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14న శనివారం, నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07086 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15న, ఆదివారం, తిరుపతి నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 07079 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 15న, ఆదివారం వికారాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07080 ఎక్స్‌ప్రెస రైలు ఈ నెల 16న సోమవారం, నర్సాపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07081 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17న మంగళవారం, కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07082 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18న బుధవారాల్లో నిర్ణీత వేళల్లో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ రైళ్లకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించామన్నారు.

# సమాచారశాఖ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరుగుతాయి.ఈ సందర్భంగా సమాచార శాఖ కమిషనర్ టి.విజయకుమార్‌రెడ్డి కేకును కోశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు విశేష ప్రచారంకలిగించేందుకు శాఖా సిబ్బంది విశేషంగా కృషి చేయాలన్నారు.ప్రధానంగా ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన నవరత్నాలు కార్యక్రమాలను పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.వీటి గురించి ప్రజలకు వివరంగా తెలియాలన్నారు. సూర్యచంద్రరావు, టి,కస్తూరి, సదారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన గేటు

# వైకుంఠ ఏకాదశికి క్యూలైన్లలో మార్పులు, చేర్పులు

**శ్రీకాళహస్తి,జనవరి 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా క్యూలైన్లలో మార్పులు, చేర్పులు చేపట్టారు.ఆదివారం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా వచ్చిన భక్తులు ఎదుర్కొన్న సమస్యలు పరిశీలించిన ఇఓ వికెసాగర్ బాబు సోమవారం వైకుంఠ ఏకాదశికి పలుమార్పులు చేపట్టారు.ఈ నేపధ్యంలో ఆలయంలో చోటు చేసుకుంటున్న అధికారులపై దాడులు దళారుల దందాలకు సంబంధించి దేవాదాయశాఖ నుంచి అందిన సమాచారం మేరకు ఆలయంలోని క్యూలైన్లలో పలు మార్పులు చేర్పులు చేపట్టారు.ఈ నేపథ్యంలో గతంలో రూ.200ల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసినవారు. రూ.1500ల పూజలు జరుపుకున్న వారితో పాటు రూ.2500ల టిక్కట్లు, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు అభిషేకం టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు ఒకే గేటు నుంచి ప్రవేశించే వారు.అయితే దీని వల్ల నిజమైన దర్శనం టిక్కెట్లు కొనుగోలుచేసిన వారి కన్నా దళారుల దందా పెచ్చుపెరిగింది. ప్రశ్నించిన సిబ్బందిపై దళారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ వాస్తవాలను పరిశీలించిన ఇఓ వికెసాగర్‌బాబు పలు మార్పులు చేర్పులు చేసారు. గతంలో ఒకే ద్వారం గుండా ప్రవేశించే టిక్కెట్లుకు సంబందించి పలు మార్పులు చేపట్టారు. ఇక మీదట రూ.200 టిక్కెట్లు కొనుగోలు చేసినవారు రూ.1500 పూజలు జరిపించుకున్న వారు ఒకే గేటు ద్వారా అనుమతిస్తారు.ఇక రూ.2500ల టిక్కెట్లు, 5వేల రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లు, అభిషేకాల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు ఒకే గేటు ద్వారా సరాసరి అనుమతిస్తారు. ఈ మార్పులు చేర్పులు సంస్కరణలకు నిదర్శనమని చెబుతున్నారు.

# టిడిపి అధికారంలోకి రావటం ఖాయం

## నిలిచిన పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తాం

## దేశంలోనే నెంబర్1 అవినీతిపరుడు జగన్‌రెడ్డి

## గుంటూరు సభలో చంద్రబాబు

**గుంటూరు, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** గడచిన 2022 ఏడాది మొత్తం రాష్ట్రంలో విధ్వంసాలు, విద్వేషాలతో సాగిందని, అంతేకాకుండా జగన్ పాలనలో ఇవి జరుగుతూనే ఉన్నాయని తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. 2023లో ప్రజల కష్టాలు తొలగిపోయి, పేదలకు మంచి భరోసా కల్పించే ఏడాది కావాలి అని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం గుంటూరు వికాస్‌నగర్‌లో ఉయ్యూరు ఫౌండేషన్ నేతృత్వంలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ సభలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో పేదల కోసం తొలుత ఆలోచించిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆరే అని అన్నారు.. పెత్తందారీ రాజకీయాలున్న రోజుల్లో పేదల కోసం ఆయన తెదేపా ను స్థాపించారన్నారు.. నాడు బియ్యంతో భోజనం అనేది గగనంగా ఉండేదని, ఎన్టీఆర్ వచ్చిన తర్వాత రూ.2కే కిలో బియ్యం ఇచ్చి పరిస్థితిని మార్చారని అన్నారు.. ఆ తర్వాతే దేశంలో ఆహార భద్రత వచ్చిందన్నారు.. ప్రతి ఒక్కరికీ తిండి, బట్ట, ఇల్లు ఉండాలని రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చింది ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీనే అన్నారు.. పేదలకు దేశంలో మొదటిసారి పక్కా ఇళ్లు ఇచ్చిన వ్యక్తి నందమూరి తారకరామారావు అన్నారు. చేనేతలకు న్యాయం చేయటానికి పేదలకు దుస్తులు ఇవ్వటానికి నాడు చీరదోతి కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. కాగా నేడు 30వేల మంది పేదలకు నేడు ఎన్టీఆర్ జనతా వస్త్రాలు ఇవ్వటాన్ని అభినందిస్తున్నానని అన్నారు. 2014లో తెదేపా వచ్చిన తర్వాత సంక్రాంతి కానుక ఇచ్చామన్నారు.. రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక ఇచ్చామన్నారు. ఇపుడు సంక్రాంతి కానుక పేరుతో ఉయ్యూరు ఫౌండేషన్ ద్వారా ఒక కిట్ ఇవ్వటం మంచి పరిణామం అన్నారు.. చాలా మంది డబ్బు సంపాదిస్తారని, ఆ డబ్బు పేదలకు ఖర్చుపెట్టే శ్రీనివాసన లాంటి వారిని మనం అభినందించాలన్నారు. ఉయ్యూరు ఫౌండేషన్ నుంచి ఇప్పటికే గుంటూరు, హిందూపూర్‌ల్లో అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నారని అన్నారు.. కాగా నూతన సంవత్సరం ప్రారంభం రోజున 30 వేల మందికి సంక్రాంతి కిట్ అందజేస్తున్నట్టు తెలిపారు. తెదేపా ఎపుడూ పేదల పక్షమే అని, 2014లో రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2వేలు చేయటం జరిగిందన్నార. నాడు 54 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చామని, ఇంట్లోఎంత మంది లబ్ధి దారులు ఉంటే అంత మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. కాగా ప్రస్తుతం రాష్ట్రం లో వైకాపా ప్రభుత్వం రకరకాల కొర్రీలు పెడుతోందని విమర్శించారు. ఇంటికి ఒకటే పెన్షన్ అంటోందని అన్నారు. నాడు అన్న క్యాంటీన్ ద్వారా రోజుకు రూ.15 ఖర్చుతో మూడు పూటలా పేదల కడుపునింపుకునే సౌకర్యం ఉండేదని,నేడు అన్నా క్యాంటీన్లను ఎందుకు మూసివేశారని ఆయన ప్రశ్నించారు.. దీనిపై సిఎం జగన్ సమాధానం చెప్పాలని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్నదానం ప్రారంభించింది ఎన్టీఆరే అన్నారు. కాగా ఇవాళ లక్షల మందికి అక్కడ అన్నదానం జరుగుతోందని అన్నారు. పేదలంతా పండుగ చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే నాడు సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ తోఫా ఇవ్వటం జరిగిందన్నారు. కాగా నేడు సిఎం జగన్ వీటన్నింటినీ నిలిపివేశాడన్నారు.. తెదేపా అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి రోజే పెన్షన్ రూ.3000 అయ్యేదన్నారు.. పేద మహిళల పెన్షన్లు కూడ ఈ ప్రభుత్వం తొలగించేస్తోందన్నారు.. తెదేపా అధికారంలోకి రావటం ఖాయం అన్నారు. నిలిచిపోయిన పథకాలను తిరిగి ఇవ్వటం ఖాయం అన్నారు. 300 యూనిట్ల కరెంట్ వాడుతున్నారనో,,, ఇంట్లో ఇంకొకరికి పెన్షన్ ఉందనో ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలను తొలగించటం సరికాదన్నారు.. పేదల పథకాలపై పెత్తందారీ ఆలోచనలు మంచి పద్ధతి కాదన్నారు. పేద విద్యార్థులు బాగా చదువుకుంటే డబ్బులు సంపాదించవచ్చని, అందుకే విదేశీ విద్య పథకం తెచ్చానన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కూడ తెచ్చామన్నారు. ఇపుడు అన్నీ రద్దుచేశారని అన్నారు. బిసిలకు చెందిన ఆదరణ పథకం రద్దయ్యిందని, దళితులకు చెందిన 27 పథకాలు రద్దుచేశారని అన్నారు. ముస్లింలకు పెళ్లి పీటల మీదనే పెళ్లికానుక అందజేసేవాళ్లమని, కానీ ఇపుడు 10వ తరగతి చదవకపోతే దుల్హన్ పథకం రద్దుచేశారన్నారు. నా జీవితం పేదలకు అంకితమని, వారిని పైకి తెచ్చేందుకునే నేను ఉంది అన్నారు. జగన్ రెడ్డికి పాలన చేతకాదని, రాష్ట్రం జగన్ పాలనలో తిరోగమనంలోకి పోతోందన్నారు. జగన్‌ను నమ్ముకుంటే పేదలకుగానీ, రాష్ట్రానికి గానీ ఎటువంటి లాభమూ ఉండదన్నారు.

సంపద సృష్టిస్తే ఆ సంపద ప్రజలకు పంచటానికి ఉంటుందన్నారు. జగన్ ప్రభుత్వం ఒక పెద్ద అవినీతి ప్రభుత్వమని, దేశంలో నెంబర్1 అవినీతి పరుడు జగన్‌మోహనరెడ్డి అన్నారు. రూ.373 కోట్ల ఆస్తి జగన్ రెడ్డికి ఉందని, దేశంలో అందరి సిఎంల సందద రూ.317 కోట్లు అని అన్నారు. జగన్ ఒక అవినీతి చక్రవర్తి అని అన్నారు. పేదల సంపద దోచుకున్న జగన్ పేదల గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నారు. ఇసుక మొత్తం దోపిడీ, మద్యం మొత్తం దోపిడీ. ఈ ప్రభుత్వమే పెద్ద దోపిడీ ప్రభుత్వమన్నారు. మేం కట్టిన టిడ్కో ఇళ్లను పేదలకు ఇచ్చిఉంటే పేదలకు ఒక ఆస్తిగా ఉండేదన్నారు. నాడే జన్మభూమి కార్యక్రమం నిర్వహించామని, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధిచేయటం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తం గా ఉన్న ఎన్నారైలు రాష్ట్రానికి రావాలని రాష్ట్రాని కాపాడుకుందా మన్నారు. మీ ఆశీస్సులు కావాలని పేదవర్గాలను కోరుతున్నానని, ఎన్టీఆర్ కలలుగన్న పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దామని చంద్రబాబుపిలుపు నిచ్చారు.



ఆదివారం గుంటూరు వికాస్‌నగర్‌లో జరిగిన సభలో కానుకలు పంపిణీ చేస్తున్న చంద్రబాబు

# ఆంగ్ల సంవత్సరాదికి కిట కిటలాడిన శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త:** గతంలో ఆంగ్ల సంవత్సరాది అంటే అదో పండగ. ఆలయాల్లో హంగామా! ప్రత్యేక ఏర్పాట్లు, అలంకారాలు, ఇసుకేస్తే రాలనంత రద్దీ. మూడేళ్ళుగా ప్రభుత్వం తెలుగుసంవత్సరాది సం దర్భంగానే సంబరాలు, ఆర్భాటాలు ఉండాని ఆంగ్ల సంవత్సరాది హంగామాలకు స్వస్తి చెప్పాలని జిఓ జారి చేసింది. దాంతో అంగ్ల సంవత్సరాది వేడుకలకు బ్రేక్ పడింది. రెండేళ్ళు కరోనా కట్టడితో అంతంత మాత్రంగా వచ్చిన జనం ఈ ఏడాది మళ్ళీ విజృంభించారు. అంతేకాక ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఆలయం కిట కిటలాడింది. మారుతున్న కాలం. గత మూడేళ్ళ నుంచి మన సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నారు. సంప్రదాయాలు,సంస్కృ వేదికలు దేవాలయాలు. అక్కడ నుంచి మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి అలంకారాలు,అర్భాటాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. దాంతో ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో చక్కగా దేవుళ్ళను దర్శించుకుం టున్నారు.గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఏర్పాట్లు అయితే భారీ సంఖ్యలో చేపట్టారు.కానీ భక్తులే కరువయ్యారు.

**ఆర్బాటాలకు దూరం: సుదర్శనంతో..** ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఆదివారం పట్టణానికి చెందిన భక్తులకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తజనానికి సుదర్శనం,సత్వర దర్శనం కల్పించిన దేవస్థానం భక్తుల ప్రశంసలందుకున్నారు.దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆంగ్ల సంవత్సరాది సంప్ర తరాల సందర్భంగా ప్రత్యేకత సంతరించుకుంటుంది. భక్తులు వేలాది మంది తరలి వచ్చారు. వారికి సదుపాయాలు కల్పించటంలో అధికారులు నిమగ్నమౌతున్నారు. వేలాది మంది భక్తులు వచ్చినా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబు ఇక్కడి వాతావరణాన్ని బట్టి మూడు రోజులుగా ముందుజాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టారు.దాంతో వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం లభించింది. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు దర్శనం చేసుకున్న తరువాత ఉచిత ప్రసాదం అందించారు. అంతేకాక ఇక్కడ ఏర్పాట్లుచాలా చక్కగా ఉందని ప్రశంసించారు. గతానుభవంతో ఇఓ వికె సాగర్‌బాబు, ఇంజనీర్లు చక్కటి ప్రణాళిక రూపొందించారు. అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఉచిత ప్రసాదాలతో పాటు మంచినీటి సరఫరాచేశారు.భద్రతలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

**శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాట్లు అదరహో:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన వచ్చే భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలనే అంశం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ట్రయల్‌రన్‌గా నిర్వహించటం ఆనవాయితి. ఉదయం నుంచి స్థానిక భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆర్భాటాలకు స్వస్తి చెప్పటంతో ఎంతో చక్కగా దర్శించుకున్నారు. ఇక దర ్శనానికి చక్కటి ఏర్పాట్లు చేశారు.ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు ఓ క్యూ, విఐపిలకు మరో క్యూ, వివిఐపిలకు ఇంకొక క్యూ ద్వారా దర్శనం ఏర్పాటు చేశారు. సామాన్యభక్తులకు జనరల్ క్యూను ఏర్పాటు చేశారు. ఒక సారి క్యూలైన్లో ప్రవేశించిన తరువాత బయటకు వచ్చే వీలు లేకుండా అలాగే గేట్లు వద్ద తాళాలు తగిలించి ఎవ్వరిని అక్కడ కాపలా



ఉంచలేదు.దాంతో వచ్చిన భక్తులు క్యూలైన్లలో వెళ్ళి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అధికారులు ముందుగా నిర్ణయించుకు న్నట్లే ఇక గర్భగుడి వద్ద విఐపిలకు లఘుదర్శనం,వచ్చిన భక్తులకు సత్వర దర్శనం అనుమతించారు.దాంతో వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంతృప్తిగా దర్శనం చేసుకున్నారు.అంతేకాక వేకువ జామున ఆలయం తెరచి నప్పటి నుంచి భక్తులకు ఉచిత ప్రసాదాల్ని అందించారు. నిత్యాన్నదాన అన్న ప్రసాదంలో వేల మందికి అవకాశం కల్పించారు. ఉదయం నుంచి నిరాటంకంగా భోజన వసతి కల్పించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం చేసుకునేందుకు ఇఓ వికెసాగర్‌బాబు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,టెంపుల్‌ఇన్స్పెక్టర్లు,అధికారులు హరియాదవ్, సురేష్‌రెడ్డి, శ్రీనివాసులు రాజు, ఇఓ సిసి హరిలు పర్యవేక్షించారు.

**సాయిబాబా సన్నిధిలో..** పట్టణంలోని కర్నాల వీధిలో వెలసిన షిరిడిసాయిబాబ ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాను ప్రత్యేక పూలతో అలకరించారు. ఉదయం నుండి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో అలంకరణ చేయడంతో ఆకట్టుకుంది. అలాగే చెన్నై రోడ్డులోని సాయిబాబ గుడి నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకొన్నారు. తేరు వీధిలో వెలసియున్న షణ్ముఖస్వామి ఆలయం నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎంతో మంది భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారిని

వార్త

మితభాషి ఎక్కువగా వినగలుగుతాడు కనుక, అతనే అధికంగా నేర్చుకుంటాడు.

- లావ్ సాంగ్‌రపా

# మద్యపాన విషవలయంలో యువత!

నేడుసమాజంలో జరిగే అన్ని పండగలూ, విందుల్లో మద్యపానాన్ని సేవించడమే ఓ గొప్ప సాంప్రదాయమనే వర్తమానస్థితి నుండి మద్యపానం లేకుండానే పండుగలనూ, విందులనూ ఉత్సవాలనూ జరుపుకోవడమే గొప్ప సాంప్రదాయమనే స్థితికి ఈ సమాజ వైఖరిని మార్చాల్సినబాధ్యత పౌర సమాజం తీసుకోవాల్సిందే.ప్రభుత్వాలు మద్యంద్వారా వచ్చేరాబడి స్థానంలో ప్రత్యామ్నాయ రాబడి మార్గాలను ఎంపిక చేసుకోవాలే తప్ప రాబడివనరుల సేకరణకోసం మద్యపాన అలవాటును ప్రజల్లో పెంచిపోషిస్తూ వారిని బలిపశువులుగా మార్చి అల్పాయుష్కులుగా మృత్యువు ఒడిలోకి నెట్టివేయరాదనే బుద్ధిజీవుల అభిప్రాయాన్ని పాలకులూ, ప్రజలు ఆదరించి మద్యపాన రహిత ఆదర్శసమాజ నిర్మాణం కోసం కృషిచేస్తారో లేదో కాలమే తేల్చి చెప్పాలి.

**నీలం సంపత్**

తొంభై సంవత్సరాల బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ఆరు లక్షల 32వేల మంది భారతీయుల ప్రాణాలు బలిదానాలకు కారణం బ్రిటిష్ పాలకులైతే, కేవలం గతేడాదిలో ఒక్క సంవత్సరంలోనే 20 లక్షల మంది భారతీయుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడానికి కారణం విదేశీ పాలకుల దాడులు కాదు. కేవలం మద్యపాన దురలవాటే కావడం. అందుకు దానిని పెంచిపోషిస్తున్న మన పాలకుల నిర్లక్ష్యంతోపాటు ప్రజల ఆత్మహత్యాసదృశ్య చర్యలు కూడానని చెప్పక తప్పదు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఓ సామాజిక సేవాసంస్థ చేసిన అధ్యయనం ప్రకారం 15పై వయస్సుగల యువతలో పల్లెలూ, పట్టణాలనే తేడాలేకుండా 90శాతం మంది మద్యపాన వ్యసన ఉక్కుకౌగిలిలో చిక్కి విలవిల్లాడుతున్నారని తేలిన వైనం ఆందోళన కలిగిస్తోంది. తాటి చెట్లున్న చోట కల్లు తాగడంతో మొదలయ్యే మద్యపాన అలవాటు తర్వాత బీర్ వాడకానికి తెరదీసి, తదనంతరం మెల్లిగా బ్రాండీ, విస్కీలకు చేరువై, అది కూడా సరిపోక గంజాయి దమ్ము కొట్టేలా ప్రేరేపించి, చివరకుడ్రగ్స్ వాడకంవైపు ఈ రాష్ట్ర యువతను మళ్లించే ప్రమాదం ముంచుకొస్తుందని బుద్ధిజీవులనుకుంటున్నారు.ఇక కుటుంబ సంస్కృతిలో భాగంగా నిరుపేద కుటుంబాల నుండి కోటీశ్వరుల కుటుంబాల వరకు వారివారి ఇళ్లల్లో జరిగే అన్ని పండుగలతోపాటు పెళ్లిళ్లు, పేరంటాలకు సంబంధించిన విందుల్లో మద్యాన్ని తప్పనిసరి పానీయంగా సమకూర్చాల్సిరావడం ఒక రకంగా ఓ సామాజిక కట్టుబాటుగా మారడం దురదృష్టకరం. దీనికితోడు మద్యం సేవించే ప్రజల బలహీనతను సొమ్ము చేసుకునే క్రమంలో లిక్కర్‌కు ఏర్పడుతున్న డిమాండ్ నేపథ్యంలో కోట్లాది రూపాయలను లాభాలుగా సంపాదించుకునే వీలుండడంతోపాటు ఎన్నికలలో గెలవడానికి మద్యం అత్యవసరమైనందున అధికార ప్రతిపక్షమనే తేడా లేకుండా రాజకీయ నాయకులు, వారి బంధువులు మద్యం వ్యాపారులుగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. ఇటీవలే పత్రికల్లో పతాక శీర్షికలకెక్కిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు ఉదాహరణగా చెప్పకతప్పదు. మద్యపాన అలవాటు ఓ సామాజిక రుగ్మతగా మారి అవి సేవిస్తున్న వారిని అనారోగ్య ఊబిలోకి తోసివారి ప్రాణాలను హరించడమే కాకుండా వారి కుటుంబాల ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేసే మహమ్మారిగా రూపాంతరం చెందుతున్న వైనాన్ని గమనించి దశాబ్దాల క్రితమే మహారాష్ట్రలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ప్రారంభించిన మద్యపాన నిషేధ ఉద్యమం ర్యాలేగావ్ సిద్ధిని మద్యపాన రహిత ప్రాంతంగా మార్చగలిగింది. ఆ ఉద్యమ స్ఫూర్తితో అనేక మంది సంఘ సేవకులు, సామాజిక కార్యకర్తలు మద్యపాన నిషేధ ఉద్యమాన్ని ముందుండి నడిపించే ప్రయత్నం చేయడం గమనార్హం.అందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దూబగుంట రోషమ్మ లాంటి మహిళా నేతల నేతృత్వంలో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడి ఆనాడు పాక్షిక మద్యపాన నిషేధానికి దారి తీసినా ప్రభుత్వ చిత్తశుద్ధిలోపం ఫలితంగా అది సంపూర్ణ మద్య నిషేధంవైపు సాగక మళ్లీ మద్యాన్ని ప్రభుత్వమే తెలుగు వారుణీ వాహిని పేరుతో ప్లాస్టిక్ సాచెట్లలో ప్రభుత్వ సారాయి దుకాణాల ద్వారా పంపిణీ చేసేస్థాయికి తీసుకెళ్లడంశోచనీయం. దీనికి ప్రభుత్వాలు పదేపదే చెబుతున్నకారణాలు రెండు.ఒకటి ప్రజల్లోమద్యం సేవించే అలవాటును మార్చడం చాలాకష్టం. ఒకవేళ ప్రభుత్వం మద్యాన్ని నిషేధిస్తే దానికలవాటైన ప్రజలుఅధిక సంఖ్య లో కల్తీ మద్యానికలవాటై తమ ప్రాణాలను కోల్పోయే ప్రమాద ముందనే వాదన. రెండు మద్యంద్వారా వచ్చే ఆదాయం లేకపోతే ప్రభుత్వం ఆర్థిక వనరుల లేమితో కొట్టుమిట్టాడుతూ ప్రజా సంక్షేమ కార్య



క్రమాలను చేపట్టలేని దుస్థితికి నెట్టివేయబడే ప్రమాదముందనే వాదన. ఈ వాదనలు ఇలాఉంటే ఎన్నికల రాజకీయాలలో నాయకుల గెలుపు ఓటములను ప్రభావితం చేసే శక్తి మద్యాని కున్న నేపథ్యంలోనేమో ప్రభుత్వాలు మద్యపాన నిషేధంపై మొగ్గు చూపడం లేదనే ప్రజాభిప్రాయం ఎంతోప్రాధాన్యత సంతరించుకుంటోంది.ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం వినూత్న ఎక్సైజ్ విధానాలతో రాబడులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడం కోసం మద్యాన్ని ఏరులుగా పారిస్తుండడం గమనార్హం. ఫలితంగా ప్రభుత్వాలే ప్రజాపంపిణీ వ్యవస్థను మించిన పకడ్బందీఏర్పాట్లలో భాగంగా అర్థరాత్రివరకు మద్యం దుకాణాలను తెరచి ఉంచడంతో పాటు వినియోగదారుల సౌకర్యార్థం పర్మిట్ రూమ్‌ల సదుపాయాలను కల్పిస్తుండడం కొసమెరుపు.వీటికితోడు ఊరూరా,వాడవాడా మద్యపాన వ్యసనపరులకు ఇరవైనాలుగు గంటలు మద్యాన్ని అందించడానికి బెల్టుషాపులు నిర్వహిస్తున్నపాత్ర అగ్నికి ఆజ్యంపోస్తున్నవైనం ఆందోళన కలిగిస్తోంది.భారత రాజ్యాంగం సాక్షిగా ఈ దేశ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించే పర్యావరణ సృష్టిలో భాగంగా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తూ వారిని రోగాల కుంపటిగా మారుస్తున్న వివిధరకాల మద్యాల ఉత్పత్తి పంపిణీలను ఎప్పటి కప్పుడు నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాని ఆచరణలో దీనికిభిన్నంగా ప్రభుత్వాలు మద్యం ఉత్పత్తులు, అమ్మకాల ద్వారా వస్తున్న రాబడులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడం కోసం తానే ఓ వ్యాపారిగామారి సంబంధిత ప్రభుత్వశాఖ అధికారులకునెలసరి అమ్మకాల కోటాలను నిర్ణయించి బలవంతంగా ప్రజలతో మద్యం తాగిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు మద్యపాన అలవాటు కుటుంబ ఆరోగ్యవ్యవస్థపై చేస్తున్న కర్కశ దాడితో కేన్సర్, కాలేయ వ్యాధులబారిన పడి అనారోగ్యంతో అర్థాంతరంగా మృత్యువాతపడుతున్నారు. దానికితోడు అతి భయంకర రోగాలతో జీవన్మరణ పోరాటం చేస్తున్న తమ కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడుకోవడానికి తమ కుటుంబ ఆర్థిక వ్యవస్థలను అప్పులకుప్పగా మార్చుకుంటున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. నేడు సమాజంలో మహిళలపై జరుగుతున్న గృహహింస తోపాటు మెజారిటీ హేయమైన నేరాలకు, హత్యలకే కాదు మెజారిటీ రోడ్డు ప్రమాదాలకు కూడా మూలం మద్యపాన అలవాటేనని సత్యం దిగ్భ్రాంతిని గొలుపుతోంది.అనారోగ్యాలతో, అకాల మరణాలతో మానవజాతి మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్న మద్య పాన దురలవాటును ఓ భయంకరమైన సామాజిక దురాచారంగా భావిస్తూ పౌర సమాజమే సదరు అలవాటుకు దూరంగా ఉండేలా తమతమ కుటుంబాలను మానసికంగా సిద్ధం చేయాలి. మద్యం అలవాటుకు బానిసలైన తాగుబోతులను డీ అడిక్షన్ సెంటర్లద్వారా ట్రీట్ చేయాలి. నిన్నటికి నిన్న ఈ దేశ కేంద్రమంత్రి ఎంతో నిజాయితీగా మద్యపాన వ్యసనంతో యుక్తవయస్సులోనే ప్రాణాలను కోల్పోయిన తన కుమారుడి ఉదంతాన్ని వివరిస్తూ తాగుబోతులకు ఏ తల్లిదండ్రులు కూడా తమ కూతుళ్లనిచ్చి వివాహం చేయరాదని, వారు అర్థాయుష్కులని చెప్పినవైనం,గుండెల్ని పిండేసేదనిచెప్పక తప్పదు. మద్యపాన దురలవాటు దుష్ఫలితాలను తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉగ్గుపాలతోనే అలవర్చాలి. దానితోపాటు పాఠ్య ప్రణాళికతో సైతం ఆ మహమ్మారి సృష్టిస్తున్నఘోరకలికి సంబంధించిన ఉదంతాలను చేర్చివిద్యార్థులను చైతన్యపరచాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిందే.నేడుసమాజంలో జరిగే అన్ని పండగలూ,విందుల్లో మద్యపానాన్ని సేవించడమే ఓ గొప్ప సాంప్రదాయమనే వర్తమానస్థితి నుండి మద్యపానం లేకుండానే పండుగలనూ,విందులనూ ఉత్సవాలనూ జరుపుకోవడమే గొప్ప సాంప్రదాయమనే స్థితికి ఈ సమాజ వైఖరిని మార్చాల్సినబాధ్యత పౌర సమాజం తీసుకోవాల్సిందే.ప్రభుత్వాలు మద్యంద్వారా వచ్చేరాబడి స్థానంలో ప్రత్యామ్నాయ రాబడి మార్గాలను ఎంపిక చేసుకోవాలే తప్ప రాబడివనరుల సేకరణకోసం మద్యపాన అలవాటునుప్రజల్లో పెంచిపోషిస్తూ వారిని బలిపశువులుగా మార్చి అల్పాయుష్కులుగా మృత్యువు ఒడిలోకి నెట్టివేయరాదనే బుద్ధి జీవుల అభిప్రాయాన్ని పాలకులూ, ప్రజలు ఆదరించి మద్యపాన రహిత ఆదర్శసమాజ నిర్మాణం కోసం కృషి చేస్తారో లేదో కాలమే తేల్చి చెప్పాలి. ●

# అమెరికాపై బాంబ్‌సైక్లోన్ ముప్పేటదాడి!


ప్రపంచదేశాలకు దిశానిర్దేశం చేసే అగ్రరాజ్యం ఇపుడు స్వదేశంలోనే అతలాకుతలం అయింది. అమెరికా చరిత్రలోనే ఎన్నడూలేనంత ఉధృతస్థాయిలో మంచు తుపాను సుమారు 13 రాష్ట్రాలప్రజలను అతలాకుతలం చేసింది. కెనడానుంచి ఈ తుపాను దక్షిణం వైపున ఉన్న రియోగ్రాండ్ వరకూ తనప్రతాపం చూపిస్తోంది. తుపాను కారణంగా కరెంటులేక అనేకమంది తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. ఇప్పటివరకూ 61మంది ఈ తుపాను తీవ్రతకు బలయిపోయినట్లు తేలింది. క్రిస్మస్ సంబరాలు సైతం చేసుకోలేని స్థితికి ఈప్రాంతాల ప్రజలు చేరుకున్నారు. సుమారు 18 లక్షలకుపైగా కుటుంబాలు విద్యుత్ సరఫరా లేక, రోడ్లపైకి మంచు గుట్టలు గుట్టలుగా పేరుకునిపోయి ఇళ్లనుంచి బయటకు రాలేనిపరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా 16వేలకుపైగా విమానాలు రద్దయ్యాయి. గత వారం రోజులుగా అమెరికాను కుదిపేస్తున్న అతిపెద్ద ప్రకృతి బీభత్సం అంటే ఈ బాంబ్‌సైక్లోన్ అనే చెప్పాలి. కెనడా, అమెరికా ఈ రెండుదేశాల్లోను ఇపుడు అతిపెద్ద మంచుతుపానుకు కొన్ని ప్రాంతాలే పూర్తిగా మంచుతో కప్పేసి మంచు ఎడారిగా మారిపోయాయి. వాతావరణ మార్పులకు లోనయి అత్యంత తీవ్రస్థాయి శీతలపవనాలు వీచే ఈ బాంబ్‌సైక్లోన్ ఇపుడు వాతావరణ ఒత్తిడికి తగినట్లుగా దిశమార్చుకుంటుంది. అత్యంత వేగంగా చుట్టుముట్టే బాంబ్ సైక్లోన్ పరిసర దేశాలపైనా ప్రభావం చూపిస్తుంది. రానురాను ఈ మంచుతుపాన్లు కాస్తా పెను ఉప్పెనగా మారుతుంటాయి. భారీఎత్తున మంచు పేరుకునిపోవడంతోపాటు విద్యుత్ షాక్‌లు, విమానసర్వీసులు రద్దు, రైళ్లరాకపోకలు నిలిచిపోతుంటాయి. రహదారుల పైకి మంచుగుట్టలుగా పేరుకునిపోతుండటంతో తరచూ రోడ్డుప్రమాదాలకు సైతం హేతువవుతుంటుంది. ప్రస్తుతం అమెరికాను కుదిపేస్తున్న మంచుతుపాను 12 రాష్ట్రాలను అతలాకుతలం చేస్తోంది. కొలరాడో,ఇల్లినాయిస్, కన్సాస్, కెంటకీ, మిచిగాన్, మిస్సోరి, నెబ్రాస్కా, న్యూయార్క్, ఒహియో, ఒక్లహామా, టెన్నెస్సీ, విస్కాన్సిన్ రాష్ట్రాలు ఈ మంచు తుపానుకు నిలువెల్లా వణికిపోతున్నాయి. మంచుప్రభావంతో సమీపంలోప్రాంతాలు సైతం కంటికి కనిపించని ఘోరదృశ్యాలు ఉన్నాయి. సుమారు 18 లక్షల కుటుంబాలు విద్యుత్ సరఫరాలేక నిత్యజీవనం కూడా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో గడుపుతున్నారు. అంతర్జాతీయ సంస్థల సర్వేలననుసరించి చూస్తే కెనడా, అమెరికాల్లో సుమారు 250 మందివరకూ చనిపోగా లక్షలాది కుటుంబాలు విద్యుత్‌లేక అంధకారంలో గడుపుతున్నట్లు తేలింది.ఇపుడు కేవలం అమెరికాకే పరిమితం కాకుండా ఈ మంచుతుపాను కెనడా, ఆంటోరియో, క్యూబెక్ ప్రాంతాలను కూడా చుట్టుముట్టింది. వేలాది కుటుంబాలకు విద్యుత్‌లేక అల్లాడిపోయాయి. బ్రిటిష్ కొలంబియా నుంచి న్యూఫౌండ్‌ల్యాండ్‌వరకూ గట్టకట్టే చలివాతావరణంలో ప్రజలు కొనసాగుతున్నారు. మైనస్ 50 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అమెరికాలోని మిన్నెసోటా, లోవా, విస్కాన్సిన్, మిచిగాన్ ప్రాంతాల్లో ప్రజలకు నిత్యం ఇదేపరిస్థితి ఎదురవుతోంది. ఓహియో ప్రాంతంలో అయితే సుమారు 50 కార్లు ఈ మంచు దుప్పటిలో చిక్కుకునిపోయి నడిచేందుకు సైతం వీలులేకుండాపోయాయి. న్యూయార్క్ పరిసరాల్లో వాహనాల్లోనే 500 మందికిపైగా మంచు ప్రభావానికి చిక్కుకుపోయినట్లు తేలింది. 56 గంటల తర్వాతనే వారిని రక్షించగలిగారు. బ్యాటరీ కార్ల సాయంతోను, మంచును తొలగించేందుకు వినియోగించే హీటింగ్ వాహనాలసాయంతో రోడ్లను చదునుచేస్తున్నా ప్రజలకు ఈ అగచాట్లు ఇంకె న్నాళ్లోనని భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. విద్యుత్ హీటర్లు, ఎలక్ట్రిక్ స్టౌలు వంటి వాటిని అతి తక్కువగా మాత్రమే వినియోగించాలని, సుదీర్ఘ విద్యుత్ కోతలకు సిద్ధం కావాలని కూడా ఈ రాష్ట్రాల ప్రజలను హెచ్చరిస్తూ అన్నింటికంటే ముఖ్యంగా అమెరికా, కెనడా వంటి అభివృద్ధిచెందిన అగ్రరాజ్యాల్లో ప్రజలు కొత్త సంవత్సర వేడుకలు, క్రిస్మస్ సంబరాలను అత్యంత ఘనంగా జరుపుకుంటారు. ఈ మంచుతుపాను ప్రభావంతో ఇపుడు ఏ కుటుంబంలోనూ ఆ పరిస్థితి కనిపించడంలేదు. రెండు దేశాల్లోను సుమారు 16వేలకుపైగా విమానాలు ఎయిర్ పోర్టులకే పరిమితం అయిపోయాయి. మరికొన్ని రోజుల పాటు ఈ తుపాను ప్రభావం కొనసాగుతుందని హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అందుకు సంబంధించిన జాగ్రత్తలు, సూచనలు కూడా జారీచేస్తోంది. ప్రాణాపాయకర స్థితికి ఈ మంచుతుపాను చేరుస్తోందని, జంతు సంపద సైతం మంచుతుపాను ధాటికి నేలకొరుగుతున్నట్లు ప్రభుత్వ శాఖల నిపుణులు చెపుతున్నారు. అమెరికాలోని 13 రాష్ట్రాలతోపాటు మెక్సికో సరిహద్దుప్రాంతాలు, కెనడా సరిహద్దు ప్రాంతాలకు అంటే సుమారు మూడువేల కిలోమీటర్లపరిధిలో కొనసాగుతున్న ప్రకృతి బీభత్సాన్ని ఏ ప్రభుత్వం కూడా ఏమీచేయలేని ఉధృతస్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇపుడు అమెరికాను కుదిపేస్తున్న ఈ మంచు తుపాను బైడెన్ ప్రభుత్వానికి సవాల్‌గా నిలుస్తోంది. ఏ సహాయకార్యక్రమం చేపట్టాలన్నా కూడా ముందు ఈ బాంబ్‌సైక్లోన్ శాంతిస్తే తప్ప సహాయ కార్యాచరణ చేపట్టే వీలులేదు. ప్రపంచదేశాలకు పెద్దన్నగా వ్యవహరించే అమెరికాకు ఇపుడు ఈ మంచుతుపాను పెనుసమస్యగా మారింది. అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన అమెరికాలో మూడోవంతు జనాభాకు మించి ఈ తుఫాను ప్రభావానికి లోనయ్యారు. కనీసం నిత్యావసరాలకు సైతం బయటకు వెళ్లలేని పరిస్థితిని ఎదుర్కొంటున్న ఈ రాష్ట్రాల్లో తక్షణ నివాసయోగ్యత కల్పించని పక్షంలో మరింతగా మరణాలు చోటుచేసుకుంటాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

చెడు నుంచి మంచికైనా సరే అసౌకర్యం కలిగించకుండా మార్పు సాధ్యం కాదు.



రిచర్డ్ హూకర్

మనిషి విలువ అతని మాటలను బట్టి, చేతలను బట్టి కాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది.



అరవింద ఘోష్

# సామాజిక శాస్త్రపరిశోధనలకు గ్రంథాలయాలు కీలకం

**డాక్టర్ రాధికా రాణి**

గ్రంథాలయం అనేది ఒక విషయ, విజ్ఞాన భాండాగారం. బాల్యదశలో బాల గ్రంథాలయం, పాఠశాల గ్రంథాలయం,కళాశాల గ్రంథాలయం ఇలా మొదలుకొని గ్రామ,మండల, జిల్లా, మునిసిపల్, రీజినల్ స్టేట్ గ్రంథాలయాలు వివిధ స్థాయిలో, వివిధ రూపాల్లో చదువరులకు జ్ఞానభిక్షను ప్రసాదిస్తూనే ఉన్నాయి. ఇతర విద్యారంగాల్లో గ్రంథాలయాల పాత్ర ఎంత ముఖ్యమైనదో విశ్వవిద్యాలయాల్లో కూడా గ్రంథాలయం పాత్ర కూడా అంతకంటే ముఖ్యమైనది.ముఖ్యంగా పరిశోధనలో లైబ్రరీ పాత్ర అత్యంత కీలకమైనది. పరిశోధకుడు తాను పరిశోధించే అంశంపై విస్తృతంగా సమాచారం సేకరించి, లోతుగా అధ్యయనం చేయవలసి ఉంటుంది. అందుకోసం ప్రతి పరిశోధకులు విధిగా గ్రంథాలయాలను సందర్శించవలసి ఉంటుంది. ముఖ్యంగా విశ్వవిద్యాలయ గ్రంథాలయాల్లో సాధారణంగా పుస్తకాలు, పత్రికలు, మ్యాగజైన్‌లు, వ్యాససూచీలు, గ్రంథపట్టికలు, బిబిలోగ్రఫీ ఇండెక్స్‌లు,ఎన్సైక్లోపీడియాలు,డిక్షనరీలు,ఆడియో, వీడియోలు, మైక్రోఫిలింలు, తాళపత్ర గ్రంథాలు, రాతప్రతులు, ప్రభుత్వ రికార్డులు, జీవోలు,ప్రాచీన చారిత్రక మ్యాపులు అరుదైన, పురాతన గ్రంథాలు. రాజకీయ నేతల, ప్రముఖుల డైరీలు, ఉత్తరాలు మొదలైన వెలకట్టలేని వనరులను వివిధ రూపాలలో కలిగి ఉంటాయి. లైబ్రరీలు విద్యార్థులు నేర్చుకోవడానికి, పరిశోధన కోసం అద్భుతమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిశ్శబ్దంతో తగిన వసతులతో కూడిన ప్రశాంతమైన స్థలాన్ని అందిస్తాయి. పరిశోధకుడికి అవసరమైన సమాచారాన్ని గుర్తించడంలో విద్యార్థులకు సహాయపడేందుకు తగినఉన్నత విద్యార్హతలు, నైపుణ్యం కలిగిన లైబ్రేరియన్, ఇతర సిబ్బందిని గ్రంథాలయాలు కలిగి ఉంటాయి. నిజానికి ఒక్క సమర్థుడైన అధునాతన కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌లలో శిక్షణపొందిన లైబ్రేరియన్ వందమంది అధ్యాపకులకు సమానం.అతని సహాయ సహకారాలు లేనిదే పరిశోధకుని 'పరిశోధనా అంశం' ఒక్క అడుగు కూడా ముందుకు సాగదు. ఒక నూతన పరిశోధక విద్యార్థి తన పరిశోధనా శీర్షికను తీసుకుని విశాలమైన పుస్తకాల అరణ్యంలోకి ప్రవేశిస్తాడు. ఎటుచూసినా పుస్తకాలే పుస్తకాలు. మాగజైన్‌లు, జర్నల్స్, ఎటువెళ్లాలో, పుస్తకాలను ఎలా వెతకాలో, ఏసమాచారం ఎక్కడ దొరుకుతుందో తెలియని ఒక అయోమయ స్థితిని ఎదుర్కొంటాడు. అప్పుడే పరిశోధనకు సంబంధించిన సమాచార సేకరణకు లైబ్రేరియన్ అవసరం ఏర్పడుతుంది. నేడు మారుతున్న శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో భాగంగా చాలా లైబ్రరీలు క్రమబద్ధమైన డిజిటలైజ్డ్ సమాచారాన్ని కలిగి ఉంటున్నాయి. ఆధునిక గ్రంథాలయాలు నూతన సమాచారాన్ని, పుస్తకాలు మొదలైన వాటికి డిజిటల్ యాక్సెస్‌ను అందిస్తున్నాయి. ప్రస్తుత సమాచార యుగంలో వాటి ప్రాముఖ్యతను మరువలేం. ఇటీవలి పరిశోధనలో ఎలక్ట్రానిక్, డిజిటల్ సేవలు లైబ్రరీ తనవిద్యార్థులకు అందించే అత్యంత ముఖ్యమైన సేవగా భావించాలి. డిజిటల్ లైబ్రరీ అనేది ఒక కొత్త ట్రెండ్. దీని సహాయంతో విద్యార్థులు, పరిశోధకులు తాము ఉన్నచోటు నుంచే ఏదైనా సమాచారాన్ని శోధించే సౌలభ్యాన్ని కలిగివుంది. మరింత ప్రభావవంతంగా ఉండటానికి విద్యార్థులకు ఇతర పరిశోధన సంబంధిత సాంకేతిక శిక్షణ, గ్రంథాలయ సాఫ్ట్‌వేర్ల మద్దతు సేవలను అందించాల్సిన అవసరం ఏర్పడింది. నూతన పరిశోధక విద్యార్థి, పరిశోధనను ప్రారంభించడానికి అత్యంతసాధారణ మార్గంస్థానిక లైబ్రరీ లేదా ఆన్‌లైన్ లైబ్రరీ డేటాబేస్, విధి, విధానాలు, రిఫరెన్స్‌రూమ్, కార్డ్ కేటలాగ్, పీరియాడికల్స్, ఇన్ఫర్మేషన్ డెస్క్ గురించి తెలుసుకోవాలి. ఈ విధంగా గ్రంథాలయాలు పిజిస్థాయి విద్యార్థులకు పరిశోధక విద్యార్థులకు, ప్రొఫెసర్లకు విద్యాబోధనలోనూ, పరిశోధనా వ్యాసాలు రాయడానికి, సిద్ధాంత గ్రంథాలు రూపొందించడానికి కావలసిన సమాచార సేవలను అందిస్తుంది. ●

# ప్రజావాక్కు



## అరిగోసపడుతున్న సర్పంచులు

రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో సర్పంచులు సకాలంలో బిల్లులు రాక అరిగోసపడుతూ ఉన్నారు. నెలల తరబడి చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల పాలు అయి వారికి ఉన్న వ్యవసాయ భూములు, బంగారం లాంటివి అమ్ముకుంటూ మనో వేదనకు గురి అవుతూ ఉన్నారు. ఆయా గ్రామ పంచాయతీ ఖాతాలలో కేంద్ర నిధులు ఖాళీ కావడంతో ఆందోళన చెందుతూ ఉన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా వారి ఖాతాల్లోకి వెళ్లగా వారికి తెలవకుండా వారి ప్రమేయం లేకుండానే ప్రభుత్వం ఇతర ఖర్చులకు వాడిందని తెలుస్తోంది. ఆయా గ్రామపంచాయతీఅభివృద్ధికోసం అభివృద్ధి పనులు చేయించి ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా కేంద్ర డబ్బులు కూడా వాడడంతో సర్పంచులు భగ్గుమంటూ ఉన్నారు. వారి ఖాతాలోఉన్న డబ్బులుతీయకుండా డిజిటల్‌కీలను మండల అధికారుల దగ్గర ఉంచడంతో ఆ నిధులు దారి మళ్లుతూ ఉన్నాయనే ఆరోపణలు వినవస్తూ ఉన్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## దయనీయ స్థితిలో గల్ఫ్‌కార్మికులు

తెలుగు రాష్ట్రాల నుండి లక్షల సంఖ్యలో జీవనోపాధి కొరకు గల్ఫ్ దేశాలకువలస వెళ్లిపనులు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు.అయితేవారిబతుకులుచితికిపోతూ,అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయని ఇటీవల సెంటర్ ఫర్ గవర్నెన్స్ అనే ఒక అంతర్జాతీయ సంస్థ అధ్యయన నివేదికలో తేల్చి చెప్పి, తక్షణం వారి జీవన స్థితిగతులను మెరుగుపరచాలని భారత ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసింది. పనిఒత్తిడి, వీసామోసాలు, వాతావరణంఅనుకూలించకపోవడం,తక్కువ జీతాలకు వెట్టిచాకిరి, సంవత్సరాల తరబడి కుటుంబాలను కలుసుకునే అవకాశం లేనందున కలిగే సామాజిక ఒత్తిడి, ఆయా దేశాలలో నానాటికీ ఎక్కువ అవుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఇదెక్కడి న్యాయం?

రాష్ట్రంలో గడపగడపకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రజలుసమస్యల గళంవిప్పుతుంటే, పాలకులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకుండా అలా ప్రశ్నించిన వారిపై కేసులు బనాయించడం దుర్మార్గం. ప్రజలకు చేసిందేమీ లేకపోవడంతో పలువురు అధికారపార్టీ ఎమ్మెల్యేలుప్రజలకు మొహం చూపించలేమని బహిరంగంగానే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. మరి వారిపై కేసులుపెట్టగలరా? ఇదెక్కడి ద్వంద్వ నీతి? ఇదెక్కడి ప్రజాస్వామ్యం?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## టెట్ నిర్వహించాలి

తెలంగాణ ప్రభుత్వం చాలావరకు ప్రభుత్వ ఉద్యోగాల గురించి నోటిఫికేషన్లు ఇస్తున్న తరుణంలో అలాగే డిఎస్సీ, గురుకుల టీచర్ పోస్టులు రాయాలంటే తప్పనిసరిగా టెట్ అవసరం. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం జూన్ 12న టెట్ నిర్వహించింది. టెట్ సంవత్సరానికి రెండుసార్లు నిర్వహించాల్సి ఉంటుంది. కాబట్టి టెట్ నిర్వహించి ఆరు నెలలు అవుతుంది. టెట్ అర్హత సాధించలేని వారు చాలా మంది ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం తెలంగాణలోమళ్లీటెట్‌నిర్వహించాలి.తెలుగువారికోసం పేపర్3, తెలుగు సబ్జెక్టు నిర్వహించాలి. తెలుగు పండిట్ చేసినవాళ్ల సంబంధం లేకుండా సోషల్‌స్టడీస్ రాయాల్సి ఉంటుంది. కావున దీన్ని దృష్టిలోపెట్టుకొని తెలుగువారి కోసం 60 మార్కులతో కూడిన తెలుగు సబ్జెక్టు, 30 మార్కులు సైకాలజీ, ఇంగ్లీష్ 30 మార్కులు, తెలుగు 30మార్కులు. పెట్టి నిర్వహించాలి.

-దేవులపల్లి రమేశ్, నంగునూర్, సిద్దిపేట

## వలంటీర్ల వేతనాలు ప్రభుత్వం ఎందుకివ్వాలి?

రాష్ట్రంలో వలంటీర్లుగా పనిచేస్తున్న వారందరూ పార్టీ కార్యకర్తలేనని, వారంతా రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అన్ని విధాలా కృషి చేయాలని మంత్రులు సమావేశాలు పెట్టి మరీ హెచ్చరిస్తున్నారు. నిజమే,వారంతా పార్టీ కార్యకర్తలే. అందులో ఎటువంటి సందేహంలేదు.అయితే వారిలక్ష్యం వైకాపా విజయమే అయితే వారి వేతనాలు ప్రభుత్వం ఎందుకు ఇవ్వాలి? ఇప్పటికేవారు పూర్తిగా వైకాపాకు అన్నివిధాలా సేవలు అందిస్తున్నారు.వారివేతనాలు ప్రభుత్వం ఇవ్వడం సబబుకాదు. ప్రజలు పన్నులు చెల్లిస్తున్నది పార్టీ కార్యకర్తలకు వేతనాలు ఇవ్వడానికి కాదు. వలంటీర్ల వేతనాలు వైకాపా పార్టీనే చెల్లించాలి. రాష్ట్ర గవర్నర్ ఈ మేరకు వెంటనే ప్రభుత్వాన్ని ఆదేశించాలి.


-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## జాబ్ క్యాలెండర్ ఎక్కడ?

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతియేటా జనవరి ఒకటిన ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని అధికారంలోకి వచ్చిన వైకాపాపార్టీ ఇప్పటికీ నాలుగు జనవరిలు వచ్చినా ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకపోవడం విచారకరం. ఎంతో మంది యువత నోటిఫికేషన్లు ఎప్పుడు వెలువడతాయా అని ఎదురు చూస్తూ కాలం గడిచిపోతుండడంతో ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రానికి గత మూడున్నరేళ్లుగా పెట్టుబడులు రాక పరిశ్రమల స్థాపనలో వెనుకబడ్డాం. దేశవ్యాప్తంగా ఐటి ఎగుమతుల్లో చివరిస్థానాల్లో రాష్ట్రం నిలవడం బాధాకరం.

-పద్మనాభుని మణిదీప్, ఊటుకూరు

# చైనా కొంప ముంచిన కోవిడ్ మహమ్మారి!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

కమ్యూనిస్టు దేశం చైనాను కొవిడ్-19 కొత్త వేరియంట్ బి.ఎఫ్.7 అతలాకుతలం చేస్తోంది. సరిగ్గా మూడేళ్ల క్రితం చైనాలోని హువాన్ వైరాలజీల్యాబ్‌నుంచి వెలువడి ప్రపంచం మొత్తాన్ని వణికించి, అపార ప్రాణనష్టం కలిగించి ప్రజాజీవనం పూర్తిగా అస్తవ్యస్తం కాగా ఏదో మేరకోలుకుంటున్న ప్రస్తుతం సందర్భంలో ఆ మహమ్మారి తిరిగి చైనా ప్రజల్ని వణికిస్తోంది. రాజధాని బీజింగ్, వాణిజ్యరాజధాని షాంఘై ఇతర ప్రధాన నగరాలు, పట్టణాలు, చిన్న పట్టణాలు, గ్రామాలు మొత్తం దేశమంతా కొవిడ్ మహమ్మారి కబంధహస్తాల్లో, దాని కోరల్లో చిక్కుకొని ప్రజలు విలవిల్లాడుతున్నారు.బాధితుల వ్యధలు, కష్టాలు వర్ణనాతీతం.వాస్తవాల్ని, సమాచారాన్ని, మరణాల సంఖ్యను చైనా పాలకులు దాచిపెడుతున్నారని, అబద్ధాలాడుతున్నారని అక్కడి ప్రజలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం అదే అభిప్రాయంతో ఉంది. మొన్నటివరకు జీరో కొవిడ్ విధానం పేర అసమర్థ పద్ధతులు అనుసరించడంవల్ల ప్రజల జీవనం నిస్సారమైనవేళ తెల్లకాగితాలతో తెలుపు విప్లవం ప్రకటించిన విషయం విదితమే. జీరో కొవిడ్ ఆంక్షల్ని సడలించడం, ప్రభావవంతమైన టీకాలు ప్రజలందరికి ఇవ్వకపోవడం కారణంగా కొవిడ్ మహమ్మారి తాజాగా తిరగబెట్టి విలయతాండవం సృష్టిస్తోంది. కోట్ల మంది ప్రజలు దానిబారిన పడుతున్నారు.వేలమంది మరణిస్తున్నారు. చైనాలో తయారైన టీకా ఇచ్చినా పనిచేయలేదని, అది పసలేనిదని అక్కడి ప్రజలే విమర్శిస్తున్నారు. దాంతో ప్రజల్లో రోగనిరోధకశక్తి కొరవడగా కొవిడ్ తన ప్రతాపం చూపుతోంది. పంజా విసురుతోంది. కోరలు చాస్తోంది.ప్రజల్ని కబళిస్తోంది. ఈ భయంకర బీభత్సపరిస్థితులు ఎక్కడికి దారితీస్తాయో? ఎవరూ ఊహించలేని పరిస్థితి. చైనాలోనే కాదు ప్రపంచం మొత్తం ఇప్పుడు ఉత్కంఠతో ఆందోళనలో ఉంది. ఆ వైరస్ ఎప్పుడు ఎక్కడికి విస్తరించి, విజృంభించి, విలయతాండవం సృష్టిస్తుందోనన్న ఉద్విగ్నస్థితిలో ఉన్నారు. 2020 సంవత్సరం నాటిపరిస్థితులను, ఆనాటి బీభత్సాల వాతావరణాన్ని,దృశ్యాల్ని తలచుకుంటే చాలా మంది భయవిహ్వాలురవుతున్నారు. అలాంటి పరిస్థితి పునరావృతం అవుతుందా? అన్న బెంగ, విచారం, భయం చాలా మందిలో కనిపిస్తోంది. కేవలం ఒక వారం రోజుల వ్యవధిలోనే చైనాలో మొత్తం పరిస్థితి తారుమారైంది. దాంతో అధ్యక్షుడు జిన్‌పింగ్‌పై ప్రజలు ఆక్రోషం ఆగ్రహం వెళ్లగక్కుతున్నారు. పదవికి రాజీనామా చేయాలని బలమైన డిమాండ్ వినిపిస్తోంది. గత ఏడు దశాబ్దాల కమ్యూనిస్టు పరిపాలన చరిత్రలో ఇలాంటి తీవ్రప్రజానిరసన,ఆగ్రహం,డిమాండ్ గతంలో ఎప్పుడూలేదు. అసలు కమ్యూనిస్టుపార్టీ వద్దనే కీలక మాట సైతం అంతే బలంగా ప్రతిధ్వనిస్తోంది. ఈ నియంతృత్వం, రాక్షస,దాపరికాల పాలనతమకొద్దని, స్వేచ్ఛగా, వాక్ స్వాతంత్ర్యం గల వాతావరణం, పౌరులకు హక్కులు, గౌరవంగల ప్రజాస్వామ్య వ్యవస్థకావాలని, ప్రపంచంలో ఎక్కువ దేశాల్లోని ప్రజలు స్వేచ్ఛ



గా, సర్వస్వతంత్రులుగా జీవిస్తుంటే తామెందుకు ఇలా బానిస జీవితాలు గడపాలని పాలకులను నిలదీస్తున్నారు. నియంతృత్వ పాలనలోని దోషాలు,తప్పులు, అసమర్థతను పాలకులు చాపకిందకు తోసేసి అంతా సవ్యంగా,సజావుగా ఉందని, డాబు ప్రదర్శించే ద్వంద్వవైఖరిని వారు నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నారు.మిగతా ప్రపంచంతోపాటు తాము ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాగాలులు పీలుస్తామని తెగేసి చెబుతున్నారు. మొన్నటి 'తెలుపు విప్లవం' దశాబ్దాల క్రితపు తియాన్మన్ స్క్వేర్ తిరుగుబాటుకు ఈ ఆగ్రహం,ఆందోళన పరాకాష్ఠగా, శిఖరాయమానంగా కనిపిస్తోంది. ఇప్పటికే దేశవృద్ధి రేటు మందగించింది. చాలా పరిశ్రమలు మూతపడ్డాయి. ఎగుమతులు తగ్గాయి. అశాంతి అంతటా వ్యాపిస్తోంది. చివరికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీలోకి ఈ అసంతృప్తి విస్తరిస్తే పరిస్థితి ఏమిటన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా కనిపిస్తోంది.ఇటీవలనే జిన్‌పింగ్ ముచ్చటగా మూడవసారి దేశాధ్యక్షుడయ్యారు. చైనా ఛైర్మన్ మావోకన్నా తానే శక్తిమంతమైన నాయకుడినన్న భావన కొంతకాలం ప్రజల్లో కలిగించగలిగినప్పటికీ ఇప్పుడు పరిస్థితులు అందుకు అనుకూలించడం లేదు. కొవిడ్ మహమ్మారి ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మిగతా ఎన్నో సమస్యల్ని మొండిగా దాటవేసినా, కమ్యూనిజం శైలిలో ఖండించినా, ఈ ఉత్పాతాన్ని మాత్రం అరికట్టే నైపుణ్యం, విద్యను ఆ 'ఇజం' అందించలేకపోయింది. దాంతో ఆయన పరిస్థితి ఎప్పుడూ లేనంత సున్నితంగా మారింది.అమెరికా, భారత్ నుంచి ప్రభావశీలమైన కొవిడ్ టీకాలను అందుకోవడానికి జిన్‌పింగ్ మొండిగా తిరస్కరిస్తూ స్వదేశీ తయారీ టీకాపై ఆధారపడటంతో అది అంతగా పనిచేయడంలేదు. ప్రభావం చూపడంలేదు. పరిస్థితి చేయిదాటినా జిన్‌పింగ్ వైఖరిలో ఎలాంటి మార్పు కనిపించడంలేదు. దాంతో ప్రజల్లో మరింత ఆగ్రహజ్వాలలు ఎగిసిపడుతున్నాయి.ఓవైపు మహమ్మారితో పోరాటం,మరోవైపు పాలకులతోప్రజలు ఘర్షణ పడుతున్నారు. అటు హాంకాంగ్, ఇటు తైవాన్ ప్రజల అసంతృప్తిని నిరసనల్ని, ఆందోళనల్ని, ఉక్కుపాదంతో అణచివేసిన జిన్‌పింగ్ అదే తరహాలో తన వారిని అదుపు చేయగలనని ఇంత కాలం భావించారు.కాని ఇప్పుడు ఆ తిరుగుబాటుస్వభావం, అసంతృప్తి జ్వాలలు, ఆగ్రహకీలలు కమ్యూనిస్టు వ్యవస్థనే ప్రశ్నించడం ప్రారంభం కావడంతో పునాదులు కదులుతున్న భావన తొలిసారి కలుగుతోంది.ప్రజాశక్తి ముందు ఏశక్తి నిలవదని విశ్వసించే ఇంత కాలం ప్రచారం చేసిన పాలకులు ఇప్పుడు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలోకి అచేతనావస్థలోకి జారుకున్నట్టు కనిపిస్తోంది. ప్రజాగ్రహం కారణంగా జీరో కొవిడ్ ఆంక్షల్ని సడలించినప్పుడే ప్రజలపై పాలకులపట్టు సడలినవైనం స్పష్టమైంది.అయితే వర్తమానప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో స్వేచ్ఛ,ప్రజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం, కొత్తరాజకీయ భావాలకు ఆహ్వానం పలకడం, తోటి సమాజాలతో సమానంగా ఊపిరి పీల్చుకోవాలన్న ఆకాంక్ష, కోరిక ప్రజల్లో బలంగా బయల్దేరడం ఏవిధంగాచూసినా శుభపరిణామం. దశాబ్దాలతరబడి కమ్యూనిస్టు నియంతృత్వం, కట్టడి, కలలు, వికసించకుండా ఆంక్షలు విధించే వైనం, జాక్‌మా లాంటి ఆధునిక వ్యాపార, వాణిజ్యవేత్తల నోళ్లు మూయించి, కొందరిని అదృశ్యం చేయడం, యూగర్స్‌లాంటి మైనార్టీలపై దశాబ్దాలుగా సాగుతున్న దమనకాండ,టిబెట్‌పై దౌర్జన్యం,దలైలామాను వేధించడం, తైవాన్‌ను బలవంతంగా కలిపేసుకుంటానని రంకెలు వేయడం, హాంకాంగ్‌లో ఇచ్చిన మాటతప్పి ఆధిపత్యం చెలాయించడం అంతిమంగా ప్రపంచాన్ని చాపలాచుట్టేయాలని అప్పుల పన్నాగంపన్ని ఆయా దేశాల్లో సైనిక స్థావరాలు ఏర్పాటు చేసి బెదిరించడంతో చివరికి జిన్‌పింగ్ పాపం ఇలా పండిందా? అని అనిపిస్తోంది. అంతిమంగా ఎవరు గెలుస్తారు? ఇది మిలియన్ డాలర్ల ప్రశ్న. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

అమరావతి వార్త

# 'చంద్రన్న సంక్రాంతి కానుక' పంపిణీలో అపశృతి

గుంటూరు, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: తెదేపా అధినేత చంద్రబాబు ముఖ్యఅతిథిగా చేపట్టిన చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. సభలో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మహిళలు మృతిచెందారు.పలువురు గాయపడ్డారు. ఆదివారం



## ముగ్గురు మహిళల మృతి
### కార్యక్రమాన్ని నిలిపివేసిన నిర్వాహకులు

గుంటూరు వికాస్‌నగర్‌లో ఉయ్యూరు ఫౌండేషన్ నేతృత్వంలో ఈ కానుకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రన్న కానుక సభ గురించి రెండు రోజులుగా తెదేపా నేతలు ప్రచారం చేశారు.. ఈమేరకు 30వేల టోకెన్లను నేతలు పంపిణీ కూడ చేశారు. దీంతో ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున మహిళలు, వృద్ధులు విచ్చేశారు.. ఈ క్రమంలో కానుకలు అందరికీ లభించకపోవటంతో తొక్కిసలాట జరిగింది. తమకు కూడ కానుకలు ఇవ్వాలంటూ వేదిక వద్దకు మహిళలు దూసుకొచ్చారు. దీంతో ఒక్కసారిగా తొపులాట జరిగింది. ఈ ఘటనతో ఒక మహిళ అక్కడిక్కడే మృతిచెందగా, మరో ఇద్దరు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మరో ముగ్గురు మహిళలు గాయపడ్డారు. వీరిపరిస్థితి విషమంగా ఉందని తెలిసింది.కాగా సంఘటనా స్థలంలో మృతురాలిని ఏటీ అగ్రహారంకు చెందిన గోపిశెట్టి రమాదేవిగా గుర్తించారు.. కాగా మహిళల మృతితో కానుకల పంపిణీని నిర్వాహకులు నిలిపివేశారు.

# నృసింహునికి మంత్రి రోజా పూజలు

మంగళగిరి, జనవరి 1, ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగర పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవసా ్థనంలో రా ష్ట్రమంత్రి ఆర్కే రోజా ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత ఆలయ అర్చకస్వాములు మంత్రి ఆర్కే రోజాకు పూర ్ణకుంభంతో



స్వాగతం పలికారు.ఆలయ కార్యనిర్వాహక అధికారి రాంకోటి రెడ్డి మంత్రి రోజాకు శ్రీ స్వామివారి తీర ్థప్రసాదాలు జ్ఞాపికను అందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ నూతన సంవత్సరం,నృసింహుని ముక్కోటి ఏర్పాట్లు జరుగుతున్న క్రమంలో శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చామని తెలిపారు.అలాగే మంగళగిరిని భవిష్యత్తులో మంచి పర్యాటక కేంద్రంగా సిద్ధం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

# మాచర్లలో 'వార్త' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన 'పిన్నెల్లి' సోదరులు


మాచర్ల, జనవరి 1 ప్రభాతవార్త: తెలుగు జాతీయ దినపత్రి 'వార్త' క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలు ఆదివారం ఆవిష్కరించారు. నూతన సంవత్సరం




సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్తలుగా ఉన్నది పత్రికలని, పత్రికలను గౌరవించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో వార్తలు సేకరించి వాటిని పత్రికల్లో ప్రచురించేందుకు వారి తపన ఆనందించదగిన విషయమన్నారు. పత్రికలను ఎప్పుడూ కూడా వైసీపీ ప్రభుత్వం గౌరవిస్తుందని, వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇళ్లు లేని ప్రతి పాత్రికేయునికి నివేశన స్థలాలు కల్పించి ఇల్లు నిర్మించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక ఇన్‌చార్జి పులుసు శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కోటేశ్వరరావు, షేక్ జానీబాషా, వెంకటేష్, షేక్ నాగూర్‌బాషా, జిలానీ, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంచి స్థానంలో శాఖను నిలిపేలా కృషి చేద్దాం : డిసిపి పురేంద్ర

విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్త: అంకితభావంతో పనిచేసి రవాణా శాఖను మంచి స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని డిటిసి యం.పురేంద్ర పేర్కొన్నారు. స్థానిక బందరు రోడ్డు లోని డిటిసి కార్యాలయంలో ఆదివారం ఆయనను జిల్లాలోని అధికారులు,ఉద్యోగులు,ఉద్యోగ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం ఆయన ఉద్యోగులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా రవాణా శాఖ ఉద్యోగుల సంఘ జోన్-2 అధ్యక్షులు యం.రాజుబాబు అధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోన్-2 సంఘ అధ్యక్షులు యం.రాజుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు,అధికారుల ఉత్తర్వులకనుగుణంగా



ఉద్యోగులందరూ పనిచేస్తున్నారని, జిల్లా రవాణాశాఖకు మంచిపేరు తెచ్చే విధంగా మరింత కష్టపడి పనిచేస్తామన్నారు. ఉద్యోగులకు సంబంధించి ఏమైనా సమస్యలు వచ్చిన పెద్ద మనస్సుతో డిటిసి పురేంద్ర అందిస్తున్న సహకారం మరువలేనిదని,నూతన సంవత్సరంలో కూడ ఉద్యోగుల పట్ల అదే సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీవోలు ఆర్.జగదీశ్వరరాజు,యం.పద్మావతి,టెక్నికల్ అధికారుల సంఘ నాయకులు ఆర్ ప్రవీణ్,నారాయణరాజు,వెంకటేశ్వరరావు,రాంబాబు,సంఘ జోనల్ కార్యదర్శి కెవివి నాగమురళి,సహద్యక్షురాలు జి.ఉషాసుందరి, కార్యాలయ అధికారులు సిహెచ్ శ్రీనివాసరావు,మాణిక్యాలరావు,పి.కవతి,ప్రభాకర లింగం,ఉద్యోగ సంఘ నాయకులు బి.చంద్రశేఖర్,రామచంద్రరాజు,జోగారావు తదితరులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి మాలక్ష్మమ్మ చెట్టు వద్ద ఏర్పాటు ఆదివారం రాత్రి అయ్యప్ప పడిపూజ నిర్వహించిన చిత్రం (సత్తెనపల్లి-ప్రభాతవార్త)

# 'స్వచ్ఛ సర్వేక్షణ్'లో ప్రథమంగా నిలవాలి

## విఎంసి కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్,జనవరి 1,ప్రభాతవార్త: ప్రజల సహకారంతో ఏ డాదిలో జరిగే స్వచ్ఛ్ సర్వేఓణ్‌లో మొదటి ర్యాంకు సాధించే దిశగా కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయన ఆదివారం సిబ్బంది నుండి శుభాకాంక్షలను స్వీకరించి, వారి సమక్షంలో కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాదిలో చేపట్టి వివిధ కారణాల వలన అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను ఈ సంవత్సరం పూర్తి చేయాలన్నారు. ఉద్యోగులందరూ సమిష్టిగా ప్రజలకు కల్పిస్తున్న వసతులను మెరుగుపర్చడం,ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అందించేలా సచివాలయ సిబ్బంది పని చేయాలని, సచివాలయ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వివిధ శాఖాధిపతులు వారి విభాగాల్లో విధులు నిర్వహించే అధికారులు,క్షేత్రస్థాయి సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ పాలక వర్గ ప్రెసిడెంట్ గుంజా అజయ్‌కుమార్ కమీషనర్‌తో కేక్‌ను కట్ చేయించారు. జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్‌కుమార్,డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,కార్పొరేటర్లు ఉమ్మడిశెట్టి రాధిక,మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ళ చల్లారావు,పలువురు కార్పొరేటర్లు,నగరపాలక సంస్థ కాంట్రాక్టు అసోసియేషన్ సభ్యులు,ఇతర పుర ప్రముఖులు కమీషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.



# ఘనంగా న్యూఇయర్ వేడుకలు

## మేయర్ భాగ్యలక్ష్మిని అభినందించిన మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్,జనవరి 1,ప్రభాతవార్త: 2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మిని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులతో కలిసి మొక్కను అందించి ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ పలువురు కార్పొరేటర్లు విడివిడిగా కలుసుకొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. నగర



పాలక సంస్థ నందలి వివిధ విభాగాల శాఖాధిపతులు వారి సిబ్బందితో కలిసి మేయర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వసతుల కల్పనకు సంక్షేమ పథకాల అమలుకు ప్రజా ప్రతినిథులతో సమన్వయం చేసుకొని సమిష్టిగా భాధ్యతలు నిర్వర్తించి నగరాన్ని రాష్ట్రం లోనే కాక జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని పేర్కొంటూ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రాజేంద్రనాథ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపి



విజయవాడ క్రైం,జనవరి 1,ప్రభాతవార్త: నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా రాష్ట్ర డిజిపి కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు డిసిపి విశాల్‌గున్ని కూడ డిజిపికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# డఫ్ అండ్ డెంబ్ పిల్లలతో సిపి న్యూఇయర్ వేడుకలు

విజయవాడ క్రైం,జనవరి 1,ప్రభాతవార్త: విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతిరాణా టాటాడెఫ్ అండ్ డెంబ్ పిల్లలతో ఆదివారం తన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. వారితో కలిసి కేక్ కట్ చేసి వారికి తినిపించి వారితో కొంచెం సేపు సరదాగా మాట్లాడారు. అనంతరం ఎన్టీఆర్



జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో డిసిపిలు విశాల్ గున్ని,డి.మేరీ ప్రశాంతి,ఏబిటిసి ఉదయరాణి,మోకా సత్తిబాబు,కె.శ్రీనివాసరావు,ఏడిసిపిలు సిహెచ్ లక్ష్మీపతి,పి.వెంకటరత్నం, టి.సర్కార్,శ్రీనివాసరావు, ఏసిపిలు,సిఐలు,సిబ్బంది కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# సిఎం జగన్‌ను కలిసిన సిపి



విజయవాడ క్రైం,జనవరి 1,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఆదివారం తాడేపల్లి లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాన్నిచ్చి ఆయనను అభినందించారు.

# ఉరుకులు పరుగులు

## --జిజిహెచ్‌కు క్యూ కట్టిన క్షతగాత్రులు

గుంటూరు మెడికల్, జనవరి 1, ప్రభాతవార్త : నూతన సంక్రాంతి సందర్భంగా గుంటూరు నగరంలో జరిగిన చీరల పంపిణీ కార్యక్రమంలో పెను విషాదం చోటుచేసుకుంది.ఆదివారం సాయంత్రం గుంటూరు నగరం వికాస్‌నగర్‌లో వుయ్యూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేత మహిళలకు చీరలు,నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి మాజీ సీఎం తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు.కార్యక్రమానికి గుంటూరుర



ఆదివారం రాత్రి గుంటూరు జిజిహెచ్‌లో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి విడదల రజనీ

నగరంతోపాటు శివారు ప్రాంతాలకు చెందిన మహిళలు 15వేల మందికి పైగా హాజరయ్యారు.ఈ క్రమంలో చీరలు,సరుకుల కోసం మహిళలు ఎగబడ్డారు.నిర్వాహకుల తాత్కాలికంగా ఏర్పాటుచేసిన బారికేడ్లు విరిగి పడడంతో క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉన్న మహిళలు తోసుకోవడంతో తొక్కిసలాట జరిగింది.ఈ నేపథ్యంలో రమాదేవి అనే మహిళ ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందింది.క్యూలైన్లలో వేచి ఉన్న మిగతా మహిళలు సైతం తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడ్డారు.అంబులెన్స్ కోసం ఎంతసేపు వేచి చూసినా ఫలితం లేకపోయింది.ఘటనా స్థలిని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,ఎస్పీ ఆరీఫ్ హాపీజ ్ సందరి ్శంచి క్షతగాత్రులను జిజిహెచ్‌కు తరలించారు.జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ కన్నావారితోటకు చెందిన ఆసియా,మారుతీనగర్‌కు చెందిన బిబి మృతి చెందినట్లు వైద్యులు దృవీకరించారు.క్షతగాత్రుల బంధువులు పెద్దఎత్తున జిజిహెచ్‌కు చేరుకోవడంతో జిజిహెచ్‌లో రోదనలు మిన్నంటాయి.బాధితులను పరామర్శించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని జిజిహెచ్‌కు చేరుకొని క్షతగాత్రుల్ని పరామర్శించారు.బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిని ఆదేశించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రచార ఆర్భాటం కారణంగానే మొన్న కందుకూరులో8మంది, నేడు గుంటూరులో ముగ్గురి ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని ఆరోపించారు.సభకు పోలీసు యంత్రాంగం తగిన బందోబస్తు ఇచ్చినప్పటికీ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల తొక్కిసలాట జరిగిందిన స్పష్టంచేశారు.ప్రజల ప్రాణాలు పోతున్నా చంద్రబాబు వ్యవహార శైలిలో మారు ్ప రావడం లేదన్నారు.సరుకుల పంపిణీ పేరుతో ఇచ్చేది గోరంత ప్రచారం కొండంత చేసుకునే తాపత్రయం చంద్రబాబులో ఉందన్నారు.కేవలం అధికార దాహ ం,ప్రచార ఆర్భాటాల వల్లే చంద్రబాబు సభల్లో సామాన్యులు ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.క్షతగాత్రులకు ప్రభుత్వం తరుపున మెరుగైన వైద్యం అందించి మృతిచెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆమె హామీ ఇచ్చారు.క్షతగాత్రులను సందర్శించిన వారిలో ఎమ్మెల్యే ముస్తఫా,ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి,డొక్కా మాణిక్య వరప్రసాద్,మేయర్ కావటి మనోహర్ నాయుడు తదితరులు ఉన్నారు.

# ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు

### కొల్లిపర మండలంలో అంబరాన్నింటిన సంబరాలు

**కొల్లివర,జనవరి 1 ప్రభాతవార్త:** ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరం వేడుకలు జరిగాయి.యువత కేరింతలు..ఉత్సాహాలతో ఒకరి కొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలువుకున్నారు.ఆదివారం ఉదయమే సూర్యోదయానికి ముందే లేచి స్నామాచరించి సూర్యనమస్కారాలతో నూతన సంవత్సరం ప్రారంభమయ్యింది .అంతేగాక శ్రీషిరి ్డసాయిబాబా దేవాలయంలో అర్చకులు కొల్లిపర కుమారస్వామి భక్తులు చేత స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేయించారు.గ్రామం చల్లగా ఉండాలని ఆయురారోగ్యాలతో



విలసిల్లాలని భగవంతుని ప్రార్ధించారు.శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయంలో స్వామివారికి అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు భక్తుల పేరున అర్చనలు చేసి తీర్ధ ప్రసాదాలు అందించారు.శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్కేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు సోమరాజుపల్లి నాగరాజుశర్మ భక్తులు,అయ్యప్పభక్తులు చేత స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు.ఇదే విధంగా మండలంలోని దేవాలయాల్లో భక్తులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముస్లింలు మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.క్రైస్తవులు రాత్రి పొద్దుపోయే వరకు క్రీస్తును భక్తి శ్రద్దలతో ఆరాధించి మంచి సందేశాలు ఇస్తూ,క్రీస్తు పాటలతో గీతాలు ఆలపించారు.నూతన సంవత్సరం అందరి జీవితాలల్లో వెలుగులు నింపాలని మన మందరం కోరుకుందాం...

# మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర సంబరాలు

**కొల్లిపర,జనవరి 1 ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పద్మావతి సంజీవరెడ్డి ఆద్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.తహశీల్దార్ నాంచారయ్య,ఎంపిడిఓ శ్రీనివాసులు ,ఎస్ఐ రవీంద్రరెడ్డి,మాజీ ఎంపిటిసి భీమవరపు సంజీవరెడ్డి అధికారులతో కలసి పద్మావతి కేక్ కట్ చేసి నాయకులకు,అధికారులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా పద్మావతి సంజీవరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం



ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నిండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఇదే విధంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో అధికారులు డిప్యూటి తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి,ఈఓపిఆర్డి సమతావాణి,పరిపాలనాధికారి చంద్రమోహన్,సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధన్‌రెడ్డి,సర్పంచ్‌లు పిల్లి రాధిక,బొంతు వేణుగోపాలరెడ్డి,బాణావత్ అరుణాబాయి,కొల్లిపర,వల్లభాపురం ఉప సర్పంచ్‌లు అవుతు కృష్ణారెడ్డి,అవుతు పోతిరెడ్డి,నాయకులు వంగా బూషిరెడ్డి,బొమ్ము శ్రీనివాసరెడ్డి,ఎంపీటీసీలు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే కాలానికి కాబోయే ఎమ్మెల్యే వీరవల్లి మురళి

**తెనాలి, జనవరి 1, ప్రభాత వార్త :** యువరక్తం కొత్త వరవడికి తెరలేపింది. ఇప్పటి వరకు తెనాలి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా పని చేసిన వారంతా అధికారాన్ని అనుభవించి, యువతను ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని, మరి ముఖ్యంగా కూలీ పనులు లేక భవన నిర్మాణ కార్మికులు పడుతున్న వెతలపై ఏ ప్రజా నాయకుడు దృష్టి పెట్టలేదని, అలాగే విద్యావంతులైన యువత, నిరుద్యోగులుగా తీవ్ర అసంతృప్తితో బతుకు భారంగా గడుపుతున్నారని, పలు యూనియన్ సంఘాల నాయకులు ఆదివారం అంగలకుదురు గ్రామంలోని గణేష్ యూత్ నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్భర పరిస్థితిని ఎదుర్కొని, వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేసే గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి రాజకీయ శక్తిగా ముందుకు రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా రాబోయే



కాలానికి కాబోయే ఎమ్మెల్యే వీరవల్లి మురళి అంటూ పెద్ద ఎత్తున యూనియన్ సంఘాల ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు నినాదాలు చేసి బారీ గజమాలతో ఆయనను సత్కరించారు. అనంతరం వీరవల్లి మురళీ నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఇంత పెద్ద ఎత్తున అభిమానం చూపిస్తున్న ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నానని, భగవంతుడు ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలను కాపాడాలని కోరారు. కార్మికులు, కర్షకులు, నిరుద్యోగ యువత కష్టాలను నెట్టుకుంటూ కుటుంబాలను ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపిస్తున్న మహిళా లోకానికి ప్రతి ఒక్కరూ రుణపడే ఉన్నారని అన్నారు. ఇలాంటి వారు కష్టాలు పాలు కాకుండా నిరంతరం తోడుగా ఉంటాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో వారికి అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, ఆర్టీసి కార్మిక పరిషత్ జిల్లా కార్యదర్శి మండవ రాజేష్, అంబటి వెంకటేశ్వర్లు, అనిల్, నరేష్, శంకర్, గోపి, మహేష్, శ్రీను, యుగంధర్, భాస్కర్, వీరయ్య, ఆటో యూనియన్ నాయకులు శ్రీను, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

**తెనాలి, జనవరి 1, ప్రభాత వార్త :** మాజీ మంత్రి, తెనాలి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు టిడిపి వాణిజ్య విభాగపు అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఆలపాటి తెనాలి నియోజకవర్గం



నుండి అఖండ మెజార్టీతో గెలిచే సూచనలు కనబడుతున్నాయని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని రాష్ట్ర ప్రజలంతా తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖమూరి నారాయణప్రసాద్, గుదిబండి గోవర్ధనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**సూర్య శిల్పశాలలో నూతన సంవత్సర వేడుకలు**

పట్టణంలోని సూర్యశిల్పశాలలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం అంతర్జాతీయ శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు, కాటూరి రవిచంద్రలను శిల్పశాల కార్మికులు గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



కార్యక్రమంలో కాటూరి రవిచంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు**

తెనాలి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెనాలి ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగసూర్యశశిధరరావు, టి.శివన్నారాయణ, పి.శివకుమార్, షేక్ నాగూర్, పి.స్టీవెన్‌బాబు,



కె.కోటేశ్వరరావు, రమేష్, ఎస్.సుబ్బారావు, వై.శంకరరావు, శ్రీను, వీరాస్వామి, ప్రసాద్, సాంబశివరావు, ఆర్.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సాంబశివరావుకు సత్కారం

**తెనాలి, జనవరి 1, ప్రభాత వార్త :**

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రంగస్థల కళాకారుడు నరాలశెట్టి సాంబశివరావును శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కె.ఏడుకొండలు, డి.భాస్కర్, వి.సత్యనారాయణ, ఎం.కోటేశ్వరరావు, డి.భవాని, జగన్, ఎం.రాఘవరావు, రామలింగేశ్వరరావు, రాధాకృష్ణమూర్తి, నాగభూషణం, ప్రభుదాసు, శేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

**బాపట్ల,జనవరి1,ప్రభాతవార్త.** నూతన సంవత్సరం నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని మాజి ఉప సభాపతి కోన రఘుపతి అన్నారు. స్థానిక కోన నివాసగృహంలో నూతన సంవత్సర వేడుకలు అదివారం ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండే అభిమానులు, కార్యకర్తలు, వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొని ఉప సభాపతి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా కలిసి మెలసి ఉండాలన్నారు. అప్పుడే అభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంక్షేమం కోసం అహర్నిషలు



కృషిచేస్తున్నారని, తనపాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారన్నారు.రాష్ట్రంలోని నిరుపేదలందరికి నూతన సంవత్సరం కానుకగా నివేశన స్థలాలను అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు.బాపట్ల ప్రజల చిరకాల కోరిక బాపట్ల జిల్లాను ఏర్పాటు లో మనందరి కృషి ఉందన్నారు. మనజిల్లాను అన్ని రంగాల్లో అబివృద్ధి చేసుకునే విధంగా పనిచేయాలన్నారు.కోనా కు బాపట్ల డిఎస్పీ శ్రీనివాసరావు,పట్టణ సిఐ కృష్ణయ్య,రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి,ఎస్ఐలు మహ్మద్ రఫీ, ప్రసాద్,,మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్,డీఈ శ్రీనివాసరావు,,వివిధ శాఖల అధికారులు,ఐసిడిఎస్ సిబ్బ ంది పుష్పగుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులునరాలశెట్టి ప్రకాష్‌రావు,బాపట్ల,కర్లపాలెం మండలాల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,దొంతిబోయిన సీతారామిరెడ్డి,వడ్డిముక్కల డేవిడ్, నాయకులు లీలా శ్రీనివాసరెడ్డి,ఇనగలూరి మాల్యాద్రి,పిలి ్ల శేఖర్,జోగి రాజా,,నర్రావుల వెంకట్రావు,,నాయకులు,అభిమానులు.కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరూ సుఖంగా ఉండాలి

### - వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జెండాను ఎగురవేద్దాం

**బాపట్లరూరల్, జనవరి1ప్రభాతవార్త:** పాడిపంటలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖంగా ఉండాలని తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్, వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయ అవరణలో అభిమానులు, కార్యకర్తల మధ్య అదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తోలుత పార్టీ నాయకులు,కార్యకర్తల మద ్య బారీ కేక్‌ను కట్‌చేసారు. ఉదయం నుంచే నియోకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేగేశనకు పుష్పగుచ్చాలు, పూలమాలలతో, దుశ్శాలువాలతో సత్కరించి



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.తొలుత వేగేశన నరేంద్రవర్మ భీరీ కేక్‌ను కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ప్రజలందరూ సుఖసంతోషాలతో సంపన్నవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు. మీరుకోరుకున్న విజయతీరాలను అధిరోహించి మీమీ రంగాలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. నూతన వరవడితో జీవితంలో మంచి అశయాలతో ముందుకుసాగాలన్నారు.చెడును వదిలి మంచి వైపు ప్రజలందరూ అడుగులు వేయాలన్నారు .ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార ్టీ విజయం సాధించే దిశగా నాయకులతో కలిసి కృషిచేస్తానని తెలిపారు.పార్టీమీద,తన మీద అభిమానంతో బాపట్ల నలుమూలల నుంచి తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు,కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.రాబోయే రోజుల్లో మనమంతా కలిసికట్టుగా కృషి చేసి బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం జెండాను ఎగురువేద్దాం అన్నారు. ఈ వేడుకల్లో తెలుగుదేశంపార్టీ నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల శివ,నాయకులు , తానికొండ దయాబాబు, కావూరి శ్రీనివాసరెడ్డి,పరిశా రమేష్,విన్నకోట వీరయ్యనాయుడు,మహిళా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల టికెట్ రేసులో మేమున్నాం

### -మాజి మంత్రి గాదేవెంకటరెడ్డి

**బాపట్ల,జనవరి1,ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో తన కుమారుడు గాదే మదుసూదన్‌రెడ్డి బాపట్ల నియోజకవర్గం నుంచి టికెట్ అశిస్తున్నామని తాము కూడా టికెట్ రేసులో ఉన్నామని మాజి దేవాధాయశాఖ మంత్రి,వైసిపి రాష్ట్ర నాయకులు గాదే వెంకటరెడ్డి తెలిపారు.

పట్టనంలోని ఆయన నివాసగృహంలో 2023 నూతన సంవత్సర వేడుకలను అభిమానులు,వివిధ పార్టీల కార్యకర్తల మద్య అది వారం ఘనంగా నిర్వహించారు.



తొలుత బారీ కెక్‌ను కట్ చేసారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ తాను పదవీ కాలంలో బాపట్లను వివిధ రంగాల అభివృద్దితో పాటు ,పట్టణాన్ని అనేక నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో తన కుమారుడు గాదే మదుసూదన్‌రెడ్డి పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నాడనిఈ మేరకు టికెట్ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు.బాపట్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలు,గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు బోకేలు,దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలుతెలియజేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు అల్లంగోపికృష్ణ,జిట్టా శ్రీనివాసరావు,కోకి రాఘవరెడ్డి,ముసలారెడ్డి,బొడ్డు సుబ్బారెడ్డి,పఠాన్ అజీమ్,మాజి ఎంపిపి దాసరి యోహాను,కిరాణామర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్తమాసు సత్యనారాయణ,రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు గురువులు,గాదే అభిమానులు,పాల్గొన్నారు.

# ప్రజలంతా సుఖసంతోషాలతో మెలగాలి

**బాపట్లరూరల్,జనవరి 1,ప్రభాతవార్త**

బాపట్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మాజి శాసనమండలి సభ్యులు,బిజెపి నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో అదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత భారీ కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సమస్యలను పరిష్కరించడానికి తాను కృషి చేస్తానన్నారు.ప్రతి ఒక్కరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. తాను ప్రత్యక్షంగా రాజకీయాల్లో లేకపోయినప్పటికి తన పై ఉన్న అభిమానంతో భారీగా తరలి వచ్చిన అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. పలువురు నాయకులు ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ను గజమాలతో ఘనంగా సన్మాని ంచారు.ఈ కార్యక్రమంలో అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**తెనాలి, జనవరి 1, ప్రభాత వార్త :** రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు దారుణంగా ఉన్నాయని జనసేన పార్టీ అధికారంలోకి వస్తే తప్ప పరిపాలనను గాడిలోపెట్టే పరిస్థితి లేదని ఉమ్మడి రాష్ట్రాల మాజీ స్పీకర్, జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ



రాష్ట్రకార్యదర్శి ఎ.వాసు రూపొందించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పాడిపరిశ్రమకు ఊతమిచ్చేలా పథకాలు రూపొందించాలి

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** పాడిపరిశ్రమకు ఊతమిచ్చేలా పథకాల రూపకల్పన జరగాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు సూచించారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో పాడి రైతులకు నూతన సంవత్సర ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా జక్కా మాట్లాడుతూ కల్తీలేని, రసాయనాలు కలపని స్వచ్ఛమైన పాలు గ్రామాల్లో మాత్రమే లభిస్తున్నాయని, ఒకప్పుడు రైతు స్వావలంభనకు బాసటగా నిలిచిన పాడి పరిశ్రమ నేడు గుదిబండలా తయారైందని, ప్రభుత్వం చొరవ తీసుకొని పాడిపరిశ్రమను బలోపేతం చేయాలన్నారు.



ప్రభుత్వ చొరవ కొరవడడంతో దాణా ఖర్చులు పెరగడం వల్ల రైతులు పాడిని వదిలేస్తున్నారన్నారు. ఇకనైనా పాడిపరిశ్రమను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం పథకాల రూపకల్పన చేయాలన్నారు. పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లెస్ మినిస్ట్రీస్ పాస్టర్ కొంగల మైఖేల్, కాకుమాను ఉమా, వడ్రాణం పిచ్చయ్య, గుమ్మడి దీనబాబు, చలికొండ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు విరివిగా చేయాలి

### - వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ గోనుగుంట్ల జయంత్‌కుమార్

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** నూతనంగా నియమితులైన వాసవిక్లబ్ కార్యవర్గం సమిష్టిగా కృషి చేసి క్లబ్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు విరివిగా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ గోనుగుంట్ల



జయంత్‌కుమార్ సూచించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన వాసవిక్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్లబ్ అధ్యక్షుడిగా ఎవిఎం రూపేష్, కార్యదర్శిగా పొట్టి వెంకటేశ్వరరావు, కోశాధికారిగా వెల్లంపల్లి ప్రవీణ్‌లు నియమితులయ్యారు. వీరిచే గవర్నర్ ప్రమాస్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఎవిఎం రూపేష్ మాట్లాడుతూ వాసవిక్లబ్ బలోపేతానికి, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలోనే పొన్నూరు క్లబ్‌ను మోడల్ క్లబ్‌గా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవిక్లబ్ సభ్యులు అభినందించారు.

# అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్ళాలి

### - దళిత మహాసభ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి పద్మారావు

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత నాయకులకు, కవులు, రచయితలు, కళాకారులు, యువజన సంఘాల నాయకులు, దళిత మహిళా సంఘాలు ఎంతైనా ఉందని దళిత మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి పద్మారావు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా డాక్టర్ కత్తిపద్మారావును పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యొక్క కార్యాచరణలో భాగంగా కొన్ని సూచనలను పద్మారావు చేశారు. అందరూ వీటిని ఆచరిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. వాటిలో అందరూ డైరీ వ్రాయడం, ప్రతి రోజూ పదిపేజీలు చదవడం, ప్రతినెల ఐదు కొత్త పుస్తకాలను కొనుగోలు చేయడం, ప్రతినెలా సహచరులకు, మిత్రులకు కనీసం రెండు పుస్తకాలను బహుమతిగా ఇవ్వడం చేయాలని



సూచించారు. పెళ్ళిళ్ళకు, పుట్టిన రోజులకు అంబేద్కర్, మహాత్మాపూలే, సావిత్రీబాయిపూలేల జయంతులకు అంబేద్కర్ జీవిత చరిత్ర వంటి గ్రంథాలను విద్యార్థులకు అందజేయాలని చెప్పారు. ప్రతి రోజు వార్తా పత్రికలను చదవడం, ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక విషయాలను చదివి ఎప్పటికప్పుడు అప్‌టుడేట్ కావాలని కోరారు. ఈ సంవత్సరంలో అంబేద్కర్ విగ్రహాలు లేని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయడం వంటివి చేయాలని కోరారు. జనవరి మూడవ తేదీన సావిత్రిబాయి పూలే మహోత్సవాలను అందరూ జరపాలని కోరారు.

# మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా అన్నారు. స్థానిక సైఫుల్లా నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లీం మైనార్టీలు వచ్చి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సైఫుల్లాను కలిశారు. బొకేలు, శాలువాలు, మెమొంటోలతో ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే రావికి ఘనంగా శుభాకాంక్షలు

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బహిష్కృతనేత రావి వెంకటరమణకు ఆదివారం వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పొన్నూరు నియోజకవర్గంలో తొమ్మిది సంవత్సరాలపాటు బాధ్యతలు నిర్వహించడంతో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సన్నిహిత సంబంధాలు ఏర్పడడంతో నూతనం సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు పొన్నూరు, ప్రత్తిపాడు నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు



వచ్చి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. రావి వెంకటరమణ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కోలాహలంగా నిండిపోయింది. అభిమాన నేత కావడంతో పెద్ద పెద్ద బొకేలు, శాలువాలు, మెమొంటోలు బహూకరించి తమ అభిమానాన్ని చాటుకొన్నారు. రావిని కలిసిన వారిలో వైకాపా ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి దక్కుమళ్ళ రవి, ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ వాహిదుల్లా, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మొల్లా కరీమ్, జిల్లా అధికారప్రతినిధి గేరా సుబ్బయ్య, వాణిజ్యవిభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా, బూత్ కమిటి కన్వీనర్ అన్నవరపు చైతన్య, బీసి నాయకురాలు వేముల శివపార్వతి, మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ షేక్ సుఫియా, షేక్ సుల్తాన్, పట్టణ బీసీ అధ్యక్షుడు బ్రహ్మయ్య, నాయకులు మర్రెడ్డి సురేందర్‌రెడ్డి, వజ్రాల నాగిరెడ్డి, బివిఎస్ కృష్ణ, నన్నపనేని అంకినీడుచౌదరి, షేక్ నాజర్, తజ్ముల్‌బేగ్, చింతలపూడి మురళీకృష్ణ, మహేష్‌పాల్, విజయ్‌కుమార్, గొట్టిముక్కల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

**చిలకలూరిపేట,జనవరి1,ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని కార్యాలయం ముందు ఆదివారం నూతన సంవత్సర వేడుకలను బారీగా నిర్వహించారు. ఉదయంనుంచి మంత్రి విడదల రజినిని కలసి శుభాకాంక్షలు తెలియచేసేందుకు నియోజకవర్గంలోని మూడు మండలాలు, పట్టణంలోని అన్ని వార్డులనుంచి కార్యకర్తలు, నాయకులు పోటీపడ్డారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఎర్పాటుచేసిన భారీకేక్‌ను మంత్రి విడదల రజిన కట్‌చేసి కార్యకర్తలకు అందచేశారు. అదేవిధంగా పార్టీ నాయకులు మంత్రిని గజమాలతో, భారీ గజమాలలతో సత్కరించా రు. పల్నాడు జిల్లా ఎస్పి రవిశంకర్‌రెడ్డి, డిఎస్‌పి విజయభాస్కర్, పట్టణ సిఐ జి రాజేశ్వరరావు, రూరల్ సిఐ వై అచ్చయ్య, పట్టణ ఎస్‌ఐలు మోహన్, ఫైరోజ్, రూరల్ ఎస్ఐ, నాదెండ్ల, యడ్లపాడు ఎస్ఐలు, ఎస్ఐలు భారీ గజమాలతో సత్కరించారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ అధికారులు, జిల్లా పరిధిలోని వైద్య శాఖకు సంబందించిన అదికారులు, మం త్రి విడదల రజినిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, మూడు మండలాల జడ్‌పిటిసిలు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, ముక్తా వాసు, మూడు మండలాల ఎంపిపిలు దేవినేని శంకర్రావు, తలతోటి రాణి, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, ముస్లిం మైనారిటి అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, మార్కెట్ యార్డు ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, మాజీ ఛైర్మన్ బొల్లెద్దు చిన్నా, మూడు మండలాల తహసిల్దార్లు జి సుజాత, మల్లేశ్వరరావు, ఎవి రమణ, మూడు మండలాల ఎంపిడిఓలు, మూడు మండలాల ఎంఈఓలు, నియోజకవర్గ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, వివిధ సొసైటిల అధ్యక్షులు, అన్ని మండలాలలోని గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి కౌన్సిలర్లు, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొని మంత్రి విడదల రజనికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.







# పత్తిపాటి ఇంట వైభవంగా పార్టీ కార్యకర్తల మధ్య నూతన సంవత్సర వేడుకలు

**చిలకలూరిపేట,జనవరి1,ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నివాసం వద్ద ఆదివారం నూతన సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్బంగా పార్టీ నాయకులు ఎర్పాటుచేసిన భారీకేక్‌లను మాజీమంత్రి ప్రత్తిపాటి పులా ్లరావు కట్‌చేసి కార్యకర్తలకు అందచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ కష్టాలన్ని తొలగిపోయి 2023వ సంవత్సరంలో ప్రజలకంతా మేలు జరగాలని ఆకాంక్షించారు. ప్రతి నూతన సంవత్సరం కొత్త అవకాశాలను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా అబివృద్ ధి చెందాలని ప్రత్తిపాటి తెలియచేశారు. ఈ నూతన సంవత్సరం నియోజకవర్గ ప్రజలందరికి ఆనందాన్ని నింపాలని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వర్దిల్లాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రా ష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదరి ్శ షేక్ కరిముల్లా, పట్టణపార్టి ప్రదాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, మూడుమండలాల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, ముద్దననాగేశ్వరరావు, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళ టిడిపి ప్రధాన కార్యదరి ్శ షేక్ జరీనా సుల్తానా, రాష్ట్ర టిడిపి రైతు ప్రధాన కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, జిల్లా అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్ డి, నియోజకవర్గ అధ్యక్షుడు అంబటి సోంబాబు, మహిళ నాయకులు పోపూరి లక్ష్మీ, అమరా రమాదేవి, అద్దంకి అనితాబాయి, టిడిపి మహిళా కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి, కొత్త కుమారి, కంచర్ల కరుణ, రాయని హరిత, జంగా సుజాత,లక్ష్మీతిరుమల, కూనల ప్రమీల, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు, మూడు మండలాలు, పట్టణంలోని అన్ని వార్డులకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, అన్ని గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ప్రత్తిపాటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.







# గంగా శ్రీనివాసరావుకు ఘనసత్కారం

**నాదెండ్ల, జనవరి1, ప్రభాతవార్త:** మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావును గణపవరంలో ఆదివారం రాజీవ్‌గాంది కాలని యువత, పాస్టర్ల బృందం కలసి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.



# మాజీ ఎంఎల్ఏ మర్రి రాజశేఖర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన పార్టీ నాయకులు

**చిలకలూరిపేటటౌన్, జనవరి1, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు, గుంటూరు. కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ నివాసం వద్ద ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పార్టీ కార్యకర్తలు ఎర్పాటుచేసిన భారీకేక్‌ను రాజశేఖర్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకలు, కార్యకర్తలు మర్రి రాజశేఖర్‌ను సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.



# జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**చిలకలూరిపేట,జనవరి1,ప్రభాతవార్త:**

స్వచ్ఛంద సేవాసంస్థ జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర యంలో పట్టణంలోని సిఆర్ కాలనీలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఫౌండేషన్ సభ్యులు ఎర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా పాల్గొని కేకును కట్‌చేసి సభ్యులకు అందచేశారు. పండితులు వేదమంత్రాలు, ముస్లిం మతపెద్దల దువా, పాస్టర్లు ప్రార్దనలు చేసి జాన్‌సైదాను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వైసిపి నాయకులు కంజుల వీరారెడ్ డి, గొంటు శ్రీనివాసరెడ్డి, షేక్ అబ్దుల్ రవూఫ్, చల్లా విఘ్నేశ్వరరెడ్డి, బివి రెడ్డి, యంవి రత్నారెడ్డి, కారసాల భాస్కర్‌రెడ్డి, షేక్ కరిముల్లా, మానుకొండ శేషిరెడ్డి, జమ్ములమడక ఆదిబాబు, శ్రీకాంత్‌రెడ్డి, బేరింగ్ కాలేషావలి, యూసఫ్, వలి తదితరులు పాల్గొని జాన్‌సైదాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# 22వ వార్డులో పెంచిన పించన్లను నేరుగా లబ్దిదారులకు అందజేత

**చిలకలూరిపేట,జనవరి1,ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా అవ్వాతాతలకు ప్రేమతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెంచిన పెన్షన్ కానుక రూ2,750లను ఆదివారం పట్టణంలోని గాంధీపేటలో నేరుగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, జడ్‌పిటిసి కోడె సుధారాణి, పార్టీ నాయకులు పిడతల జాన్సీసాగర్, గుత్తా యాములయ్య, గుంజి వీరాంజనేయులు, నాగిశెట్టి భాగ్యలక్ష్మీ, గట్టా రమేష్, మిరియాల లక్ష్మీ నారాయణ, యలగాల రామాంజనేయులు, కొర్రపాటి వంశీ, పోలిశెట్టి సురేష్, కె కుమార్, మణి, రామిశెట్టి శేఖర్, శ్రీను, సాయి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# మక్కెన కార్యాలయం వద్ద కోలాహలంగా న్యూ ఇయర్ వేడుకలు

### భారీగా తరలివచ్చిన ఐదు మండలాల ప్రజలు

**వినుకొండ,జనవరి1,ప్రభాతవార్త:** మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో 2023 న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. తమ అభిమాన నాయకునికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పి అభిమానాన్ని చాటుకునేందుకు భారీగా ప్రజలు తరలిరావడంతో మక్కెన కార్యాలయం వద్ద కోలాహల సందడి వాతావరణం సంతరించుకుంది. స్థానిక కొత్తపేటలోని మక్కెన కార్యాలయంలో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో ప్రజలు అధికంగా పాల్గొన్నారు. వినుకొండ పట్టణంతో పాటు రూరల్, నూజెండ్ల, బొల్లాపల్లి, శావల్యాపురం, ఈపూరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, కుల సంఘాల నేతలు, పలు అసోసియేషన్, యూనియన్ల సభ్యులు, స్నేహితులు, సన్నిహితులు మక్కెనను కలిసి శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్చాలు అందజేసి ఆలింగనం చేసుకొని హ్యాపీ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మక్కెన అభిమానుల మధ్య భారీ న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేసి నూతన సంవత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో నూతన కాంతాలు నింపాలని, సంతోష, ఆనందాలతో మధుర జ్ఞాపకాలు మిగల్చాలని ఆకాంక్షించారు. తన పట్ల అభిమానం చూపుతున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెప్పారు. వేడకల్లో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు చూడా చేపట్టాలరు.



# ఎమ్మెల్యే బొల్లా ఆధ్వర్యంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**వినుకొండ, జనవరి1, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో స్థానిక కారంపూడి రోడ్డులోని బొల్లా కన్వెన్షన్ హాలు నందు న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, అధికారులు భారీగా పాల్గొని బొల్లాకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.



# నూతన సంవత్సర సందర్భంగా భక్తులతో నిండిన దేవాలయాలు

**బోయపాలెం(యడ్లపాడు) జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని ప్రధాన దేవాలయాలతోపాటు బోయపాలెం గ్రామంలో ఉన్న శ్రీ హరిహర క్షేత్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి, పార్వతీదేవి అమ్మవార్లను, శ్రీ శ్రీతారామాలయ దేవస్థానంలోను దేవతామూర్తులను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. భక్తులు తెల్లవారుజాము నుండే విచ్చేసి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు శివాలయాలు మరియు శ్రీ షిరిడీసాయి బాబా దేవాలయాలలో భక్తులు ప్రత్యేకపూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువజాము నుండే ప్రత్యే అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అయా దేవాలయాల పరిధిలో ప్రత్యేక ఏర్పాట్లు గావించారు.



# నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికిన మండల వాసులు

**యడ్లపాడు, జనవరి 1, ప్రభాతవార్త :** 2022 పాత సంవత్సరానికి గుడ్‌బై చెపుతూ 2023వ సంవత్సరాన్ని ఘనంగా స్వాగతం పలుకుతూ పలు గ్రామాలలో బాణాసంచాలతో హోరెత్తించారు. గ్రామాలలో శనివారం రాత్రి నుంచే మహిళామణులు పాత సంవత్సరానికి గుడ్‌బై చెపుతూ నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలుపుతూ వారి భావాలను ముగ్గుల రూపంలో సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామాలలో అర్ధరాత్రే నూతన సంవత్సరం అరంభంకాగానే భారీగా భాణాసంచాలను పేల్చి వారి అనందాలను వెలిబుచ్చారు. నూతన సంవత్సరం ఉదయం నుండే ఎవరికి వారు వారి ఇష్టదైవాల దేవాలయాలకి కుటుంబ సమేతంగా వెళ్ళి దైవదర ్శనాలు నిర్వహించారు. భక్తులు దేవాలయాలకు భారీగా తరలివచ్చి గడచిన పాత సంవత్సరపు చెడులను తొలగించి నూతన సంవత్సరం అనందోత్సవాలతో సాగిపోవాలని పలువురు దేవుడిని ప్రార్దించటం జరిగిందని తెలుపుతున్నారు.



# రాధాకృష్ణకు పలువురు ఘన నివాళి

**యడ్లపాడు, జనవరి 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉన్నవ గ్రామానికి చెందిన మర్రిపాలెం ప్రాధమిక సహకార సంఘ సొసైటీ పర్సన్ ఇన్‌చార్జీ గళ్లా రాధాకృష్ణ(58) శనివారం రాత్రి గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్సపొందుతూ మృతి చెందటం జరిగింది. అదివారం ఉన్నవ గ్రామంలో రాధాకృష్ణ భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించారు. అయన మృతి విషయాన్ని తెలుసుకొని పలువురు ప్రముఖులు అయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మొదటి నుంచి కాంగ్రెస్‌పార్టీలో ఉంటూ వైకాపా అవిర్భావం నుంచి ఉన్నవ గ్రామ క్రీయాశీలక నాయకుడిగా కొనసాగుతున్నారు. గ్రామ పంచాయితీ మెంబర్‌గా రెండుసార్లు, నీటి వినియోగదారుల సంఘం డైరెక్టర్‌గా ప్రస్తుతం సొసైటీ పర్సన్ ఇన్‌చార్జీ పదవిలో కొనసాగుతున్నారు. అయన భార్య శ్రీలక్ష్మీ కూడా గ్రామ పంచాయితీ సర ్పంచ్‌గా వ్యవహరించారు. మూడు రోజుల కిందట అయనకు హైబీపీ రావడంతో వైద్యశాలకు తరలించటం జరిగింది. తలకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయగా బ్రైన్‌డెడ్ అయి శనివారం సాయంత్ర సమయంలో మృతి చెందటం జరిగిందని కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. అయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయన భౌతిక కాయాన్ని వైకాపా నాయకులు మ ర్రి రాజశేఖర్, విడదల గోపీనాథ్, మల్లెల రాజేష్‌నాయుడు, తోట బ్రహ్మస్వాములు, జెడ్పీటీసి ముక్తా వాసు, గ్రామ సర్పంచ్ దంటు సరళ తదితర గ్రామ పెద్దలు ఘనంగా నివాళులు అర్పించారు.



# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో కలెక్టర్ వీల్‌ఛైర్స్ పంపిణీ

**నరసరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పాల్గొని వీల్‌ఛైర్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమానికి జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్‌తో బాధ పడుతున్న నడవలేని స్థితిలో ఉన్నవారికి 78 వీల్‌ఛైర్స్‌ను అందజేయడం సంతోషమన్నారు. నూతన సంవత్సరం రోజున ఇంత పెద్ద సేవా కార్యక్రమం జరగడం ఎంతో శుభ సూచికమని తెలిపారు. రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. రాబోయే కాలంలో రెడ్‌క్రాస్‌తో పాటు రోటరీ వంటి సంస్థలు ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ వినాయకం, రెడ్‌క్రాస్ ప్రతినిధులు బత్తుల మురళి, రాజశేఖరరెడ్డి, రామచంద్రరాజు, డాక్టర్ సృజన, బిబిఎల్ ప్రసాద్, శ్రీనివాసగుప్తా, డిసిహెచ్ఎస్ రంగారావు, డిఎం అండ్ హెచ్ఓ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వృక్షాంజనేయస్వామి 30వ వార్షికోత్సవం

**నకరికల్లు, జనవరి 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులోని ఎన్ఎస్‌పి కాలనీలో వేంచేసియున్న శ్రీ వృక్షాంజనేయస్వామి వారి 30వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. స్వయంభుగా వృక్షాంజనేయస్వామి వెలిశారని తెలియజేశారు. స్వామివారికి విశేష పూజలు, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నాగవల్లి దళాలతో ఆకుపూజ, హనుమాన్ ఛాలీసా పారాయణం చేశారు. అర్చకులు విశ్వనాధశాస్త్రీ, సాయి, పాండు స్వామివారికి విశేష అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పండుగ వాతావరణం

**నరసరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరం రోజున పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టి కొత్త ఏడాది వేడుకలను ప్రారంభించారు. హిందూ, ముస్లిం, క్రిష్టియన్ మత పెద్దల ప్రత్యేక ప్రార్థనలు, వారి దీవెనలతో ఆయన వేడుకల్లో పాల్గొన్నారు. వందలాది మంది తరలివచ్చి డాక్టర్ అరవింద్‌బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సంగీత విభావరి ఆహుతులను ఆకట్టుకుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు వారిని ఉద్దేశించి మాట్లాడారు. తన కోసం పూల బొకేలు, గజమాలలు, కేక్‌లు, మిఠాయిలు, పండ్లు తీసుకువచ్చిన కార్యకర్తలకు వారి అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన బాదుడే బాదుడు, ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాలు నియోజకవర్గంలో సూపర్ హిట్ అయ్యాయని తెలియజేశారు. ప్రభుత్వ విధ్వంస పాలనపై ప్రజల్లో చైతన్యం తెచ్చామని తెలిపారు. యువదళం పేరుతో నారా లోకేష్ చేసే కార్యక్రమం కూడా రాష్ట్రంలో మార్పును తీసుకువస్తుందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వేల్పుల సింహాద్రియాదవ్, పంగులూరి ఆంజనేయచౌదరి, కొట్టా కిరణ్, కుమ్మెత కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాజీమంత్రి కాసు ఇంట నూతన సంవత్సర వేడుకలు

**నరసరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త :** పట్టణంలోని మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వారి స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో పాటు నరసరావుపేట డివిజన్‌లోని నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట, సత్తెనపల్లి, గురజాల నియోజకవర్గాల నుండి కాసు అభిమానులు కనీవినీ రీతిలో పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను వారికి తెలియజేశారు. కోటప్పకొండ దేవస్థానం ఆలయ ఈఓ వేమూరి గోపి ఆధ్వర్యంలో వేద పండితులు కాసు కుటుంబానికి ఆశీర్వచనాలు అందించారు. చర్చి ఫాదర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు నమాజ్ చదివి వారిని దీవెనలు అందించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వారి ప్రేమ, అభిమానాలు ఎల్లప్పుడు కాసు కుటుంబానికి ఉండాలని త్రికోటేశ్వరస్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు.



# నూతన సంవత్సరంలో వేగంగా నియోజకవర్గ అభివృద్ధి

### : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం 2023లో నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతుందని అందుకు తగిన కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. నూతన సంవత్సరం రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలని, సుఖ సంతోషాలను అందించాలన్నారు. ఆదివారం 2023 నూతన సంవత్సర వేడుకలను వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన వేడుకల్లో పాల్గొన్నారు. అర్ధరాత్రి నుండి అభిమానులు నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని అభినందనలు అందుకున్నారు. ఆయన వ్యక్తిగత కార్యాలయంతో పాటు ప్రకాష్‌నగర్ లోని పార్టీ కార్యాలయంలోనూ నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కుటుంబసభ్యులు, వివిధశాఖల అధికారులు, నాయకులు భారీగా కేక్‌లను, గజమాలలను, బొకేలను, పుష్పగుచ్ఛాలను, శాలువాలు, పుస్తకాలు, పెన్నులు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి అందజేశారు. ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. హాజరైన వారికి ఎమ్మెల్యే గోపిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు అల్పాహార విందును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. 1వతేదీన పింఛన్లు ఆగిపోతాయని ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలలో నిజం లేదన్నారు. కొత్త ఏడాదిలో ఏ ఒక్కరికీ పింఛన్ ఆపలేదన్నారు. పింఛన్ తీసుకునే ప్రతి ఒక్కరి తలుపు తట్టి వాలంటీర్లు శుభాకాంక్షలు తెలిపి మరీ పెరిగిన రూ.250లతో కలిపి రూ.2750లను అందించారని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వశాఖల అధికారులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకులు

**వినుకొండ,జనవరి1,ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో 2023 నూతన ఏడాది వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక కొత్తపేటలోని టీడీపీ కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకలకు ప్రజలు భారీగా పాల్గొన్నారు. ఐదు మండలాల నుంచి వచ్చిన తెదేపా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు జీ.వీకి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా జీ.వీ భారీ న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేసి శుభాకాంక్షలు చెప్పారు. నూతన ఏడాదిలో ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని, నూతన విజయాలు చూడాలని ఆకాంక్షించారు.



## సీఎస్‌కు గోవిందరెడ్డి శుభాకాంక్షలు

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) జవహర్‌రెడ్డికి రాష్ట్ర ఓసీ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గోవిందరెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గోవిందరెడ్డి పొన్నూరు శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాల పూర్వవిద్యార్థి. ఈ నూతన సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు



పుష్కలంగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని సీఎస్ కోరినట్లు గోవిందరెడ్డి చెప్పారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

**- ఎంపిపి భవనం పద్మలీల**

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి భవనం పద్మలీల సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం ఎస్టీయు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పద్మలీల కొద్దిసేపు ఉపాధ్యాయులతో ముచ్చటించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉపాధ్యాయులు ఎంపిపిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పద్మలీల




మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని, అందుకు ఉపాధ్యాయులు కూడా శ్రద్ధ పెట్టి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఇప్పటికే ఉపాధ్యాయులు ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే దిశగా అడుగులు వస్తున్నారన్నారు. అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులను ప్రభుత్వం ఎప్పుడూ గుర్తుంచుకొంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు సంఘం నాయకులు బి.హనుమంతప్రసాద్, ఎఆర్ శ్రీనగేష్, మహ్మద్ జాని, ఎల్ వీరాంజనేయులు, షేక్ నయీమ్, ఎస్టియు జిల్లా కార్యదర్శి రాచాబత్తుని వెంకట్రావు పాల్గొన్నారు.

## వాడవాడలా పెన్షన్ల పండుగ

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం పెంచిన పెన్షన్ల సొమ్ముతో కలిపి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని వాడవాడలా పండుగ వాతావరణం నెలకొంది. పెన్షన్ డబ్బులు పంపిణీ చేస్తుండడంతో అందరి ముఖాల్లో చిరునవ్వు తాండవించింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపిటీసిలు పాల్గొన్నారు. పెన్షన్లను పంపిణీ చేస్తూ ఇంత పెద్ద మొత్తంలో గతంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వలేదని, పేదలందిరీ జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతోనే జగన్మోహనరెడ్డి పెన్షన్లను ఐదేళ్ళ పాలనలో రూ.3వేలకు



తీసుకెళ్తానని చెప్పారని, అదే రీతిలో ప్రతి సంవత్సరం రూ.250చొప్పున పెంచి ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ములుకుదుటి రఘురాం విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

**వడ్డిముక్కల గ్రామంలో.....**వడ్డిముక్కల గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వైకాపా నాయకుడు వడ్రాణం రవి సుధాకర్ పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి సుధాకర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున పథకాలను రూపకల్పన చేసి పంపిణీ చేయడం శుభపరిణామమన్నారు. పేదరికాన్ని నిర్మూలించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని రవి సుధాకర్ చెప్పారు.

## ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికారం టిడిపిదే

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికారం తెలుగుదేశం పార్టీదేనని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం, జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, అనధికారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి నరేంద్రకుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారీ నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. కార్యకర్తలకు, నాయకులకు స్వయంగా పంపిణీ చేసి నూతన



సంవత్సర వేడుకల సందర్భంగా ఉత్సాహాన్ని వారితో పంచుకొన్నారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించడంలో పూర్తిగా విఫలమైందన, దీంతో ప్రజలు విసిగి వేసారిపోయారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అత్యధిక సీట్లు, మెజార్టీలతో టిడిపిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వైకాపా ప్రభుత్వం ప్రతి అంశంలోనూ విఫలమైందన్నారు. వైకాపా చేసిన అక్రమాలకు, అరాచకాలకు తగిన మూల్యం చెల్లించుకొనే రోజు తొందరలోనే ఉందన్నారు. కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, వేణు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, చెన్నుపాటి భాస్కర్, ఆరె వరప్రసాద్, ఆకుల సాంబశివరావు, తోట ప్రసాద్, యరసాని శ్రీరామమూర్తి, కారుమూరి ప్రకాష్, కోట రవి, యామా రాము, హేమచంద్రగుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి దుష్ప్రచారాలను తిప్పికొట్టండి

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:**

నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కిలారికి శాలువాలు, బొకేలు, మెమెంటోలు, వివిధ రకాల జ్ఞాపికలు, పూల మొక్కల కుండీలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రోశయ్య నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇక ఎన్నికలకు సంవత్సరం మాత్రమే ఉందని, నాయకులు, కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయడంతోపాటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చారన్నారు. ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును ఓర్వలేని టిడిపి నాయకులు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అర్హులందరికీ న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు. ఎమ్మెల్యే కిలారిని కలిసినవారిలో జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, అంటి వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైపుల్లా, పశుగణాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కొఠారు వెంకటరమణ, వెల్లలూరు సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము), జడ్పీటీసీ కర్లపూడి రమేష్, వైకాపా ట్రేడ్ యూనియన్ పట్టణాధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఛైర్మన్ గూడవల్లి గంగాధరరావు, వలిబాష తదితరులున్నారు.



## పెంచిన విధంగా పెన్షన్ల పంపిణీ

**పొన్నూరు, జనవరి 1,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతి సంవత్సరం రూ.250 పెంపుచేసి వివిధ రకాల సామాజిక పెన్షన్లను అందజేస్తామని చెప్పి విధంగా ఈ సంవత్సరం రూ.250పెంచి మొత్తం రూ.2,750ఒక్కో పెన్షన్ పొందే లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ అన్నారు. పట్టణంలోని వివిధ సచివాల యాల పరిధిలో ఆదివారం పెన్షన్లను అందజేశారు.



ఈ పెన్షన్ల కార్యక్రమాన్ని కమిషనర్ పర్యవేక్షించారు. నూరుశాతం పంపిణీ పూర్తయ్యే విధంగా చూడాలని వాలంటీర్లను ఆదేశించారు. 23వ వార్డులో కమిషనర్ స్వయంగా పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. అర్హులందరికీ పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులకు ఎలాంటి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వమని చెప్పారు. ఈ కార్యక్రమంలో గేరా కుమారి, సంజీవ్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు

**పొన్నూరు, జనవరి 1,ప్రభాత వార్త:** పట్టణ, మండల పరిధిలోని పలు దేవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా వేకువ జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున దేవాలయాలకు వెళ్ళి ఉత్సవాలను తిలకిస్తున్నారు. నూతన సంవత్సరం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున



దేవాలయాలకు తరలి వెళ్ళారు. నూతన సంవత్సరంలో అంతా శుభాలు కలగాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు భగవంతుడు ప్రసాదించాలి పూజలు నిర్వహించారు. దేవాలయంలో అధ్యాపకస్వాములు గోదాదేవి రచించిన పాశురములను, తిరుప్పావై చదివారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలోకి వేంచేపుచేసి పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీగోదాదేవి అమ్మవారికి భక్తులు నారికేళాలు, కథలీఫలాలు తదితర ఫలాలను సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**మంగళగిరి, జనవరి 1, ప్రభాతవార్త :** మంగళగిరి కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన నూతన సంవత్సర కేక్‌ను పార్టీ ఇన్‌చార్జ్ షేక్ సలీం కట్‌చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు గోలి



నాగకుమార్, కుర్రా పున్నారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కూర్మాల దుర్గాప్రసాద్, కార్యదర్శి రేమినిశెట్టి హనుమంతరావు, నాయకులు గోలి సాంబశివరావు, చిలకా కార్తీక్, గండికోట వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



**ఎమ్మెల్సీ మురుగుడు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు**

మంగళగిరిలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పలువురు నగర ప్రముఖులు, అధికారులు, వైసీపీ నాయకులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏరా ్పటు చేసిన నూతన సంవత్సర కేక్‌ను మురుగుడు కట్ చేశారు. అనంతరం మురుగుడు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ ఏడాది పంటలు బాగా పండి అధిక దిగుబడులు రావడం చాలా శుభసూచనం అన్నారు. ఈ 2023 నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో గడపాలని కోరుతూ ఆయన నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ సుంకర రఘుపతిరావు, వివిధ రంగాల ప్రముఖులు బల్లా శ్రీనివాసరావు, సుంకర చరణ్, కదం రాంబాబు, సుంకరబాబు, దామర్ల కుబేరస్వామి, ఈపూరి ఆదాం, కట్టెపోగు ఉదయభాస్కర్, కొదమల కుమార్, గోవర ్ధన్ తదితరులు మురుగుడును కలసి శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

## రామిరెడ్డి మృతికి మంత్రి అంబటి సంతాపం

**సత్తెనపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :** పట్టణంలోని 6వ వార్డుకు చెందిన స్వాతి తండ్రి రామిరెడ్డి మృతి తీరని లోటని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం రామిరెడ్డి కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు. రామిరెడ్డి మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆర్యవైశ్య సేవాసమితి కార్యవర్గం సేకరించిన రూ.6వేలను బాధిత కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చల్లంచర్ల లక్ష్మితులసి సాంబశివరావు, వైస్ ఛైర్మన్ నాగులుమీరా, కోటేశ్వరరావు నాయక్, 6వ వార్డు కౌన్సిలర్ సదనం హరి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బగ్గి నరసింహారావు, పెండెం బాబూరావు, అచ్యుత శివప్రసాద్, జూపల్లి పౌలు, గుంటూరు జానీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కోడెల కార్యాలయం వద్ద అంబరాన్నింటిన న్యూఇయర్ వేడుకలు

**సత్తెనపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :** పట్టణంలోని కోడెల కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. గడిచిన సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు పట్టణంలోని కోడెల కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, యువనేత డాక్టర్ కోడెల శివరాం అభిమానుల ఆనందోత్సాహాల మధ్య నూతన



సంవత్సర వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోడెల శివరామ్‌కు అభిమానులు సాదర స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు, దుశ్శాలువాతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ కటింగ్ కార్యక్రమంలో శివరామ్ పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ప్రతి ఒక్కరిని పేరు పేరునా పలకరిస్తూ యువనేత శివరామ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నేత శివరామ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కాశీ అన్నపూర్ణేశ్వరి పథకం ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ

**సత్తెనపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు సేవాసమితి ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అనుబంధ సంస్థ కాశీ అన్నపూర్ణేశ్వరి పథకం 112వ నెల కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఆర్యవైశ్య సంఘ నాయకులు కొత్త లక్ష్మయ్య, దివ్వెల శ్రీనివాసరావు, అబ్బుల్లాలు హాజరై 39 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవిరిశెట్టి వెంకట




సుబ్రహ్మణ్యం, దేసు శ్రీనివాసరావు, త్రిపురమల్లు శ్రీనివాసరావు, తవ్వ రామారావు, కె.గరటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపిడివో ఆఫీస్‌లో నూతన సంవత్సర వేడుకలు

**ఎ కొండూరు, జనవరి 1, ప్రభాతవార్త :**

ఎ కొండూరు మండలంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిపి కార్యాలయంలో ఆదివారం ఉదయం ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్), చిమట రామకృష్ణ (రేజా) జాలా ముత్తు, డి.శివ, వైస్ ఎంపిపి సిద్దం పద్మ, జి.శివారెడ్డి, మెంతుల లక్ష్మణ, ఎంపిటిసి మెంబర్లు, బి.వెంకటేష్ నాయక్, రజని, వెంకయ్య, ఎంపిడివో పివిఎస్



నాగేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ పాలం ఆంజనేయులు, మాజీ సర్పంచ్ వైసిపి సీనియర్ నాయకులు సోలా వెంకట నరసింహారావు, దాసరి సతీష్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి నాగలక్ష్మి, చెన్నారావు, మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

## దేశిరెడ్డి ఇంట నూతనసంవత్సర వేడుకలు

**చాట్రాయి, జనవరి1, ప్రభాతవార్త**

చాట్రాయి మండలంలోని బూరుగుగూడెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, హైమావతి దంపతుల ఇంటి నూతనసంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించగా ఎం.పి.పి. లంకా నిర్మల పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అన్ని శాఖల అధికారులు దేశిరెడ్డి దంపతులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. మండల పరివషత్ అభివృద్ధి అధికారి మురళీమోహన్ తహిశిల్దారు విశ్వనాథరావు, చాట్రాయి ఎస్.ఐ. ప్రతాప్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎ.ఇ. సంజయ్, ఇ.ఓ.ఆర్.డి. నాగరాజు వివిధ గ్రామాల రెవెన్యూ, పంచాయితీ కార్యదర్శిలతో పాటు దేశిరెడ్డి అభిమానులు మూడు వేల మందికి పైగా రాగా వారందనికీ అల్పాహారం,



తేనేటి విందును ఇచ్చారు. ఈ సందర్భంగా దేశిరెడ్డి మాటా ్లడుతూ ఈ ఏడాది ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందరూ సుఖశాంతులతో, అయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతులకు పంటలు బాగా పండాలని అప్పుడే గ్రామాలు సస్యశ్యామలం అవుతాయని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కారంగుల శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, పర్సా చెన్నారావు, పామర్తి నాగేశ్వరరావు, ఆరుగొలనుపేట సర్పంచ్ పుచ్చకాయల అప్పిరెడ్డి, కృష్ణారావుపాలెం ఎంపిటిసి చింతకుంట్ల వేంకటేశ్వరరావు, వంకెణి వేంకటేశ్వరరావు, జల్లేపల్లి పరమేశ్వరరావు, చిత్తపూరు సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. పించను 2750 రూపాయిలు పెంచినందున పించన్లు పంపిణీ చేశారు. పోలవరంలో జడ్.పి.టి.సి. చెలికాని అనూష, సహకార సంఘ అధ్యక్షులు చెలికాని సత్యధర్మారావులను అధికారులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి అనూష మాట్లాడుతూ అందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

## తిరువూరు నియోజకవర్గంలో.. ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం..

**- 3 నెలలుగా పంచదార కందిపప్పు సరఫరా నిల్**

**ఎ కొండూరు, జనవరి 1, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ షాపుల డీలర్ల నుండి ఎండియులు పేద ప్రజలకు పంపిణీ చేసే బియ్యం, కందిపపప్పు, పంచదార తదితర నిత్యవసర సరుకుల పంపిణీలో గత మూడు నెలల నుండి ఒక్క సబ్సిడి బియ్యం తప్ప, మిగతా పంచదార, కందిపప్పు పంపిణీ చేయకుండా ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని నియోజకవర్గంలోని తిరువూరు, ఎ కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండల ప్రాంత ప్రజలు, పేద వినియోగదారులు ప్రభుత్వ తీరును విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చౌక డిపోల ద్వారా నిత్యవసర సరుకులతో పాటు పండుగల సమయంలో ఉచితంగా క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా లాంటి సరుకులు పేదలకు అందచేసి ధనికులతో పాటు క్రైస్తవులు, హిందువులు, ముస్లీం మైనార్టీ వర్గాల పేద ప్రజలు ఎంతో ఆనందంగా సంతోషంగా పండుగలు జరుపుకునేవారు. కాని గత మూడున్నరేళ్ల వైసిపి పాలనలో పండుగ కానుకలు తోఫాలు పంపిణీ దేవుడెరుగు అసలు చౌక డిపో సరుకుల్లో ఒక్క సబ్సిడీ బియ్యం తప్ప గత మూడు నెలల నుండి కందిపప్పు, పంచదార పంపిణీ లేకపోవడంతో పేదలు ఆర్థికభారంతో కుంగిపోతూ ప్రభుత్వ తీరును ఆక్షేపించారు. ఇకనైనా ఈ నియోజకవర్గానికి వెంటనే బియ్యంతో పాటు, పంచదార, కందిపప్పు లాంటి నిత్యవసరాలు పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకొని ఆదుకోవాలని నియోజకవర్గంలోని తిరువూరు, ఎ కొండూరు గంపలగూడెం విస్సన్నపేట మండలాల పేద ప్రజలు వినియోగదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా హ్యాపీ న్యూఇయర్ వేడుకలు

**ఎ కొండూరు, జనవరి 1, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో కల్వరీ సియోను ప్రార్థన మందిరంలో పాస్టర్ కొచ్చర్ల విజయరావు, చంద్ర దంపతులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని నూతన సంవత్సర వేడుకలను ఆదివారం భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పాస్టర్ విజయరావు, చంద్ర దంపతుల ఆధ్వర్యంలో భక్తులు కల్వరి సియోను ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వరీ సియోను ప్రార్థన మందిరానికి వచ్చిన భక్తులకు పాస్టర్ విజయరావు, చంద్ర దంపతులు అన్నదానం నిర్వహించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కల్వరి సియోను ప్రార్థన మందిరాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. క్రైస్తవ, హిందూ ముస్లీం సోదరులు ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఎమ్మెల్యే రక్షణనిధికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసిపి సీనియర్ నాయకులు..

**ఎ కొండూరు, జనవరి 1, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు వైసిపి ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధికి ఎ కొండూరు మండలం చీమలపాడు వైసిపి సీనియర్ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ మోర్ల సాంబశివరావు, పిఎసిఎస్ చైర్మన్ గుర్రాల వెంకటరావులు కృష్ణాజిల్లా తోట్ల వల్లూరు మండలం వల్లూరుపాలెంటో ఎమ్మెల్యే కె.రక్షణనిధి స్వగృహానికి వెళ్ళి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివరావు, వెంకటరావులు ఎమ్మెల్యే రక్షణనిధికి నోరూరించే బంగినపల్లి మామిడికాయల కిట్‌ను అందచేశారు.

## అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

**కారంపూడి, జనవరి 1 ప్రభాతవార్తః**

నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఆదివారం అర్థరాత్రి నుంచి నూతన సంవత్సరం అడుగు పెడుతుండడంతో గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తీపి మిఠాయిలు, పుష్పగుచ్ఛాలతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు గృహాలు ముందు 2022కు వీడ్కోలు పలుకుతూ 2023 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రకరకాల రంగులతో రంగవల్లులు తీర్చిదిద్దారు. తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, వైసీపీ యూత్ మండల అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్ షాపులు, బేకరీలు, రెస్టారెంట్లు కిటకిటలాడాయి. మందుబాబులు వైన్ షాపుల వద్ద బారులు తీరారు. ప్రతి ఇంట్లో నూతన సంవత్సర సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరం అందరికీ శుభం జరగాలని దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండల పరిషత్ కార్యాయలంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డికి వైసీపీ కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వేంకటేశ్వరస్వామికి చంద్రహారాన్ని బహుకరించిన జున్నా

**మాచర్ల, జనవరి 1 ప్రభాతవార్తః** మాచర్ల పట్టణంలోని వడ్డెర బజార్లో వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామికి ఆదివారం న్యూటన్స్ గ్రూప్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి రూ. 2 లక్షల విలువైన వెండి చంద్రహారాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి, పద్మావతి దంపతులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో రైతులు, ప్రజలు సుఖశాంతులతో వర్థిల్లాలని భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ఉప్పుతోళ్ల గోవిందరాజులు, దేరంగుల శ్రీనివాసరావు, కామనబోయిన కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# 8.30%కి పెరిగిన నిరుద్యోగం
## గ్రామీణ ప్రాంతాల్లోను నత్తనడకన ఉపాధికల్పన

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశంలో నిరుద్యోగం రానురాను పెరుగుతోందని లెక్కలు స్పష్టంచేస్తున్నాయి. డిసెంబరునెలలో భారత్‌లో నిరుద్యోగిత రేటు 8.30శాతంగా ఉంది. గడచిన 16 నెలలతో పోలిస్తే అత్యధికంగా ఉన్నట్లు తేలింది. భారత ఆర్థికవ్యవస్థపర్యవేక్షణ కేంద్రం (సిఎంఐఇ) ఆదివారం



నిరుద్యోగం వృద్ధి వివరాలను వెల్లడించింది. డిసెంబరులో 10.09శాతానికిపెరిగింది. అంతకుముందు నవంబరునెలలో 8.86శాతంగా ఉంది. ఇక గ్రామీణనిరుద్యోగరేట్ 7.55శాతంనుంచి 7.44శాతానికి తగ్గింది.సిఎంఐఇ ఎండి మహేశ్ వ్యాస్ మాట్లాడుతూ నిరుద్యోగితరేటుపెరిగినా ప్రమాదకరస్థాయిలో లేదని కార్మికులభాగస్వామ్యం కూడా పెరుగుతున్నందున పెద్ద ప్రమాదం లేదన్నారు. డిసెంబరులో కార్మిక భాగస్వామ్యం 40.48శాతంగా ఉంది. 12 నెలల్లో అత్యధికంగా కార్మికులకు ఉపాధి లభించిందని ఆయన అన్నారు. డిసెంబరునెలలో 37.1శాతంగా ఉపాధిగణాంకాలుపెరిగాయి. జనవరి 2022నుంచి చూస్తే అత్యధికంగా డిసెంబరులోనే ఉంది. ద్రవ్యోల్బణ పెరుగుదలను కట్టడిచేయడంవల్ల లక్షలాదిమంది యువతకు ఉపాధి లభించింది. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వానికి ఇపుడు నిరుద్యోగం కట్టడిచేయడమే ప్రధాన సవాల్‌గా ఉంది. 2024లో సార్వత్రిక ఎన్నికలకు వస్తున్నందున నిరుద్యోగం అదుపులో ఉంటే యువత ఓటుబ్యాంకు పటిష్టంగా ఉంటుందని ఎన్‌డిఎ ప్రభుత్వం భావిస్తున్న సంగతి తెలిసిందే.

ఈ నిరుద్యోగం పెరుగుదలపైనే ప్రధాన ప్రతిపక్షం ఐదునెలల పాటు సుదీర్ఘ పాదయాత్రను చేపట్టింది. కన్యాకుమారి నుంచి శ్రీనగర్‌వరకూ చేపట్టిన ఈ భారత్‌జోడో యాత్రలో నిరుద్యోగంకూడా అజెండాలో ఒక అంశంగా ఉంది. ధరలపెరుగుతల, నిరుద్యోగం వృద్ధి వంటివి మోడీప్రభుత్వంలో పెరిగిపోయాయయన్నది కాంగ్రెస్ వాదన. జిడిపి వృద్ధి ఏకైక అంశంపైనే ఉంచిన ఫోకస్‌ను ఇపుడు ఉపాధి కల్పన, యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యాలపెంపు, ఎగుమతుల వృద్ధి వంటివాటిపై దృష్టిసారించాల్సి ఉంది. జులై సెప్టెంబరు త్రైమాసికంలో 7.2శాతానికి పెరిగింది. అదే అంతకుముందు త్రైమాసికంలో 7.6శాతంగా ఉంది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన వివరాల్లోనే నిరుద్యోగం వృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. డిసెంబరులో నిరుద్యోగిత రేటు హర్యానాలో 37.4శాతంగా ఉంది. రాజస్థాన్‌లో 28.5శాతం, ఢిల్లీలో 20.8శాతంగా ఉందని సిఎంఐఇ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి.



# నడ్డాకు అధ్యక్ష పదవీ గండం!
## బిజెపిలో మోడీ చెప్పిందే వేదం

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశ రాజకీయాల్లో కమలం పార్టీ హవా అప్రతిహతంగా కొనసాగుతోంది. 2014లో మొదలైన బిజెపి సునామీ దేశాన్ని చుట్టేస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం, హోంమంత్రి అమిత్ షా చాణక్యంతో కాషాయ సేన విపక్షాలను తునాతునకలు చేస్తూ ముందుకు సాగుతోంది. బిజెపి బండిని జోడెద్దుల లాగా ఈ ఇద్దరు నేతలే తమ భుజస్కంధాలపై పెట్టుకుని లాగుతున్నారు. దేశంలోని ఏ పార్టీకి అందనంత ఎత్తులో బిజెపిని నిలబెట్టగలిగారు. ఈ ఏడాది ఏడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా ఐదు రాష్ట్రాల్లో బిజెపి అధికారాన్ని నిలబెట్టుకుంది. పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా సొంత రాష్ట్రమైన హిమాచల్ ప్రదేశ్‌లో అధికారం పోగొట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది. నడ్డా గ్రూప్ రాజకీయాలే హిమాచల్ కొంప ముంచాయనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో త్వరలోనే నడ్డాను సాగనంపడం ఖాయమనే వార్తలు గుప్పుమంటున్నాయి. గుజరాత్ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 151 సీట్లు గెలిచి నరేంద్ర మోడీ, షా ద్వయం ప్రభంజనాన్ని సృష్టించింది. వరుసగా ఏడోసారి గుజరాత్‌లో బిజెపి సునాయాసంగా తన అభ్యర్థులను గెలిపించుకోగలిగింది. రాష్ట్రపతి అభ్యర్థిగా ఆదిమ గిరిజన వర్గానికి చెందిన ద్రౌపది ముర్మును ఎంపిక చేసి ప్రతిపక్షాలను చెల్లా చెదురు చేయడంలో విజయం సాధించారు. తొలుత ప్రతిపక్ష క్యాంపులో చేరిన జెడిఎస్, జార్ఖండ్ ముక్తి మోర్చా లాంటి పార్టీలు సైతం తిరిగి బిజెపి అభ్యర్థికి మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితి మోడీ కల్పించారు. విపక్షాల మధ్య ఐక్యతను దెబ్బతీయడంలో మోడీ సఫలీకృతులయ్యారు. 60 శాతానికి పైగా ఓటింగ్ సాధించి ద్రౌపది ముర్ము భారత రాష్ట్రపతిగా ఎన్నికైనారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో సైతం బిజెపి అభ్యర్థి జగదీప్ ధంకడ్ సునాయాసంగా గెలుపొందారు. జాట్ సామాజిక వర్గానికి చెందిన జగదీప్ ధంకడ్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసి నరేంద్రమోడీ అందరినీ ఆశ్చర్యపరిచారు.

అయితే దాని వెనుక మోడీ రాజకీయ ఎత్తుగత కనిపించింది. రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదిన్నర పాటు ఢిల్లీని ముట్టడించిన రైతుల్లో అత్యధికులు జాట్ వర్గానికి చెందిన వారే. ఈ నేపథ్యంలో జాట్ రైతులను సంతృప్తిపరిచేందుకు ఆ వర్గానికి చెందిన జగదీప్ ధంకడ్‌ను ఎంపిక చేసి జాట్లను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు. అంతకుముందే పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా ఉన్న జగదీప్ ధంకడ్ తనదైన స్టైల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఇబ్బంది పెడుతూ నరేంద్ర మోడీ దృష్టిలో పడేందుకు ప్రయత్నించారు.

ఆ ప్రయత్నాలన్నీ జగదీప్ ధంకడ్‌కు కలిసి వచ్చాయి. 2022 సంవత్సరం ప్రారంభంలో బిజెపి 17 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఏడాది ముగిసే సరికి ఒక రాష్ట్రం తగ్గినా మరో పెద్ద రాష్ట్రం మహారాష్ట్ర బిజెపి ఆధీనంలోకి వచ్చింది. బీహార్‌లో నితీష్‌కుమార్ బిజెపి కూటమి నుంచి కాంగ్రెస్ కూటమిలోకి జంప్ చేశారు. మహారాష్ట్రలో ఏక్‌నాథ్‌షిండే సహకారంతో ఉద్ధవ్ థాకరే ప్రభుత్వాన్ని కూలగొట్టి బిజెపి ఆ రాష్ట్రాన్ని తన చేతిలోకి తీసుకోగలిగింది. ఒక రాష్ట్రం చేజారినా మరో రాష్ట్రాన్ని దక్కించుకుని 17వ రాష్ట్రాన్ని కాపాడుకుంది. అయితే యేడాది చివరలో హిమాచల్ ప్రదేశ్ చేజారడంతో ప్రస్తుతం 16 రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతోంది. బిజెపిలో నరేంద్ర మోడీ మాటే వేదవాక్కుగా కొనసాగుతోంది. మోడీకున్న ప్రజాదరణను ఎన్నికల్లో ఓట్లుగా మలుచుకునేందుకు అమిత్ షా అత్యంత పదునైన వ్యూహాలు రూపొందిస్తున్నారు. బిజెపి కార్యకర్తల యంత్రాంగం, ఆర్‌ఎస్‌ఎస్ అండతో పార్టీ పకడ్బందీగా ప్రజల్లోకి చొచ్చుకుపోతోంది.



# రూ.49 రూపాయలతో కోటి గెలుచుకున్న బీహార్ వ్యక్తి

**పాట్నా, జనవరి1:** క్రికెట్ ఆధారిత డ్రీమ్ 11 బెట్టింగ్ యాప్‌లో బీహార్ వ్యక్తికి జాక్‌పాట్ తగిలింది. రూ.49తో అతడు రూ.కోటి గెలుచుకున్నాడు. నవాదా జిల్లాలోని పిప్రా గ్రామానికి చెందిన రాజురామ్ స్థానిక వేడుకల్లో డిజెగా పనిచేస్తున్నాడు. గత ఏడాదిన్నరగా డ్రీమ్ 11లో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. తాజాగా ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిపిఎల్ టోర్నీకి సంబంధించి రూ.49తో పందెం కాశాడు. బ్రిస్బేన్ హీట్, సిడ్నీ థండర్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తనకు నచ్చిన ఉత్తమ ఆటగాళ్లతో జట్టును ఎంపిక చేసుకున్నాడు. ఆ జట్టే అగ్రస్థానంలో నిలవడంతో రూ.కోటి గెలుచుకున్నాడు.

పనులు రూ.30 లక్షలు పోగా మిగిలిన రూ.70 లక్షలు అతడి ఖాతాలో జమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న రాజురాం కుటుంబ సభ్యులు సంబరాల్లో మునిగారు.

# కొత్త సంవత్సరంలో సెల్ఫీల రగడ
## భర్తలపై దాడిచేసి భార్యలతో సెల్ఫీలకు ఒత్తిడి

**నోయిడా(యుపి), జనవరి 1:** కొత్తసంవత్సర ప్రారంభ వేడుకల సందర్భంగా ఒక హౌసింగ్‌సొసైటీలో జరిగిన కార్యక్రమంలో సెల్ఫీలకోసం ఎగబడిన యువకులు నివాసితులను ఇబ్బందులకు గురిచేసారు. ఈ సందర్భంగా కాలనీలోని నివాసితుల భార్యలతో సెల్ఫీలు దిగేందుకు కొందరు యువకులు అత్యుత్సాహం చూపించారు. దీన్ని అడ్డుకున్న వారి భర్తలతో ఈయువకులు వాగ్వాదానికి దిగారు. ఒక గ్రూపుగా వచ్చిన వ్యక్తులు కొత్తసంవత్సర వేడుకల్లో గౌర్‌సిటీ ఫస్ట్ అవెన్యూ సొసైటీ ఆవరణలో ఇద్దరు మహిళలతో సెల్ఫీలు తీసుకునేందుకు ఒత్తిడిచేసారు. దీనితో వారి భర్తలు అక్కడకు వచ్చి వారిని వారించారు. అయినా వినకుండా ఈ యువకులు సెల్ఫీలు దిగాలని పట్టుబట్టడంతో వాగ్వాదం పెరిగిపెద్దదయింది. అంతేకాకుండా నిందితుల్లో ఇద్దరు కాలనీలో ఇద్దరు భర్తలపై దాడిచేసి దౌర్జన్యం చేసినట్లు తేలింది. ఈ ఘర్షణలో సెక్యూరిటీ గార్డులు, కొందరు నివాసితులు కూడా గాయపడినట్లు తేలింది. ఈ వ్యక్తులు బలవంతంగా తమ భార్యలతో సెల్ఫీలు దిగేందుకు దౌర్జన్యం చేసారని తనభార్యతోపాటు తన స్నేహితుని భార్యతో కూడి సెల్ఫీలు దిగేందుకు వారిని ఒత్తిడిచేసారని అజిత్‌కుమార్ అనే నివాసితుడు తెలిపాడు. మేం అభ్యంతరం చెప్పడంతో ఇద్దరు వ్యక్తులు తమను కొట్టారని, మరికొందరు వారిని ప్రతిఘటిస్తే వారినిసైతం గాయపరిచారని కుమార్ తెలిపారు. ఈ ఘర్షణలో నలుగురు వ్యక్తులు ఆసుపత్రుల్లోచేరారని కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు నోయిడా పోలీసులు తెలిపారు.

**జెనీవా, జనవరి 1:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ వేధిస్తూనే ఉంది. చిన్నచిన్నదేశాల్లో అయితేప్రజలు ఈ వైరస్‌కు మరింతగా సతమతం అవుతున్నారు. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 66.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.97 లక్షలమంది చనిపోయారు. మరో 40,752 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. రికవరీలు 63.69 కోట్లవరకూ నమోదుకాగా మరో 2.14 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.30 కోట్లమందికి వైరస్ సోకి 19.82 లక్షలమందిచనిపోయారు. మరో 7561 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 23.72 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.83 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.13కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.78 లక్షలమంది చనిపోయారు. మరో 9638 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.70 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.12 లక్షలమంది చనిపోయారు. మరో 12,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.21కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.69 కోట్లమందికి

# 66.50 కోట్లకు పెరిగిన కరోనా కేసులు
## 66.97 లక్షలకు చేరుకున్న మరణాలు

కరోనాసోకి వారిలో 13.42 లక్షలమంది చనిపోయారు. మరో 10,344 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 12.16 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాసోకి 2,58,344 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. వీరుకాకుండామరో 4,44,181 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స అందక సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.36 కోట్లకుపైగా కరోనాబాధితులున్నారు. వారిలో 23,389 మంది చనిపోయారు. రికవరీలు 1.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,65,623 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది.

# నమ్మక్కల్‌లో బాణాసంచా, గ్యాస్ సిలిండర్లుపేలి నలుగురు మృతి

**చెన్నై, జనవరి1:** నామక్కల్ జిల్లా మోగనూరులో వేకువజామున బాణసంచా మోతతో దద్దరిల్లింది. ఓ వ్యాపారి ఇంట్లో నిలువ ఉంచిన టపాసులకు గ్యాస్ సిలిండర్లు పేలుడు తోడు కావడంతో భారీ విస్ఫోటనం జరిగింది. అయిదు ఇళ్లు నేలమట్టం అయ్యాయి. నలుగురి శరీరాలు పూర్తిగా ఛిద్రమయ్యాయి. కొన్ని గంటల పాటుగా శ్రమించి మంటలను అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తెచ్చారు. నామక్కల్ జిల్లా మోగనూరుకు చెందిన తిల్లైకుమార్ (35) బాణసంచా వ్యాపారి. ఆయనకు ఓడపాళయంలో గోడౌన్ కూడా ఉంది. మోగనూరు మెట్టు వీధిలోని నివాసంలో భార్య ప్రియాంక (30), కుమార్తె సజనీ, (4), తల్లి సెల్వి(55)తో తిల్లైకుమార్ నివసిస్తున్నాడు. కొత్త సంవత్సరం సందర్భంగా బాణసంచా వ్యాపారం అధికంగా జరిగే అవకాశం ఉండడంతో శివకాశి నుంచి స్టాక్‌ను ఓ మినీ వ్యాన్‌లో మోగనూరుకు తెప్పించాడు. గోడౌన్‌కు తరలించే ఇంటి వద్ద స్టాక్‌ను ఉంచి నిద్రపోయాడు. తెల్లవవారుఝామున భారీవిస్ఫోటనం తరహాలో శబ్దాలు రావడంతో జనం నిద్ర నుంచి లేచి బయటకు పరుగులు తీశారు. తిల్లైకుమార్ ఇంటి నుంచి మంటలు రాగా అటు వెళ్లేందుకు ఎవరూ సాహసించలేదు. బాణసంచా మోతకు తోడు గ్యాస్ సిలిండర్లు పేలడంతో స్థానికులు కలవరం చెందారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసు ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి పరుగులు తీశారు. విద్యుత్ స్విచ్ బోర్డుల వద్ద టపాకాలయ బాక్సులను ఉంచడంతో విద్యుదాఘాతం ఏర్పడిందని పోలీసులు అన్నారు. రెండు ఇళ్లల్లోనూ సిలిండర్లు పేలడంతో భారీ విస్ఫోటనం జరిగిట్టు తేల్చారు. సమాచారం అందుకున్న మంత్రి మందివేందర్, ఎంపి రాజేష్‌కుమూర్, ఎమ్మెల్యే రామలింగం ఘటనస్థలికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఘటనపై సిఎం స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తలా రూ.2 లక్షలు, గాయపడ్డ వారికి రూ.50వేల ఎక్స్‌గ్రేసియా అందజేశారు. పేలుడు ధాటికి నాలుగు ఇళ్ల నేలమట్టం అయ్యాయి.



# యమునానగర్‌లో మహిళ కిడ్నాప్ విఫలం

**యమునానగర్,(హర్యానా),జనవరి 1:** హర్యానాలోని యమునానగర్‌లో తృటిలో కిడ్నాప్‌నుంచి ఒక మహిళ చాకచక్యంగా తప్పించుకోగలిగింది. ముందురోజు జరిగిన ఈకిడ్నాప్ సంఘటన అక్కడి సిసికెమేరాల్లో రికార్డు అయింది. నలుగురు వ్యక్తులు ఈ మహిళను కిడ్నాప్‌చేసేందుకు యత్నించారు. జిమ్‌లో వ్యాయామంచేసి వచ్చినతర్వాత ఆ మహిళ తన కారులో కూర్చుని ఉంది. ఇదే సమయంలో నలుగురు వ్యక్తులు ఆ కారువద్దకు వచ్చి కారులోప్రవేశించి ఆమెను కిడ్నాప్‌చేసేందుకు యత్నించారు. దీనితో వెంటనే ఆ మహిళ పెద్దగా అరుస్తూ వారిని ప్రతిఘటించి ఎదురుదాడికి దిగడంతో వారు పరారయ్యారు. అయితే ఈ నలుగురిలో ఒక నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. మిగిలిన వారికోసం గాలింపు జరుపుతున్నట్లు డిఎస్‌పి కమల్‌దీప్‌సింగ్ వెల్లడించారు. కిడ్నాపర్ల వ్యూహం ఏమిటన్నది కూడా ప్రస్తుతం అదుపులో ఉన్న నిందితుడినుంచి రాబట్టేందుకు యమునానగర్‌పోలీసులు యత్నిస్తున్నారు.

# బీహార్ డిప్యూటీ మేయర్‌గా పారిశుధ్య కార్మికురాలు



**పాట్నా, జనవరి1:** బీహార్‌లో విడుదలైన రెండో దశ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో చింతాదేవి అనే పారిశుధ్య కార్మికురాలు సత్తా చాటారు. గయ నగరంలో పోటీ చేసిన ఆమె ఘనవిజయం సాధించి ఉపమేయర్‌గా ఎన్నికైనారు. ఈ పదవికి చింతాదేవితో పాటు మరో 10 మంది పోటీ చేయగా ఆమెకు 50,417 ఓట్లు పోలయ్యాయి. తన సమీప అభ్యర్థిపై 16 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఓ పారిశుధ్య కార్మికురాలు ఈ పదవి చేపట్టడం గయ చరిత్రలో ఇదే తొలిసారి. చింతాదేవి గత 40 ఏళ్లుగా మున్సిపల్ కార్పొరేషన్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్నారు. ఎన్నికల్లో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందితో పాటు కార్మికుల యూనియన్, స్థానికుల మద్దతుతో ఆమె విజయం సాధించారు. పలు రాజకీయ పార్టీలు కూడా ఆమెకు మద్దతిచ్చాయి. మరోవైపు నగర పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో సన్నూ కుమారి అనే 21 ఏళ్ల వైద్య విద్యార్థిని అరారియా స్థానం నుంచి చీఫ్ కౌన్సిలర్‌గా గెలుపొందింది. అయిదు సార్లు ఎంపిగా చేసిన సుఖ్‌దేవ్ పాసవాన్ భార్య నీలం దేవిని ఆమె ఓడించింది.

# రూ.1.5 లక్షలకోట్లు జిఎస్‌టి వసూళ్లు

**న్యూఢిల్లీ, జనవరి 1:** ఆర్థికశాఖపరిధిలోని వస్తుసేవల పన్ను వసూళ్లు గత ఏడాది డిసెంబరునెలలో 1.5 లక్షలకోట్లుగా ఉన్నాయి. ఆఏడాది నవంబరునెల వసూళ్లతోపోలిస్తే 2.5శాతం ఎక్కువ వసూళ్లు వచ్చాయి. అలాగే 2021 డిసెంబరునెల వసూళ్లతోపోలిస్తే 15శాతం ఎక్కువ జిఎస్‌టి వసూళ్లు ఉన్నట్లు కేంద్రంప్రకటించింది. దిగుమతులద్వారా వచ్చిన ఆదాయం ఎనిమిదిశాతం ఎక్కువ ఉంది. దేశీయ లావాదేవీల్లో 18శాతం ఎక్కువ ఉన్నట్లు తేలింది. వరుసగా పదోనెలలో కూడా జిఎస్‌టి రాబడులు 1.4 లక్షలకోట్లకు ఎక్కువ వచ్చినట్లయింది. డిసెంబరు నెలలో 1,49,507 కోట్లరూపాయలు వసూలు చేసినట్లు ఆర్థికశాఖప్రకటించింది.సిజిఎస్‌టి 26,711 కోట్లు, ఎస్‌జిఎస్‌టి 33,357కోట్లు, ఐజిఎస్‌టి 78,434 కోట్లు వసూలయ్యాయి. వస్తువుల దిగుమతులద్వారా ఈ మొత్తంలో 40,263 కోట్ల రాబడులున్నాయి. ఇక పరిహారం రూపేణా సెస్ విధించి 11,005 కోట్లు వసూలుచేసారు. ఈ సెస్‌లో దిగుమతుల వాటా కూడా 850 కోట్లు ఉంది. అయితే రాష్ట్రాలకు చేయాల్సిన సెటిల్‌మెంట్లలో సిజిఎస్‌టిపరంగా 36,669 కోట్లు, ఎస్‌జిఎస్‌టిపరంగా 31,094 కోట్లు కేటాయించింది. ఐజిఎస్‌టినుంచి ప్రతినెలా జరిగే సెటిల్‌మెంట్‌పరంగా ఈమొత్తం జమచేసారు.




# అణ్వస్త్రాలను గణనీయంగా పెంచాలని అధికారులకు ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ ఆదేశం

**సియోల్, జనవరి 1:** నూతన సంవత్సరం సందర్భంగా అధికార పార్టీ సమావేశంలో మాట్లాడిన కిమ్‌జాంగ్ ఉన్..అణ్వస్త్రాల తయారీని గణనీయంగా పెంచుతామని ప్రతిజ్ఞ చేశారు. మరింత శక్తిమంతమైన ఖండాంతర క్షిపణులను తయారు చేస్తామని ప్రకటించారు. అమెరికాసహా తమ శత్రు దేశాలను ఎదుర్కొనేందుకు సైనిక శక్తిని మరింత బలోపేతం చేస్తామన్నారు. దేశ సార్వభౌమత్వం, భద్రతను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. వ్యూహాత్మక అణ్వస్త్రాల తయారీని గణనీయంగా పెంచాల్సిన పరిస్థితులను సృష్టిస్తున్నారని పరోక్షంగా అమెరికా, దక్షిణకొరియాలను విమర్శించారు. వేగవంతమైన ప్రతీకార దాడి చేయగల కొత్తరకం ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆ దేశ అధికార మీడియా కెసిఎన్ఎ పేర్కొంది. అలాగే తొలి గూఢచార ఉపగ్రహాన్ని త్వరలో ప్రయోగించాలని యోచిస్తున్నట్లు కిమ్ తెలిపారు. శనివారం



ఉత్తరకొరియా మూడు స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను తన తూర్పు జలాల్లోకి ప్రయోగించింది. ఉత్తర ప్రాంతంపై అంతరిక్షం నుంచి నిఘాను పెంచుకునేందుకు దక్షిణ కొరియా ఘన ఇంధన రాకెట్‌ను ప్రయోగించిన మరుసటిరోజే ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. క్షిపణి ప్రయోగాలను దక్షిణకొరియాతోపాటు అమెరికా ఇండో పసిఫిక్ కమాండ్ తీవ్రంగా ఖండించాయి. ఉత్తర కొరియా తీవ్రమైన కవ్వింపు చర్యలకు దిగుతోందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ కిమ్ స్యూంగ్ క్యుమ్ విమర్శించారు. అమెరికాతో కలిసి ఉత్తరకొరియా చర్యలను ఎప్పటికపుడు గమనిస్తున్నామని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దక్షిణకొరియాతోపాటు జపాన్‌ను కాపాడుకునేందుకు అమెరికా కట్టుబడి ఉందని అమెరికా ఇండో పసిఫిక్ కమాండ్ తెలిపింది.

# పాక్‌లోని వాయవ్య ప్రాంతంలో ఉగ్రదాడి
## కాల్పుల్లో సైనికుడు సహా నలుగురు మిలిటెంట్లు హతం

**ఇస్లామాబాద్, జనవరి 1:** పాకిస్థాన్‌లోని వాయువ్య ప్రాంతంలో ఆ దేశ సైన్యం సైనిక చర్య చేపట్టగా మిలిటెంట్లు కూడా కాల్పులకు తెగబడ్డారు. దాంతో ఓ సైనికుడు సహా నలుగురు ఉగ్రవాదులు మృతి చెందారని ఆదివారం పాక్ ఆర్మీ మీడియా విభాగం తెలిపింది. వాయువ్య ప్రాంతంలోని ఉగ్రవాద వ్యతిరేక కేంద్రం వద్ద పాకిస్థాని తాలిబన్ ఖైదీలు అక్కడి గార్డులపై దాడికి దిగి వారి వద్ద ఉన్న ఆయుధాలను లాగేసుకుని, వారిని బందీలుగా చేసుకున్న వారం తర్వాత పాక్ సైన్యం సైనికచర్యకు దిగింది. గత దశాబ్దంన్నర కాలంలో దేశంలోకి పాకిస్థాని తాలిబన్లు చొరబడి ఇస్లామిక్ చట్టాన్ని కఠినంగా అమలుచేయాలని పోరాడుతున్నది. అలాగే దేశంలో గతంలో గిరిజన ప్రాంతాల్లో పాకిస్థాన్ సైనిక బలగాలను తగ్గించాలని, ప్రభుత్వ అదుపులో ఉన్న తమ సహచరులను విడిపించుకోవడానికి వారు పోరాటం చేసున్నారు. అయితే పాకిస్థానీ తాలిబాన్ల నుంచి శనివారం అర్ధరాత్రి దాటాక నలుగురు ఉగ్రవాదులు మృత్యువాత పడిన వెంటనే తెలియరాలేదు. భద్రతా దళాలపై, పౌరులపై దాడికి పాల్పడిన విషయంలో ఉగ్రవాదులకు సంబంధం ఉందని భావించిన వారిని లక్ష్యంగా చేసుకుని ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వాలోని బన్ను ప్రాంతంలో జానీ ఖేల్ వద్ద సైనిక చర్య చేపట్టినట్లు పాక్ ఆర్మీ తెలిపింది. సైనికులు, మిలిటెంట్ల మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు జరిగిన తర్వాత నలుగురు ఉగ్రవాదుల మృతదేహాల వద్ద ఉన్న ఆయుధాలను, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాదుల ప్రాంతంలో సైనికచర్యను బన్ను సైనిక నియంత్రణ కేంద్రం ధృవీకరించినా మిగతా వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది. ఉగ్రవాద వ్యతిరేక కేంద్రం వద్ద గత నెలలో అదుపులోకి తీసుకున్న బంధీలున్న ప్రాంతం జానీ ఖేల్‌కు సమీపంలోనే ఉంటుంది. శనివారం బాగా పొద్దుపోయిన తర్వాత ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రాంతంలోని లక్కీ మార్వట్‌లో పోలీసు చెక్‌పాయింట్ వద్ద ఉగ్రవాదులు దాడికి పాల్పడి ఓ అధికారిని చంపేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 265, మృతులు ముగ్గురు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,78,649

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 265కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,78,649కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,45,238మంది కోలుకోగా 2706 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,705కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,663కి చేరగా,79,88,082మంది వరకు కోలుకున్నారు.



# రైల్వేబోర్డు ఛైర్మన్‌గా అనిల్‌కుమార్ లహోటి

**న్యూఢిల్లీ, జనవరి 1:** రైల్వేబోర్డు కొత్త ఛైర్మన్ సిఇఒగా అనిల్‌కుమార్ లహోటి బాధ్యతలు స్వీకరించారు. కేబినెట్ నియామకాల కమిటీ లహోటి ఎంపికను ఆమోదించి ఉత్తర్వులు జారీచేసింది.రైల్వే ఇంజనీరింగ్ సర్వీసు 1984 బ్యాచ్ అధికారి అయిన లహోటి రైల్వే మేనేజ్‌మెంట్ సేవల్లో ఎంపానల్ అయిన సీనియర్ అధికారి. మాధవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నుంచి సివిలింజినీరింగ్‌లో పట్టభద్రుడేకాకుండా గోల్డ్‌మెడల్‌సాధించారు. అలాగే ఎంఎస్‌లో స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌కూడా పూర్తిచేసారు.

# బొకేలకు బదులుగా పెన్నులు, పుస్తకాలు

## తన పిలుపునకు స్పందించిన వారికి మంత్రి సబిత ధన్యవాదాలు



**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో తనను కలవడానికి వచ్చే వారు బొకేలు, శాలువాలకు బదులుగా నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ ఇవ్వాలని సూచించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునకు స్పందించిన నాయకులు ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా మంత్రిని కలిసి నోట్‌బుక్స్‌ను అందించారు. తన పిలుపు మేరకు తనను కలవడానికి వచ్చిన వారు నోట్‌బుక్స్ ఇచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తనను కలవడానికి వచ్చిన వారు తీసుకొచ్చిన నోట్‌బుక్స్ పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఇకపై కూడా ప్రతి ఒక్కరూ ఇదే విధానాన్ని పాటించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు, అంగన్‌వాడీ పిల్లలకు అవసరమయ్యే వాటిని ఇవ్వటం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని .. తనతనోపాటు ఎవరి కలిసిన ఇదేవిధంగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. తనకు అందించిన నోట్‌బుక్స్‌ను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తామని మంత్రి తెలిపారు.

# కొత్త సంవత్సరం వేళ భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

## కుటుంబసమేతంగా వెళ్లి మొక్కులు తీర్చుకున్న నేతలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 1:** కొత్త సంవత్సరం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు దేవాలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచే పోటెత్తారు. భక్తుల రద్దీతో ఆయా ఆలయాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కొత్త ఏడాదిలో మంచి జరగాలని కోరుకుంటూ ప్రజలు,నేతలు కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లి తమ మొక్కులు తీర్చుకున్నారు. హైదరాబాద్ పాతబస్తీ చార్మినార్ వద్ద శ్రీభాగ్యలక్ష్మీ అమ్మవారిని గవర్నర్ తమిళిసై దర్శించుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్‌లోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఆదర్శ్‌నగర్‌లోని బిర్లా మందిర్‌కు భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. పంజాగుట్టలోని సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు భక్తులతో కలిసి కేక్ కట్ చేశారు. మాసబ్‌ట్యాంక్ వద్ద పోలీస్ ఆఫీసర్స్ మెస్‌లో నిర్వహించిన వేడుకలకు డిజిపి అంజనీకుమార్ హాజరయ్యారు. గుడిమల్కాపూర్‌లోని వీరభద్ర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరభద్ర స్వామి ఆలయం వద్ద దివ్యాంగులకు వీల్‌చైర్స్,బెడ్‌షీట్స్, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, వృద్ధులకు కర్రలు అందజేశారు.

### ఉదయం నుంచే పోటెత్తిన భక్తులు

యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుంచే పోటెత్తారు. స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లలో బారులు తీరారు. భక్తుల రద్దీతో కొండపైన బస్ బే, కల్యాణ కట్ట, పుష్కరిణి,ఆలయ ఘాట్‌రోడ్ పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

### ఘనంగా తెప్పోత్సవం

భద్రాద్రి రామయ్య సన్నిధిలో భక్తుల రద్దీ పెరిగింది. నూతన సంవత్సరంతో పాటు.... ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం గోదావరి నదిలో తెప్పోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఒరుగల్లు వాసులు ఇలవేల్పు దైవం శ్రీ భద్రకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. కుటుంబ సమేతంగా వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరం సందర్భంగా పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. వికారాబాద్ జిల్లా అనంతగిరి పద్మస్వామి ఆలయానికి ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. అనంతగిరి అటవీ ప్రాంత పరిసరాలన్నీ భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్‌లో శ్రీరాధా గోవర్ధనదారి ఇస్కాన్ ఆలయంలో ధనుర్మాస వేడుకలు వైభవంగా జరిగాయి. హనుమకొండలోని పలు ప్రాంతాల్లో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మహిళలు వేసిన రంగ వల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. వేకువ జాము నుంచే అందమైన ముగ్గులు వేయడంలో మునిగిపోయారు. పరకాల పట్టణానికి చెందిన ఎల్లంకి శోభారాణి స్నేహితులతో కలిసి చరిత్రను వివరించే విధంగా వేసిన ముగ్గురు కనువిందు చేశాయి.

# యుపి కేంద్రంగా నిరుద్యోగులకు వల ఉపాధికల్పనపేరిట కోట్లు కొల్లగొట్టిన టెక్కీలు

## ఐదురాష్ట్రాల్లో 50వేలమందిని బురిడీకొట్టిన ఆలిఘర్‌సంస్థ

**భువనేశ్వర్,జనవరి 1:** ఉత్తరప్రదేశ్ కేంద్రంగా నిరుద్యోగులకు వలవేసి ఉద్యోగాలిప్పిస్తామని ప్రకటనలిస్తూ వారినుంచి కోట్లాదిరూపాయలు కొల్లగొట్టిన విద్యారంగ మోసాన్ని ఒడిశా ఆర్థికనేరాల విభాగం పోలీసులు కట్టడిచేసారు. సుమారు 50వేలమందికిపైగా నిరుద్యోగులు వీరి మాయలోపడి సొమ్ములుపోగొట్టుకున్నారు. వీరి మాయలో ఐదురాష్ట్రాల అభ్యర్థులుపడిపోయారు. గుజరాత్; కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు వేలాదిగా వీరిమాయలోపడి సొమ్ములు పొగొట్టుకున్నట్లు ఆర్థికనేరాలవిభాగం ఐజి జైనారాయణ్ పంకజ్ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆలీఘర్ కేంద్రంగా ఈ కుంభకోణం నడిచింది. ప్రాథమికంగా జాఫర్ అహ్మద్ (25) అనే యువకుడిని పోలీసులు అరెస్టుచేసారు. యుపిలోని ఆలిఘర్ పట్టణంలోని సివిల్‌లైన్స్‌లో ఈ యువకుడు ఉంటున్నాడు. బిటెక్ చదివిన జాఫర్ ఈ కుంభకోణంలో మాస్టర్‌మైండ్‌గా నిలిచాడు. ఆలిఘర్‌లోని స్థానిక కోర్టులో ఆతడిని అరెస్టుచేసి ట్రాన్సిట్‌రిమాండ్ తీసుకున్నట్లు ఐజి తెలిపారు. భువనేశ్వర్‌కు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. యుపిలోని ఆలిఘర్‌పోలీసులు ఇచ్చిన సహకారం మరువలేనిదని ఆయన ఈసందర్భంగా తెలిపారు. కోట్లాదిరూపాయలే ఈ కుంభకోణంలో మోసగాళ్లు రాబట్టినట్లు తేలింది. అత్యధికంగా టెక్నాలజీ సామర్థ్యం ఉన్న ఇంజనీర్లు యుపినుంచి ఈ కుంభకోణం నడిపారు. అందులోనూ వెబ్‌సైట్ డెవలపర్లలో నిపుణులైనవారు నడిపించినట్లు తేలింది. వీరికి 50 మంది కాల్‌సెంటర్ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఈ ఉద్యోగకలు నెలకు 15 వేల రూపాయలు చెల్లించారని, జమాల్‌పూర్, ఆలిఘర్‌ప్రాంతాలనుంచే వీరిని నియమించారు. అంతేకాకుండా వెయ్యికిపైగా నకిలీసిమ్‌కార్డులు, 530 హ్యాండ్‌సెట్లు, మొబైల్‌ఫోన్లను ఈ కుంభకోణానికి వినియోగించినట్లు ఒడిశా ఐజి తెలిపారు. వీరు అత్యంత తెలివైన వారుకావడంతోపోలీసుల ప్రతి కదలికను కూడా పసిగట్టేవారని ఆయన అన్నారు. వాట్సాప్ వాయిస్‌కాల్స్‌ను ఫేక్‌సిమ్‌కార్డులు వినియోగించి చేసేవారు. కాలర్ గుర్తింపు అవకాశం లేకుండా వారి సిమ్ నెంబర్లను కేవలం స్కీంపేరుతో నమోదుచేసేవారు. ఎవరైనా ట్రూకాలర్‌లో చెక్‌చేస్తే ఆస్కీమ్‌పేరు మాత్రమే వస్తుంది. అంతేకాకుండా వారి పర్సనల్ మొబైల్స్‌ను ఎట్టిపరిస్థితుల్లోను వినియోగించేవారుకాదు. సుమారు 100కుపైగా బ్యాంకు ఖాతాలను నిర్వహించారు. జనసేవా కేంద్రాలనుంచి క్యూఆర్‌కోడ్‌సాయంతో వాటిని విత్‌డ్రాచేసుకునేవారు. ప్రభుత్వ వెబ్‌సైట్‌ను తలపించే తరహాలోనే వెబ్‌సైట్‌ను అభివృద్ధిచేసి ప్రభుత్వ ఉపాధి ప్రకటనలు ఇచ్చినట్లుగా ప్రకటనలు జారీచేసారు. ప్రత్యేకించి ఆరోగ్యశాఖ, నైపుణ్యాభివృద్ధి విభాగాలే లక్ష్యంగా ఈప్రకటనలు ఉండేవి. ప్రధానమంత్రి స్కీమ్స్ పేరిట నిరుద్యోగులను భారీగా వలవేసి వారినుంచి సొమ్ములు గుంజారు. అంతేకాకుండా స్థానిక దినపత్రికల్లో కూడా వీరు బోగస్ గుర్తింపు పత్రాలు సాయంతో ఉద్యోగప్రకటనలు జారీచేసేవారు. కేవలం వాట్సాప్‌కాల్ లేదా ఇతర గుర్తించలేని వ్యవస్థలను వినియోగించి బ్యాంకు ఖాతాలు ఏర్పాటుచేసుకుని సొమ్ములు కేవలం క్యూఆర్‌కోడ్‌సాయంతోమాత్రమే విత్‌డ్రాచేసేవారు. అభ్యర్థులనుంచి రిజిస్ట్రేషన్‌కోసం, ఇంటర్వ్యూలు, శిక్షణ ఇతరత్రా పేరిట మూడువేలనుంచి 50 వేలరూపాయలవరకూ వసూలుచేసేవారు. రిజిస్టరుచేసుకున్నవారు, ఉద్యోగార్థులను మాత్రమే వారిని ఎంపికచేసుకునేవారు. మరింతగా నమ్మకం కలిగించేందుకుగాను వారుకేవలం తమ అధికారిక వెబ్‌సైట్‌నుంచే సంప్రదింపులుచేయాలని ఉద్యోగార్థులను ఒత్తిడిచేసేవారని ఒడిశా ఆర్థికనేరాలవిభాగం ఐజి వివరించారు.

# నుమాయిష్‌తో హైదరాబాద్‌కు ఎంతో గుర్తింపు

- మంత్రులతో కలిసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (గోషామహల్), జనవరి 1, ప్రభాతవార్త:** ప్రతియేటా ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వహించే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన ద్వారా దేశంలోనే హైదరాబాద్ నగరానికి ఎంతో గుర్తింపు వస్తుందని ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, సొసైటీ అధ్యక్షుడు టి.హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన 82వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను మంత్రులు మహమూద్‌అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సొసైటీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజల్వనచేసి ఎగ్జిబిషన్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతియేటా కలిసికట్టుగా అఖిల భారత ప్రదర్శన చేయడం పట్ల వారిని ప్రత్యేక అభినందించారు. ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా నుమాయిస్ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేడు భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న ఉత్పత్తులను అమ్మకాలు చేయడం ద్వారా సొసైటీకి, హైదరాబాద్ నగరానికే గర్వకారణమన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఎంతోమంది వ్యాపారులు ఇక్కడి వస్తారన్నారు. 30వేల మంది విద్యార్థినులకు ఈ సొసైటీ ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. 45 రోజులపాటు ఉపాధి లభిస్తుందన్నారు. నుమాయిష్‌తో వచ్చే ఆదాయంతో పాఠశాల, కళాశాల విద్యాసంస్థలను నడవడం గొప్ప విషయమన్నారు. 10 వేల మంది సొసైటీ ద్వారా ఉపాధి పొందుతున్నట్లు వివరించారు. కరోనాను దృష్టిలో పెట్టుకుని హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

హోం శాఖ మంత్రి మహముద్‌అలీ మాట్లాడుతూ ప్రతియేటా జనవరిలో జరిగే ఎగ్జిబిషన్ ద్వారా అన్ని కులాలు, మతాలకు చెందిన బడా వ్యాపారులను, చిరు వ్యాపారుల వరకు ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. ఆర్‌టిసి కూడా ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. 45 రోజులపాటు ఎంతోమందికి ఉపాధి లభిస్తుందన్నారు.

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ స్థలం విషయంలో ప్రత్యేక చొరవ చూపినట్లు తెలిపారు.

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ నుమాయిష్ అంటే చిన్నప్పటి నుంచి ఎంతో అనుభూతి కలుగుతుందన్నారు. 45రోజులపాటు జరిగే ఎగ్జిబిషన్‌లో రకరకాల వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి సాయినాథ్ దివాకర్‌శాస్త్రి, ఉపాధ్యక్షులు అశ్విన్‌మార్గం, వనం సురేందర్, బి.పాపయ్య చక్రవర్తి, అశ్వాక్‌హైదర్, డాక్టర్ ఎస్. రాజేందర్, బి.ప్రబాశంకర్,ఎన్.రాజేశ్వర్,హరినాథ్‌రెడ్డి, ధీరజ్‌కుమార్‌జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు. కాగా చుక్‌బుక్ రైల్‌లో మంత్రులు, సొసైటీ ప్రతినిధులు ఎగ్జి బిషన్‌ను చుట్టిముట్టి వచ్చారు. మొదటిరోజు కావడంతో ఎగ్జిబిషన్ సందర్శకులతో కీటకీటలాడింది.



82వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు తదితరులు

# వాణిజ్య సిలిండర్ల ధరలు రూ.25 పెంపు

## తక్షణమే ధరల పెంపు అమల్లోకి

**న్యూఢిల్లీ, జనవరి 1:** ప్రభుత్వరంగంలోని ఆయిల్ మార్కెటింగ్‌కంపెనీలు ఆదివారం వాణిజ్య సిలిండర్లధరలను రూ.25 పెంచాయి. తక్షణమే ఈ పెంపు అమలులోకి వస్తుందని ప్రకటించాయి. కొత్తసంవత్సరం కానుకగా వాణిజ్యసంస్థలకు గ్యాస్ కంపెనీలు ఝలక్ ఇచ్చాయి. ఈపెంపుతో 19 కిలోల వాణిజ్యసిలిండర్‌ధర ఢిల్లీలో 1769 రూపాయలు, ముంబయిలో 1721 రూపాయలు, కోల్‌కత్తాలో 1870 రూపాయలు, చెన్నైలో 1971 రూపాయలుగా ఉంది. వంటగ్యాస్ సిలిండర్లపరంగా ధరల్లో ఎలాంటి మార్పులులేవని ప్రకటించాయి. ఆయిల్‌మార్కెటింగ్‌కంపెనీలు దేశీయంగా వంటగ్యాస్ సిలిండర్లధరలను చివరిసారిగా 2022 జులైలో పెంచాయి. గత ఏడాది నాలుగుసార్లు ధరలను పెంచాయి. మొదటిసారిగా కొత్తసంవత్సరంలో ఆదివారం పెంచాయి. గత ఏడాది మార్చిలో 50 రూపాయలు, తదనంతరం మరో 50 రూపాయలు, మేనెలలో 3.50 రూపాయలు పెంచాయి. చివరిగా గత ఏడాదిజులైలో 50 రూపాయలు పెంచాయి. దీనితో ఇపుడు వంటగ్యాస్ 14 కిలోల సిండర్ 1100 రూపాయలు దాటేసింది. అలాగే సబ్సిడీరూపంలో ప్రభుత్వం ఖాతాలకు జమచేసే మొత్తంకూడా రానురాను చిన్నబోతోంది. దశలవారీగా మొత్తం రాయితీలు సబ్సిడీలు ఎత్తివేసేదిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు ఈధరల పెంపు స్పష్టంచేస్తోంది.



# తెలంగాణ గవర్నర్ ప్రజాదర్బార్‌కు అధికారులు డుమ్మా!

## రాజ్‌భవన్‌లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి1:** రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆదివారంనాడు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో గవర్నర్ కేక్ కట్ చేసి తెలంగాణ సమాజాన్ని ఉద్దేశించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 సంవత్సరం అందరికీ సంతోషాన్ని ఇవ్వాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సకల సౌకర్యాలు కలగాలని గవర్నర్ ఆకాంక్షించారు. గతేడాది కరోనా అనేక రకాల ఏదు అనుభవాలను మిగిల్చిందని అన్నారు. ఈ కరోనా వల్ల చైనా సురక్షితంగా లేదని... కానీ మనం మాత్రం చాలా సురక్షితంగా ఉన్నామన్నారు. కరోనా కాలంలోనూ అందరం సంతోషంగా ఉన్నామంటే అది కేవలం మనం తీసుకున్న జాగ్రత్తలు వల్లేనని గుర్తు చేశారు. మన దేశం ఉపాధి,ఆర్థిక రంగంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో 81 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తుందని గవర్నర్ తెలిపారు. ఆకలితో ఎవ్వరూ ఇబ్బంది పడొద్దన్నారు. కేవలం వ్యాక్సినేషన్ మెడిసిన్స్ ద్వారానే 45 లక్షల మందిని కోవిడ్ కాలంలో బ్రతికించుకున్నామని మెడికల్ మ్యాగ్జిన్ ప్రకటించిందని చెప్పారు. కరోనాపై కేంద్ర ప్రభుత్వ చొరవలను ఐక్య రాజ్య సమితి కూడా ప్రశంసించిందని గవర్నర్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకున్న అనేక రకాల చర్యల వల్లే కరోనా పూర్తిగా అదుపులోకి వచ్చిందని గవర్నర్ వివరించారు. రాష్ట్రంలో కేంద్ర సహకారం వల్లే కరోనా తగ్గుముఖం పట్టిందని గవర్నర్ తమిళిసై తెలిపారు. కేంద్రం సకాలంలో టీకాలు ఇవ్వడం వల్లే కరోనా కట్టడి అయిందని పేర్కొన్నారు. కరోనా కట్టడిలో టిఎస్ సర్కార్ చేసిన అంశాలను గవర్నర్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు ప్రజలు పాల్గొన్నారు. కాగా, నూతన సంవత్సర వేడుకలకు మంత్రులు, ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎవ్వరూ హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాజ్‌భవన్,ప్రగతి భవన్ మధ్య దూరం మరింత పెరుగుతోంది. రాజ్‌భవన్‌లో ప్రజా దర్బార్‌కు అధికారులు డుమ్మా కొట్టారు. న్యూఇయర్ వేళ రాజ్‌భవన్‌లో మంత్రులు,ఎమ్మెల్యేలు కనిపించలేదు.

# సెమీఫైనల్స్‌కు పార్టీలు రెడీ! కొత్త యేడాదిలో ఎనిమిది అసెంబ్లీలకు పోలింగ్

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశంలో ఈ ఏడాదిజరిగే తొమ్మిదిరాష్ట్రాల ఎన్నికలు రానున్న సార్వత్రిక ఎన్నికలకు సెమిఫైనల్స్‌అని చెప్పుకోవచ్చు. ఈ ఎన్నికలతో దేశంలో రాజకీయ పరిణామాలు కూడా శరవేగంగా మారిపోతాయని స్పష్టం అవుతోంది. ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ ఇప్పటికే భారత్‌జోడో యాత్రతో తన కేడర్‌ను ఉత్తేజపరుస్తోంది. జనాకర్షణలో కీలకంగా మారింది. పలువురు సెలబ్రిటీలు, ప్రముఖులుసైతం రాహుల్ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రకు సంఘీభావం ప్రకటిస్తున్నారు. అదేవిధంగా బిజెపి కూడా ఇపుడు అభివృద్ధి అజెండాతో ముందుకుపోతోంది. ప్రతిష్టాత్మకమైన జి20 దేశాల కూటమి సదస్సును భారత్‌లో నిర్వహిస్తున్న విధానంపైనా విస్తృత ప్రచారంచేస్తూ పలుదేశాలను ఆకర్షించి పెట్టుబడులపరంగా మరింత ముందుకు పోవచ్చున్న అంచనాతో ఉంది. అదే కీలకప్రచారంతో ఉపాధికల్పన, నిరుద్యోగం కట్టడి, ధరల అదుపు వంటి అంశాలపై పనిచేస్తోంది. ఇక ఈ కొత్త ఏడాదిలో దక్షిణాదిన కీలకమైన కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్,ఛత్తీస్‌ఘర్, తెలంగాణ రాష్ట్రాలు ఈ ఏడాది ఎన్నికలకు వస్తున్నాయి. వీటితోపాటే ఈశాన్యంలోని నాగాలాండ్, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు కూడా అసెంబ్లీ ఎన్నికలకు వస్తున్నాయి. ఈ రాష్ట్రాలకు ఫిబ్రవరి మార్చినెలల్లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. మార్చినెలలోని వేరువేరు తేదీల్లో ఈ ఈ అసెంబ్లీల కాలపరిమితి ముగుస్తోంది. త్రిపురలో బిజెపి ప్రభుత్వం, నాగాలాండ్‌లో నేషనల్ డెమొక్రాటిక్ ప్రొగ్రెసివ్‌పార్టీ అధికారంలో ఉంది. అలాగే మేఘాలయలో జాతీయ పార్టీగా నేషనల్ పీపుల్స్ పార్టీ ఏకైక జాతీయ పార్టీగా గుర్తింపుపొందింది. మేఘాలయలో ప్రస్తుతం అధికారంలో ఉంది. ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన సమాచారం మేరకు ఈ మూడు రాష్ట్రాల ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తారు.

ఆ తర్వాత కర్ణాటకలో ఎన్నికలు జరుగుతాయి. 224 మంది సభ్యుల కర్ణాటక అసెంబ్లీ కాలపరిమితి మేనెల 24 తేదీతో ముగుస్తుంది. బిజెపి పాలిత రాష్ట్రంలో కొత్త అసెంబ్లీ ఏప్రిల్ చివరిలో లేదా మే తొలివారంలో ఏర్పాటు కావాల్సి ఉంటుంది. 2023 సంవత్సరంలో వరుసవెంబడి అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాల్సి వస్తోంది. మిజోరమ్, ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితులు ఈ ఏడాది డిసెంబరు, 2024 జనవరిల్లో ముగుస్తోంది.

# అంగరంగ వైభవంగా రామయ్య తెప్పోత్సవం

## గౌతమీనదిలో హంసవాహనంపై స్వామివారి విహారం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం నందు శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం గౌతమీనదిలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోదావరి నది వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించిన హంస వాహనంపైకి ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి శాస్త్రయుక్తంగా నదిలో స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేదపండితులు వేదమంత్రోచ్ఛరణాల నడుమ బాణసంచా, మేళతాళాల నడుమ మూడు పర్యాయాలు నదిలో విహరింపజేశారు. తొలుత ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఆలయం నుండి వేలాదిమంది భక్తులతో మేళతాళాలతో, కోలాట నృత్యాలతో, డప్పు వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛ రణాలు, జైశ్రీరాం జైజై శ్రీరాం నామజపాల నడుమ పల్లకీపై ఊరేగింపుగా సమీప గౌతమీ నది తీరాన ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులతో అలంకరించిన హంసవాహనం వద్దకు తోడ్కొని వెళ్లారు. గోదావరి వద్ద పూజా కార్యక్రమాల అనంతరం శ్రీసీతారామచంద్ర స్వామి వారిని హంసవాహనంపై కూర్చోబెట్టారు. ఈ తెప్పోత్సవాన్ని సమర్ధవంతంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులకు భద్రతచర్యలు పటిష్టంగా చేపట్టాలని హంస వాహనంలోకి అనుమతి పొందిన అర్చకులను, అధికారులను, వివిపీలను మాత్రమే అనుమతించాలని ఆదేశించారు. భక్తులను గోదావరి నదిలోకి అనుమతించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా నిపుణులైన గజ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్లను అందుబాటులో ఉంచారు.

తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రదేశాలలో పారిశుధ్య కార్యక్రమాలకు 400ల మంది కార్మికులను కేటాయించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ రోహిత్‌రాజ్, ఆర్‌డీవో రత్నకళ్యాణి, దేవస్థానం ఇఒ బి.శివాజీ, తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, ఎఇఒ శ్రావణ్‌కుమార్, జిల్లా అధికారులు పర్యవేక్షించారు. కట్టుదిట్టమైన పోలీసు పర్యవేక్షణలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేలాదిమంది భక్తులు తిలకించి తరించారు. భక్తుల జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అనే నినాదాలతో గోదావరి నదీతీరం మారుమోగింది.



తెప్ప వద్ద పూజలు నిర్వహిస్తున్న అర్చకస్వాములు

### నేడు ఉత్తరద్వార దర్శనం

శ్రీసీతారామచంద్రస్వామి వారి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా 11వరోజు అయిన సోమవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి 6 గంటల వరకు ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. స్వామివారి ఆలయం ఉత్తరద్వారం వైకుంఠ ఏకాదశి నాడు మాత్రమే తెరువబడుతుంది. ఇట్టి దర్శనాన్ని స్వర్గద్వార ఏకాదశి అని పిలుస్తారు. ఈ సమయంలో దర్శనం చేసుకున్న భక్తులకు స్వవైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే ముక్కోటి దేవతలను దర్శించుకున్నట్లేనని భక్తుల ప్రగాఢ నమ్మకం.

ఇట్టి ముక్కోటి ద్వారదర్శనం కొరకు అధికారులు సుమారు 500ల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత నడుమ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనభాగ్యం కలిగేవిధంగా సకల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఇప్పటికే ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకోవడానికి ఆన్‌లైన్ల ద్వారాను, దేవస్థానం ప్రత్యేక కౌంటర్‌లలోను, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలోను టిక్కెట్ల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం కొరకు వచ్చే భక్తుల కొరకు ప్రధాన కూడళ్లలో ప్రత్యేక మంచినీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రాలను, ప్రసాదవిక్రయ కేంద్రాలను, సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. సుమారు 50వేల మంది జనాభా వైకుంఠ ఉత్తరద్వార దర్శనానికి రానున్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్..

# యేడాదిలో 1,040 మంది మృతి

**న్యూఢిల్లీ, జనవరి 1:** డ్రైవింగ్ చేస్తున్న సమయంలో ఫోన్‌ను వాడటం వల్ల 2021లో 1997 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో మొత్తం 1040మంది మరణిం చారు. రోడ్ యాక్సిడెంట్స్ ఇన్ ఇండియా..2021 పేరుతో కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ ఆదివారం నివే దిక విడుదల చేసింది. 2021 లో సిగ్నల్ వద్ద రెడ్‌లైట్‌ను ధిక్కరించి డ్రైవిం గ్ చేసిన ఘటనల్లో 555 రోడ్డు ప్రమాదాలు జరిగాయని నివేదిక పేర్కొంది. ఈ ఘటనల్లో 222 మంది మృతి చెందారు. అలాగే రోడ్లపై గుంతల కారణంగా 3625 ప్రమాదాలు జరిగి, 1484మంది చనిపోయారు.



ఇలా అనేక కారణాల వల్ల ఏటా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని నివేదిక పేర్కొంది. వీటి నివారణకు కేంద్ర రోడ్డు రవాణాశాఖ ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ కేర్ అనే పలు దశల ప్రణాళికలు రూపొందించామని తెలిపింది. 2021లో మొత్తం 4,12,432 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో 1,53,972మంది మరణించారు. 3,84,448మంది గాయపడ్డారు.

# భరోసాకు చిరునామా జగనన్న పాలన

## - 6వ వార్డు పింఛన్ల పంపిణీలో మంత్రి అంబటి రాంబాబు

**సత్తెనపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :** ఆత్మీయతకు జీవన భరోసాకు చిరునామా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం నూతన సంవత్సరం రోజున జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీ నిలబెట్టుకుంటూ రూ.2750లు వరకు పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబటితో పాటు మున్సిపల్ ఛైర్‌పర్సన్



చల్లంచర్ల లక్ష్మి, స్థానిక కౌన్సిలర్ సదనం సత్యవాణి, కమిషనర్ కొలిమి షమ్మీ ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ 188 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు సామాజిక పింఛన్ ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు. 1వ తేదీన పింఛన్ చేతికి అందడంతో వారి మోముల్లో సంతోషం, ఆప్యాయత పట్ల చాలా సంతృప్తికరంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ ఛైర్మన్‌లు నాగూర్‌మీరాన్, కోటేశ్వరరావు నాయక్, సదనం హరి, యువజన నాయకులు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, పలు వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వై.వి.ఆంజనేయులు

**సత్తెనపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. న్యూఇయర్ సందర్భంగా మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పండ్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ వినూత్న కార్యక్రమాలతో ప్రజలను చైతన్యం చేస్తూ పార్టీ క్యాడర్‌లో నూతనోత్సాహంతో ముందుకు సాగుతున్నామని, రానున్న రోజుల్లో రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని చంద్రబాబునాయుడుకు వై.వి.ఆంజనేయులు తెలియజేశారు.



# రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయం

## - సత్తెనపల్లిలో తెదేపా అభ్యర్థి గెలుపు తథ్యం

**సత్తెనపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయం ఖాయమని, అందులో సత్తెనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపు తథ్యమని మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు అన్నారు. ఆదివారం న్యూఇయర్ వేడుకలను పురస్కరించుకొని ఎన్టీఆర్ భవన్‌లో తెదేపా నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో ముందుకు సాగుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా



ఇదే ఒరవడితో తెలుగుదేశం పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. వైకాపా నాయకులు చంద్రబాబునాయుడు, లోకేష్‌లపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని వారికి ప్రజలు సరైన సమాధానం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. వైకాపా ప్రభుత్వం చేసిన చేస్తున్న అరాచకాలు, అక్రమాలు, దోపిడీలు, దౌర్జన్యాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన వైకాపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పి తెలుగుదేశంపార్టీని గెలిపించుకొనేందుకు తెలుగు ప్రజలు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారన్నారు. ఎన్ని కుతంత్రాలు పన్నినా మన విజయాన్ని ఎవరూ ఆపలేరని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ సాంబయ్య, సంఘం డైరీ డైరెక్టర్ పోపూరి నాగ రాజశేషుకుమారి, మండల పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, ఆళ్ళ అమరేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, పల్లపాటి పెద్దిరాజు, క్లస్టర్ నాయకులు, ముప్పాళ్ళ మాజీ రావిపాటి దేవేంద్రరావు, పోట్ల ఆంజనేయులు, అన్నదాసు వెంకటరామయ్య, గద్దె అప్పారావు, కౌన్సిలరుల మేరీగ్రేస్, జానీబాషా, కంభంపాటి అబ్రహం, ఎంపిపి పచ్చల నాగేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఈదర రామారావు, మల్లవరపు చంద్రశేఖర్, యల్లమంద, జిల్లా పార్టీ నాయకులు బోడేపూడి రాజేశ్వరి, అల్లాభక్షు, గన్నమనేని శ్రీనివాసరావు, జాన్‌బాబు, వివిధ గ్రామాల తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# పేదలకు, వృద్ధులకు భోజన ప్యాకెట్ల పంపిణీ

**సత్తెనపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :** భరతమాత అన్నప్రసాద వితరణ పథకం ద్వారా పేదలకు, వృద్ధులకు భోజన ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో తాడువాయి రాములు భవన్ వద్ద భోజన ప్యాకెట్లను అందించారు. నరసరావుపేట పట్టణానికి చెందిన చిలకల శ్రీనివాసరావు భార్య లలిత విద్యాభారతి రెండవ కుమారుడు చిలకల నిఖిల్‌సాయి జన్మదినం సందర్భంగా వారి ఆర్థిక



సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా కీర్తిశేషులు పెంద్యాల కోటయ్య భార్య మాలక్ష్మమ్మ జ్ఞాపకార్థం వీరి కుమారుడు పెండాల సాంబశివరావు ఆర్థిక సహాయంతో భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు, చందోలు వెంకట మల్లికార్జునరావు, కట్టా శంకరరావు, పులిపాటి శ్రీరామమూర్తి, మురారిశెట్టి కోటేశ్వరరావు, ఎద్దులదొడ్డి రమేష్, షేక్.బుడే తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**రాజుపాలెం, జనవరి 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేట్ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు పార్టీ



నాయకులు, కార్యకర్తలు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పల్నాడు జిల్లా కార్యదర్శి మెట్టెల శివరత్నకుమార్ యాదవ్, కోరకూటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూర్మావతారము (తాబేలు) అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీవారు

**సత్తెనపల్లి, జనవరి 1 ప్రభాతవార్త :** పట్టణంలోని వడ్డవల్లిలో శ్రీ రామాలయం వెంకటేశ్వరస్వామి దేవస్థానం నందు ధనుర్మాసం సందర్భంగా 16వ రోజు శ్రీ మహావిష్ణువు దశావతారాలలో ఆదివాకం ఒకటి అయిన కూర్మావతారము అలంకరణలో స్వామివారు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పెన్షన్లు పంపిణీ

**రాజుపాలెం, జనవరి 1 ప్రభాతవార్త :** రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు మండలంలోని రాజుపాలెం గ్రామంలో వివిధ రకాల పెన్షన్‌దారులకు ప్రభుత్వం తరపున పెన్షన్ నగదును ఆదివారం పంపిణీ చేశారు. రాజుపాలెం గ్రామ సర్పంచ్ పులిబండ్ల అశోక్ ఈ సందర్భంగా మాట్లాడారు. సిఎం వై.ఎస్.జగన్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. పెన్షన్ మొత్తాన్ని పెంచి రూ.2750లను ఇంటింటికి వెళ్ళి



వాటిని ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ రాష్ట్రంలో మాత్రం సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. భవిష్యత్తులో కూడా పెన్షన్‌దారులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా పెన్షన్ అందిస్తామని సర్పంచ్ పులిబండ్ల అశోక్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కేదారి నాగేశ్వరరావు, పులిబండ్ల సాంబశివరావు, చొక్కా గాలయ్య, జెట్టి పెద కోటేశ్వరరావు, పెద్దింటి శ్రీనివాసరావు, చెవుల స్వామి, నామాల కోటి, వెంకటేశ్వర్లు, వాలంటీర్లు కె.వీరలక్ష్మి, గుంటక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం లేని ఇల్లు లేదు, అభివృద్ధి చేయని గ్రామం లేదు

## : ఎంపిపి మీరయ్య, మండల కన్వీనర్ షరీఫ్

**పెదకూరపాడు, జనవరి 1 ప్రభాతవార్త :** నవరత్నాల హామీలన్నీ సంక్షేమం పేరుతో ప్రతి ఇంటికి చేరుతున్నాయని పార్టీలకతీతంగా కుల, మతాలకతీతంగా అర్హులైన రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్ పయనిస్తుందని పెదకూరపాడు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షరీఫ్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నూతనంగా పింఛన్‌దారులకు రూ.250లు పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ లబ్దిదారులకు పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపిపి మీరయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ.1000లు పింఛన్ ఇస్తే నేడు వైఎస్సార్‌సీపీ రూ.2000లతో ప్రారంభించి ప్రతి సంవత్సరం రూ.250లు పెంచుకుంటూ మూడు వేలు పెంచడం అందించే విధంగా



హామీ ఇచ్చి ప్రతి లబ్దిదారునికి వాలంటీర్ల ద్వారా 1వతేదీన పెంచి అందిస్తున్నారన్నారు. అనంతరం కన్వీనర్ షరీఫ్ మాట్లాడుతూ పెదకూరపాడు అభివృద్ధి చెందిందంటే ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హయాంలోనేనని, గత ప్రభుత్వం మాయ చేసి మారేడుగా చేశారని షాదీ ఖానా కట్టించింది, వైఎస్సార్ హయాంలో ఆనాడు ఎంపీ నిధులతో షాదీఖానా నిర్మాణం జరిగిందన్నారు. నేడు కొందరు ప్రగల్భాలు పలుకుతూ షాదీఖానా మెయిన్ కట్టించామంటూ గట్టిగా కేకలు వేస్తే సరిపోదని, చేసింది ఎవరు ఎవరు హయాంలో ఏం జరిగిందో ఒకసారి తెలుసుకొని మాట్లాడాలని షరీఫ్ ఎద్దేవ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు వైకాపా ప్రభుత్వం ఎంతో అండగా ఉండే వారికి అన్ని విధాలుగా సంక్షేమం అందిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని అభివృద్ధిని చూడలేని తెదేపా నాయకులు ఇదేం కర్మ రాష్ట్రానికి అంటూ ఏమేమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావటం లేదన్నారు. ముందు మనం ఏం చేశాం ఏం చేయలేదు తెలుసుకొని మాట్లాడాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో తెదేపా నాయకులు ఇదేం కర్మ రా అంటూ తిరుగుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే దత్తత గ్రామం పరిస్థితి ఏంటి అని స్థానిక పెదకూరపాడుకు ఏం చేశాడని ఆయన అన్నారు. నేడు మాజీ ఎమ్మెల్యే దత్తత గ్రామాన్ని అపురూపంగా రూపుదిద్ది చక్కని తారు రోడ్డు వేసి కన్నెగండ్ల ప్రజలకు ఎంతో మేలు చేసిన ఘనత నంబూరు శంకరరావుకే దక్కుతుందన్నారు. పెదకూరపాడులో ఎనిమిదిన్నర కోట్లతో హాస్పటల్ నూతన నిర్మాణ పనులు చేపట్టి అతి త్వరలో ప్రారంభం ఉంటుందన్నారు. సంక్షేమం అంటే మేం చేసాం చర్చకు సిద్ధంగా ఉన్నాం మీరేం చేశారు మేమేం చేసామో మాట్లాడుకుందాం రండి అని ప్రతిపక్షానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రక్త పరీక్ష రఫీ, వైకాపా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న పచ్చతోరణం

## - ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్

**బెల్లంకొండ, జనవరి 1 ప్రభాతవార్త :** మండలంలోని నాగిరెడ్డిపాలెం, బెల్లంకొండ ఆయుష్ గ్రామం నందు ఆదివారం ఔషధ మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పెడుతున్న శ్రద్ధ అద్భుతమైన కార్యాచరణ అని అందులో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో అదృష్టమన్నారు. మొక్కలను పెంచుతున్నామంటే భౌగోళిక వెచ్చదనాన్ని తగ్గిస్తున్నామని అర్థం. పచ్చదనం కంటికి



ఆహ్లాదాన్నిచ్చి ఒత్తిడిని, ఆందోళనను తగ్గిస్తుంది. చెట్లు మానవునికి కావాల్సిన ప్రాణ వాయువైన ఆక్సిజన్‌ను ఇచ్చి కార్బన్ డైఆక్సైడ్‌ను పీల్చుకుంటాయి. అంతేకాక పరిసరాలలో ఉన్న కుళ్ళు వాసనలను, కలుషితమైన గాలిని గ్రహించుకొని స్వచ్ఛపరుస్తాయి. మనకు కావాల్సిన ఔషధాలను పండ్లు, పర్యావరణ రక్షణ సకాలంలో వర్షాలకు మొక్కలిస్తాయని ఇలా మనకి ఎన్నో ఉపయోగాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బడబచ్ వైకాపా నాయకులు కోటేశ్వరరావు, కృపారావు, ఏఎన్ఎం మధులత, ఎన్ఎల్‌హెచ్‌పి సునీత, ఆశలు మేరీకుమారి, ఫాతిమా, సుశీల, సాయి, జి.కరీమూన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ ప్యారీష్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

**గుంటూరు, జనవరి 1, ప్రభాతవార్త :** నార్త్ ప్యారిష్ చర్చిలో పాత సంవత్సర వీడ్కోలు,నూతన సంవత్సర ఆహ్వాన ఆరాధనాలు మద్యమ గుంటూరు సినడ్ బిషప్,ప్యారీష్ పాస్టర్ రైట్. రెవ.ఎస్.జోహాన్ బాబురావు అడిషనల్ పాస్టర్ ్స, అడ్‌హక్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా భక్తి శ్రద్ధల మధ్య జరిగాయి.పాత సంవత్సర వీడ్కోలు ఆరాధనలో దైవ సందేశాన్ని ఎఈఎన్‌సీ మోడరేటర్ బిషప్ మోస్ట్ రైట్ రెవ.డాక్టర్ కె.ఎఫ్.పరదేశీబాబు అందించగా నూతన సంవత్సర ఆరాధన దైవ





వర్తమానాన్ని గుంటూరు సెంట్రల్ సినడ్ బిషప్ ఎన్.జోహన్ బాబురావు అందించారుశనివారం రాత్రి 10.30గంటలకు ప్రారంభమైన ఆరాధన క్రమం ఆదివారం తెల్లవారుజామున 3గంటల వరకు కొనసాగాయి.సంఘ కాపరులు ప్రభురాత్రి భోజన సంస్కారాన్ని జరిపించారు.క్యాండిల్ లైట్ సర్వీస్‌తో ఫైర్‌క్యాంప్‌ను నిర్వహించారు.చర్చిలో ఇలా ఫైర్‌క్యాంప్‌ను నిర్వహించడం ఇదే ప్రథమమని సంఘస్థులు అభినందిస్తున్నారు.సెంట్రల్ సినడ్ బిషప్ బాబురావు జన్మదిన వేడుకలను నార్త్‌ప్యారీష్ సంఘ సభ్యులు మధ్య నూతన సంవత్సర వేడుకలతో పాటు జరిగాయి.ఆదివారం ఉదయం,సాయంత్రం ఆరాధనల్లో దైవజనులు బాబురావు దైవాశీర్వాదాలు విశ్వాసులకు,సంఘస్థులకు అందించారు.

# మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

**నకరికల్లు, జనవరి 1 ప్రభాతవార్త :** మండలంలోని ప్రజలకు, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆదివారం 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య తెలియజేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కొత్త ఏడాది ప్రజలందరికీ సుఖ సంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. మండల ప్రజలతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా నూతన ఏడాది ఉండే విధంగా భగవంతుడు అవకాశం కల్పించాలని ఆయన కోరుకున్నారు. అదే విధంగా తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ దినదినాభివృద్ధి చెందుతుందని, ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. ఇప్పటికే అధినేత పిలుపు మేరకు నిర్వహించిన బాదుడే బాదుడు, ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలకు ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుందన్నారు. ప్రజా చైతన్యం పెరిగిందని, అధిక ధరలు, పన్నుల భారాలతో ప్రజలు విసిగిపోయారని, తప్పకుండా వైకాపా ప్రభుత్వానికి ఓటుతో తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ముఖ్యం

**గుంటూరు విద్య, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన హైక్రాస్ టయోటా కిర్లోస్కర్ మోటర్ సంస్థ పర్యావరణ హితమైన వాహన ఉత్పత్తులలో ఎంతగానో శ్రద్ధ చూపటమే కాకుండా కొత్త వాహన ఆవిష్కరణను (టికెఎం) వెల్లడించింది.అన్ని గ్రేడ్‌లకు దేశవ్యాప్తంగా ఒకే ధరలు వర్తిస్తాయని,ప్లాటినమ్ పెరల్ వైట్ కలర్‌కు అదనపు ప్రీమియం వర్తిస్తుందని టీకెఎం సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు.

# టెక్నో స్కైఈస్పోర్ట్స్ టోర్నమెంట్ ప్రారంభం

**గుంటూరు విద్య, జనవరి 1, ప్రభాతవార్త : ఈ** పోటీలను టోర్నమెంట్ నిర్వాహక సంస్థ జెట్ సింథసిస్ సై ్కఈస్పోర్ట్ ్స భాగస్వామ్యంతో నిర్వహించనుంది.అత్యంత ఉత్సాహపూరితమైన రీతిలో కాల్ ఆఫ్ డ్యూటీ మొబైల్ టోర్నమెంట్ ను 2023 సంవత్సరమంతటా నిర్వహించనున్నాయి.ఈ టోర్నమెంట్ సీజన్ 1లో దేశవా ్యప్తంగా అగ్రగామి టీములు పాల్గొననున్నాయి.ఈ టోర్నమెంట్లను స్కైఈస్పోర్ట్ ్స అధికారిక సోషల్ మీడియా చానల్స్‌పై ఇంగ్లీష్,హిందీ,తమిళం,తెలుగు భాషల్లో ప్రసారం చేయనున్నారు.

# బానిసత్వంపైన దళిత జాతులు చేసిన ఆత్మగౌరవ ప్రతిఘటన యుద్ధమే భీమా కోరేగావ్

**గుంటూరు విద్య, జనవరి 1, ప్రభాతవార్త :** మహర్ రెజిమెంట్ శౌర్య విజయ్‌దివస్ 1,జనవరి 1818అని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు.1 జనవరి 2023 బీమా కోరేగావ్ మహార్ రెజిమెంట్ విజయ్ దివస్ 105లిబరేషన్ మహోత్సవాల సందర్భంగా దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సభలో కృష్ణ స ్వరూప్ మాటా ్లడారు. మహా రాష్ట్రలో మనువాద వర్ణకుల వ్యవస్థ ఆధారంగా దళిత జాతుల పైన బానిసలుగా చేసి హంతక పాలన



చేస్తున్న పిస్వాల దోపిడి రాజ్యంను 500మంది మహార్ సైనికులు 25వేలమంది పీస్వా ఆర్యబ్రాహ్మణ సైన్యం పూణే దగ్గరలోని బీమా నది వద్దను ఉన్న కోరేగాం ప్రాంతంలో జరిగిన యుద్ధంలో చిత్తుగా ఓడించి నిమ్నజాతులకు స్వేచ్ఛావాయువులు అందించిన మహాయోధులు మహార్ రెజిమెంట్ వీరులకు ఘనంగా నివాళులర్పించాలన్నారు.దేశ చరిత్రలో దళిత పీడి నిమ ్నజాతులు అంతా ఐక్యతతో దోపిడీ కులాల రాజ్యంపైన తిరుగుబాటు చేసి ఘన విజయం సాధించిన తొలి యుద్ధం భీమకోరేగావ్ పోరాటం అని కృష్ణ స్వరూప్ తెలిపారు.ఈయుద్ధ విజేతలు మహార్ రెజిమెంట్ స్పూర్తితో నేడు మనువాద దోపిడి కేసిఆర్,ఆర్ఎస్ఎస్ బిజెపి మాఫియా పాలకులు పైన ంరాజకీయంగా ఓడించి బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ఆశించిన సమతా రాజ్యం స్థాపనకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.కార ్యక్రమంలో పార్టీ గ్రేటర్ అధ్యక్షులు మద్దెల ప్రవీణ్‌కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు,దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ డిబిఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటికాల గణేష్,నాయకులు అర్ ్షల రాజు,ఎన్ రామ్‌చందర్,ఎం.కిరణ్‌కుమార్,ఎ.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆకాంక్షలు నెరవేరాలి

## --విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం , జనవరి 1, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు వారు కోరుకున్న లక్ష్యాలు నెరవేరాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ వ్యాఖ్యానించారు.నూతన కోరికలతో ముందుకు సాగాలని అందుకు తగినవిధంగా ప్రతి ఒక్కరూ వారి వారి లక్ష్యాలను నిరే ్ధశించుకోవాలని సూచించారు.ఈ ఏడాది ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అభివృద్ధి రెట్టింపు అయ్యే విధంగా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అన్నారు.అధ్యాపకులు ఉద్యోగులు పరిశోధకులు విద్యార్థులు అనుబంధ కళాశాలల యాజమాన్యాలు సమిష్టి కృషిచేసేవారి సహాయ సహకారాలు అందించాలని విసి కోరారు.నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరూ ఆయురోరాగ్యాలతో సుఖ



సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఏడాదిలో యూనివర్సిటీ ముందున ్న ప్రధాన లక్ష్యం నాక్ రి అక్రిడేషన్‌లో ఉన్నత ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలురావలాని ఉజ్వల భవిష్యత్తుకు వారు పునాది వేసుకోవాలన్నారు.నూతన ఆవిష్కరణతో పరిశోధకలు తమ పరిశోధన రంగాన్ని బలోపేతం చేయాలని తద్వారా వర్సిటికీ మరింత గుర్తింపు తీసుకురావాలన్నారు.కొత్త ఆశలతో కొత్త ఆకాంక్షలతో ఏర్పరచుకున్న లక్ష్యాలను చేరుకునే క్రమంలోవర్సిటీ యాజమాన్యం తమ వంతు సహాక సహాకారాలు ఆయా సందర్భాల్లో అందించనున్నట్లు వివరించారు. విశ్వవిద్యాలయాల్లో సాంప్రదాయ కోర్సులతో పాటు ప్రొఫెషనల్ కళాశాలలో నూతన కోర్సులను ఏర్పాటు చేసింది.బోధన పరిశోధన ఉద్యోగ సంక్షేమం మౌలిక సదుపాయాల కల్పన యూనివర్సిటి అభివృద్ధి వంటి అంశాలను లక్ష్యంగా నిర్ధేశించుకొని ముందుకు సాగుతుందన్నారు.

# భక్తిశ్రద్ధలతో 17వ పాశురం

**గుంటూరు కల్చరల్, జనవరి 1, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో డిసెంబర్ 16నుంచి జనవరి 14వ తేది వరకు టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు వారి సౌజన్యంతో ధనుర్మాసం సందర్భంగా తిరుప్పావై అమృతవర్షిణి డాక్టర్ కోగంటి వెంకట శ్రీ రంగనాయకి చే తిరుప్పావై సేవా కార్యక్రమాలు తిరుప్పావై ప్రవచనాలు జరుగుతున్న క్రమంలో ఈరోజు జనవరి1, 2023 సాయంత్రం 17వ అంబరమే పాశురాని ్న వివరస్తూ ధ్యానంలో ఉన్న గోదా అమ్మవారిని పొగుడుతూ గోపికలు స్వామివారి ఆలయ ద్వారాలు తెరచిన వేళ గోపికలు నీలి మేఘమును బోలు శరీరకాంతి గల శ్రీకృష్ణుని అనేకమైన తిరునామాలను పాడుచున్నారు.అయినా నీవు మాత్రము చలించక,మాటాడక, ఏల నిదురించుచున్నావు? అని అనుచున్నారు.మాగోష్టిలో కలసి స్వామివారి దర్శనమునకు రమ్మని అనుచున్నారు.ప్రవచనం అనంతరం శ్రీచిన్మయి,బి.హాసినీలచే కూచిపూడి నృత్యప్రదర్శన జరిగింది. ప్రత్యేక అలంకరణలో స్వామివారిని విశేషంగా పాల్గొన్న మహిళలు,భక్తులు సేవించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య మాట్లాడుతూ సోమవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తరద్వార దర్శనం ఉదయం 5గంటల నుండి ప్రారంభమవుతాయని భక్తులు స్వామివారిని దర్శించుకొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

# హాయిగా నవ్వుతూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండండి

**గుంటూరు కల్చరల్, జనవరి 1, ప్రభాతవార్త :** రోజూ కొంతసేపైనా నవ్వుతూ,నవ్విస్తూ ఉండేవారికి అధిక రక్తపోటు,మధుమేహవ్యాధి,గుండెజబ్బులు రావని అనేక పరిశోధనల్లో వెల్లడైందని అందరూ హాస్యప్రియులుగా ఉండాలని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ వి.వి.రామ్‌కుమార్ మాటా ్లడుతూ అన్నారు.లాఫ్టర్ యోగా చేసే వాళ్ళల్లో స్ట్రేస్ తగ్గటం,మానసిక సమస్యలు,యాంగ్జైటీ నియంత్రణలోకి రావడం షుగర్,బిపిలుకంట్రోలు కావడం జరుగుతుందన్నారు.సభలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్‌కుమార్ అనేక అంతర్జాతీయ,జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించి పురస్కారాలు పొందారన్నారు.డాక్టర్ రామ్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు.సభలో డాక్టర్ రామ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో సాయిరామ్,వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.

# అవగాహన...లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**గుంటూరు కల్చరల్, జనవరి 1, ప్రభాతవార్త : అ**వగాహన సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.సంస్థ కార్యాలయంలో కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ జరిగిన మాట-పాట కార్యక్రమం అసాంతం అలరించింది.రచయిత్ర ఎవికె సుజాత వేడుకలను ప్రారంభిస్తూ పాత సంవత్సరం పోతూ పోతూ కొన్ని అనుభవాలను ఇచ్చిందని కొత్త సంవత్సరం వస్తూవస్తూ కొన్ని సవాళ్ళను మోసుకొచ్చిందన్నారు.విశ్రాంత అధ్యాపకులు పి.జయశ్రీ మాట్లాడుతూ గతించిన కాలం మళ్ళీ వెనక్కిరాదని నడుస్తున్న కాలమే మనదని గతాన్ని ఒక అనుభవంగా తీసుకొని వర్తమానాన్ని చక్కదిద్దుకోవడమే సరైనపని అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా సంస్థ సభ్యులు పద్యాలు,పాటలు,కవితలు,తదితరాలతో హాజరైన వారిని అలరించారు.డాక్టర్ రామ్‌కుమార్ జోక్స్,డిటి సాయిబాబు,రాజశేఖర్‌లు భక్తిగీతాలు, మదుసూదనరావు పాటలు,బసవగుప్తా హాస్యవార్తలు,సుబ్బారావు పద్యాలు అందర్ని అలరించాయి.సంస్థ సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మిఠాయిలు,పండు,కాలెండరు పంపిణీ చేశారు.

# వరుస సిరీస్‌లతో టీమిండియా బిజీబిజీ..



**న్యూఢిల్లీ:** కొత్తసంవత్సరంలోకి నూతనోత్సాహంతో అడుగుపెట్టిన టీమిండియాకు కొత్త ఏడాదిలో వన్డే ప్రపంచకప్‌తోపాటు టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్, ఆసియాకప్ పోటీలు ఎదురుచూస్తున్నాయి. ఈ మెగాటోర్నీల్లో టీమిండియా సత్తాచాటేందుకు సమాయత్తం అవుతోంది. టి20 ప్రపంచకప్, ఆసియాకప్ పోటీల్లో ఎదురైన ఓటములను మరిచిపోతూ కొత్త జోష్‌తో టీమిండియా తయారవుతోంది.

ఈ ఏడాది మొత్తం టోర్నీల సిరీస్‌తో టీమిండియా అత్యంత బిజీ టీమ్‌గా మారుతోంది. 2023లో టీమిండియా విరామంలేని షెడ్యూలుతో గడపనున్నది. జనవరి3నుంచి ముంబయిలో తొలిటి20, ఐదున రెండు, ఏడున మూడో టి20 ముంబయి, పూణె, రాజ్‌కోట్, పదోతేదీ గువాహతిలో తొలి వన్డే, రెండో వన్డే 12న కోల్‌కత్తా, 15న మూడో వన్డే తిరువనంతపురంలలో జరుగుతాయి.

ఇక న్యూజిలాండ్‌తో మూడు వన్డేలు టి20లు ఈనెల 18నుంచే ప్రారంభం అవుతాయి. 18న తొలివన్డే హైదరాబాద్, రెండో వన్డే రాయ్‌పూర్‌లో 21వ తేదీ, 24న మూడో వన్డే ఇండోర్‌లలో జరుగుతాయి. అలాగే 27వ తేదీ తొలి టి20 రాంచీలోను, 29వ తేదీ లక్నోలో రెండో టి20, అహ్మదాబాద్‌లో మూడో టి20 ఫిబ్రవరి ఒకటవ తేదీ జరుగుతాయి. ఇక భారత గడ్డపై ఆస్ట్రేలియాతో కూడా టీమిండియా పోటీపడుతోంది. ఫిబ్రవరి తొమ్మిదినుంచి 14వరకూ నాగ్‌పూర్‌లో తొలిటెస్టు, 17నుంచి 21వ తేదీ వరకూ ఢిల్లీలో రెండో టెస్టు, మార్చి 1నుంచి ఐదువరకూ ధర్మశాలలో మూడో టెస్టు, అహ్మదాబాద్‌లో 9నుంచి 13వరకూ నాలుగోటెస్టు జరుగుతుంది. ఇక వన్డేలపరంగా ఆసీస్‌తో మార్చి 17న ముంబయిలో తొలివన్డే, 19న విశాఖలో రెండో వన్డే, 22న చెన్నైలో మూడో వన్డేలు జరుగుతాయి. ఇక ఐపిఎల్‌కారణంగా ఏప్రిల్, మేనెలల్లో అంతర్జాతీయ మ్యాచ్‌లకు కొంత విరామం లభించింది. జూన్‌లో ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్ జరుగుతుంది. తేదీలు నిర్ధారించాలి. ర్యాంకింగ్స్‌లో ఆసీస్ అగ్రస్థానంలో ఉంటే భారత్ రెండోస్థానంలో ఉంది. ఈజట్లమధ్యనే ఫైనల్ ఉంటుంది. జులై ఆగస్టుమధ్య టీమిండియా వెస్టిండీస్‌పర్యటనకు వెళుతుంది. కరీబియన్‌జట్టుతో రెండుటెస్టులు, మూడు వన్డేలు, టి20లు ఆడుతుంది. సెప్టెంబరులో స్వదేశంలో ఆస్ట్రేలియాతో భారత్‌మూడు వన్డేలు, తొమ్మిదో నెలలోనే ఆసియాకప్ జరుగనున్నాయి. అక్టోబరునవంబరునెలల్లో కీలకమైన వన్డే ప్రపంచకప్ ఉండనే ఉంది. ప్రపంచకప్ ముగిసాక నవంబరులో భారత్ ఆసీస్‌జట్లమధ్య ఐదు టి20లు జరుగుతాయి. 2023 డిసెంబరు 2024 జనవరిమధ్య టీమిండియా దక్షిణాఫ్రికా పర్యటనకు వెళుతుంది. ఆతిథ్యజట్టుతో రెండు టెస్టులు, మూడేసి వన్డేలు,టి20లు ఆడేందుకు బిసిసిఐ ప్రణాళికలు ఖరారుచేసింది.



## కొత్త యేడాదిలో తొలిసిరీస్

### శ్రీలంకతో టెస్ట్, వన్డేలకు టీమిండియా రెడీ

**ముంబయి:** బంగ్లాదేశ్‌పై టెస్టుసిరీస్ విజయంతో 2022ను ముగించిన టీమిండియా కొత్త ఏడాదిలో ఫాన్స్‌కు మెగా సిరీస్‌తో అలరించనుంది. తొలుత శ్రీలంకతో టి20, వన్డేసిరీస్‌లలో తలపడుతోంది. మూడో తేదీనుంచి శ్రీలంకతో మూడు టి20లు మూడు వన్డేలసిరీస్‌కు తలపడుతోంది. ఇప్పటికే ఇరుజట్లకు సంబంధించిన టీమ్‌ను రెండుదేశాలక్రికెట్‌బోర్డులుప్రకటించాయి. టీమిండియా కెప్టెన్‌గా హార్ధిక్‌పాండ్య ఉంటాడు. సీనియర్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్‌లు అందుబాటులో ఉండరు. అయితే వన్డేసిరీస్‌లో ఆడతారు. రెండుసిరీస్‌ల్లోను రిషబ్‌పంత్ దూరం అవుతాడు. ఆతడి స్థానంలో సంజూశాంసన్‌కు అవకాశం ఇచ్చింది. తుదిజట్టులోమాత్రం ఇషాన్‌కిషన్‌తో సంజూ పోటీపడక తప్పదు. ఇప్పటికే బంగ్లాదేశ్‌పై డబుల్‌సెంచరీ సాధించి ఇషాన్ మంచి జోష్‌మీద ఉన్నాడు. 3న ముంబయిలోను, ఐదున పూణె, ఏడున రాజ్‌కోట్‌లోను టి20 మ్యాచ్‌లుజరుగుతాయి. భారత జట్టులో పాండ్యతోపాటు సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, రుతురాజ్ గైక్వాడ్, శుభమన్‌గిల్, దీపక్ హుడా, రాహుల్‌త్రిపాఠి, సంజూశాంసన్, వాషింగ్టన్‌సుందర్, యజ్వేంద్రచాహల్, అక్షర్‌పటేల్; అర్ష్‌దీప్‌సింగ్, హర్షల్‌పటేల్, ఉమ్రాన్‌మాలిక్, శివంమావి, ముకేష్‌కుమార్‌లుంటారు. ఇక శ్రీలంక జట్టులో పాతుమ్ నిస్సంక, ఆవిష్క ఫెర్నాండో, దసున్‌శనక, చరిత్ అసలంక, ధనంజయ డిసిల్వా, వనిందు హసరంగ, చమిక కరుణరత్నె, సదీర సమరవిక్రమ, కుశాల్‌మెండిస్, భానుక రాజపక్స, అషెన్ బండార, మహీశ్ తీక్షణ, దిల్షాన్ మదుషంక, కాసున్ రజిత, దునిల్ వెల్లలాగే, ప్రమోద్‌మదుషాన్, లాహిరుకుమార, నువాన్‌తుషారాలుంటారు. ఇక మొదటి వన్డే గువాహతి, రెండో వన్డే కోల్‌కత్తా, మూడో వన్డే తిరువనంతపురంలలో జరుగుతాయి. వన్డేలతో రోహిత్‌శర్మ కెప్టెన్సీకి కోహ్లీ తిరిగి ఎంట్రీ ఇస్తారు. శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్‌లు కూడా జట్టులోకి వచ్చిచేరతారు.

## గాయాలపాలైన క్రికెటర్లకు

# మరిన్ని షరతులు

### యోయోటెస్ట్‌తోపాటు డెక్సాటెస్ట్‌కూడా తప్పనిసరి: బిసిసిఐ



**న్యూఢిల్లీ:** భారత జట్టుప్రదర్శనపై ముంబయిలో నిర్వహించిన బిసిసిఐ సమీక్షలో అనేక అంశాలు చర్చించారు. బోర్డు ఎక్కువగ ఆగాయాలు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికలను మాత్రమే పైకి వెల్లడించినా వన్డే ప్రపంచకప్‌కోసం 20 మంది ఆటగాళ్లను బోర్డు జాబితా రూపొందించడం కూడా కీలక అంశంగా మారింది. ఆటగాళ్ల పనిభారం పరంగా ఐపిఎల్ టీమ్‌లతో కలిసి పనిచేయాలని ఎన్‌సిఎకు బిసిసిఐ సూచించింది. గాయాల తర్వాత ఆటగాళ్లు తిరిగి భారత జట్టులోకి అడుగుపెట్టేందుకు యోయోటెస్టుతోపాటు డెక్సా టెస్ట్‌ను కూడా బోర్డు ఇకపై తప్పనిసరిచేసింది. డెక్సా అనేది ఎముకల సాంద్రతకు స్కానింగ్. ఈ టెస్టు సమయంలో డ్యుయల్ ఎనర్జీ ఎక్స్‌రే అని పిలిచే ఒకరకమైన ఎక్స్‌రే అబ్జార్ప్షియోమెట్రీని శరీరం గుండా పంపిస్తారు. భారత జట్టులోకి ఎంపిక కావడానికి యువ క్రికెటర్లు తగినన్ని దేశవాళీ మ్యాచ్‌లు కూడా ఆడాలని బిసిసిఐ సూచించింది. బిసిసిఐ అధ్యక్షుడు రోజర్‌బిన్నీ, కార్యదర్శి జైషా, కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తోపాటు ఎన్‌సిఎ హెడ్ వివిఎస్ లక్ష్మణ్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ చేతన్‌శర్మలు ఈసమావేశంలో పాల్గొన్నారు. 2023 రోడ్‌మ్యాప్‌తోపాటు ఆటగాళ్ల అందుబాటు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్, ఫిట్‌నెస్ తదితర అంశాలను ఈసమావేశంలో చర్చించారు. భారత కీలకఆటగాళ్లు జస్‌ప్రీత్‌బుమ్రా, రవీంద్ర జడేజా గాయాల బారినపడటం ఆ ప్రభావం ఆసియా కప్ టి20 ప్రపంచకప్‌లలో భారత్ విజయాలపై పడటంతో బిసిసిఐ ఈ నిర్ణయాలు తీసుకుంది.

## చంపేస్తామని హెచ్చరించారు..

## అందుకే బుల్లెట్‌ప్రూఫ్‌కారు

### పాక్‌బోర్డు మాజీ ఛైర్మన్ రమీజ్ రజా



**కరాచి:** పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు మాజీ ఛైర్మన్ తనను చంపుతానని బెదిరించారని అందుకే బుల్లెట్‌ప్రూఫ్ కారు కొన్నట్లు ప్రకటించాడు. రమీజ్ అధికారంలో ఉండగా 1.67 కోట్ల పాకిస్తాన్ కరెన్సీని ఖర్చుచేసి బుల్లెట్‌ప్రూఫ్ కారు కొన్నట్లు వార్తలువచ్చాయి.రజా విచ్చలవిడిగా డబ్బు ఖర్చుచేసాడన్న విమర్శలకు పిసిబి మాజీ ఛైర్మన్ స్పందించాడు. ఆస్ట్రేలియాపై పాకిస్థాన్ గడ్డపై సొంతజట్టు ఓటమి పాలవడంతో తనకు బెదిరింపులు వచ్చాయని, కొందరు తనను చంపేస్తామని హెచ్చరికలుచేసారని రమీజ్‌రజా చెప్పాడు. ఇందుకు సంబంధించిన అన్ని వివరాలు చెప్పకూడదని, ఈ హెచ్చరికలతో డిఐజిని కూడా కలిసానని, వాళ్ల సలహాతోనే బుల్లెట్‌ప్రూఫ్‌కారు కొన్నట్లు చెప్పాడు. ప్రస్తుతం ఆకారు తనవద్దలేదని, పిసిబి వద్దనే ఉందన్నాడు.

ఆ కారు పిసిబిదేనని తర్వాత వచ్చే చీఫ్ కూడా వాడుకోవచ్చన్నాడు. సిరీస్ ఓటమితో రమీజ్‌రజాను పాక్ ప్రభుత్వం తప్పించి ఆతని స్థానంలో నజవ్ సేథీ నేతృత్వంలోని14మంది కమిటీకి బాధ్యతలు ఇచ్చింది. మాజీ సారథి షాహిద్ అఫ్రిదీని చీఫ్‌సెలక్టర్‌గా నియమించింది. రమీజ్‌రజా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పాకిస్థాన్ జూనియర్‌లీగ్‌ను కూడా పాక్‌సర్కారు, ప్రస్తుత బోర్డులు రద్దుచేసాయి.

## రిషబ్‌పంత్‌కు సిఎం ధామి పరామర్శ



**డెహ్రాడూన్:** రూర్కీ వద్ద రోడ్డుప్రమాదంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న టీమిండియా స్టార్ క్రికెటర్, వికెట్‌కీపర్ రిషబ్‌పంత్‌ను ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి పరామర్శించారు. ఆదివారం డెహ్రాడూన్‌లోని మాక్స్ ఆసుపత్రికివెళ్లిన పుష్కరసింగ్ పంత్ ఆరోగ్యపరిస్థితిపై డాక్టర్లను వాకబుచేసారు. ఆయన పరిస్థితి ఆయనకు అందుతున్న చికిత్స వివరాలపై పుష్కరసింగ్ సంబంధిత వైద్యులనుంచి నివేదికకోరారు. ప్రమాదంనుంచి కాపాడిన హరియాణా బస్సు డ్రైవర్‌సుశీల్ మాన్‌ను జనవరి 267వ తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్కరించాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం పంత్ ఆరోగ్యం నిలకడగా ఉంది. పూర్తిస్థాయిలోకోలుకోడానికి సుమారు ఆరునుంచి 8 నెలల వ్యవది పడుతుందని అంచనా. అతితక్కువ కాలంలోనే ఉత్తమ క్రికెటర్‌గా ఎదిగిన పంత్‌ను పుష్కర్‌సింగ్ ప్రభుత్వం గత ఏడాది తమ రాష్ట్ర అంబాసిడర్‌గా నియమించిన సంగతి తెలిసిందే.

# కొత్త యేడాదిలో పసిడి ధరలకు రెక్కలు !

**న్యూఢిల్లీ, జనవరి 1:** బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి గుడ్‌న్యూస్. ఎందుకంటే 2023లో బంగారం ధర 10 గ్రాములకు రూ.60వేలకి చేరుతుందని అంచనా వేస్తున్నారు. భౌగోళిక రాజకీయ పరిణామాలు, వడ్డీరేట్ల పెంపు వంటి కారణాలతో అంతర్జాతీయంగా ఈ సంవత్సరం



బంగారం ధర తగ్గడం, పెరగడం చూశాం. కానీ వచ్చే యేడాది మాత్రం బంగారం ధరలో పెరుగుదల ఉంటుందని అంచనా. స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న తిరుగుబాటు, తక్కువ ద్రవ్యోల్బణం దృష్ట్యా, పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను నిరోధించడానికి బంగారంలో పెట్టుబడి పెడతారు. దీని కారణంగా బంగారం ధరలు కొత్త రికార్డులను సృష్టించగలవని అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు, మార్చిలో ఔన్స్‌కు గరిష్టంగా 2,070కి చేరి, నవంబరు 2022లో ఔన్స్ 1,616 కనిష్ట స్థాయికి పడిపోయాయి. 2023లో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్స్‌కు 2500 డాలర్లకు చేరుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 1,803 డాలర్లుగా ఉంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో బంగారం ధర 10 గ్రాములకు రూ.54,790గా ఉంది. ఎంసిఎక్స్‌లో బంగారం ధర సంవత్సరం ప్రారంభంలో 10 గ్రాములకు రూ.47,850 కాగా, మార్చిలో 10 గ్రాములకు రూ.55,680 గరిష్టస్థాయికి చేరుకుంది. సెప్టెంబర్‌లో 10 గ్రాముల కనిష్ట ధర రూ.48,950కి దిగివచ్చింది. భవిష్యత్తులో, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, మాంద్యం ఆందోళనలు, ద్రవ్యోల్బణ పోకడలు, క్రిప్టో ఆస్తులకు తక్కువ డిమాండ్ వంటి అంశాలు బంగారం ధరలను పెంచుతాయని భావిస్తున్నారు. ప్రపంచ అనిశ్చితి కాలంలో, బంగారం ఎల్లప్పుడూ సురక్షితమైన పెట్టుబడిగా పరిగణిస్తుంటారు. రష్యా-ఉక్రెయిన్ వివాదం కారణంగా స్వల్పకాలిక బంగారం ధరలు పెరిగాయని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ఫెడరల్ రిజర్వ్, ఇతర సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి సంవత్సరంలో వడ్డీరేట్లను పెంచాయని, ఇది బంగారంపై సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో సానుకూల ధోరణితో వచ్చే సంవత్సరం బంగారం 1,670-2,000 డాలర్ల శ్రేణిలో ట్రేడవుతుందని అంచనా వేస్తున్నారు. ఎంసిఎక్స్‌లో బంగారం రూ.48,500-60,000 పరిధిలో ట్రేడవుతుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేటును మరింత కఠినతరం చేయడం వల్ల వచ్చే యేడాది మొదటి త్రైమాసికంలో బంగారం ధరలపై తీవ్ర ప్రభావం పడవచ్చని భావిస్తున్నారు. 2022 ద్వితీయార్థంలో బంగారం, బంగారు ఆభరణాలకు డిమాండ్ బాగా పుంజుకుందని ఆల్ ఇండియా జెమ్స్ అండ్ జ్యుయెల్లరీ డొమెస్టిక్ కౌన్సిల్ ఛైర్మన్ ఆశిష్ పేథే తెలిపారు. బంగారం ధర పెరుగుదల రిటైల్‌దుకాణాలపై ప్రభావం చూపింది.

## నకిలీ హాల్‌మార్క్‌పై చర్యలు తీసుకోవాలి: జ్యుయెల్లరీ వ్యాపారులు

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశీయ ఆభరణాల మార్కెట్లో నకిలీ హాల్‌మార్క్ బంగారం విస్తరిస్తోందని నగల వ్యాపారులు, జ్యుయెల్లరీ వర్గాలు తెలిపారు. దీని వల్ల ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని, మార్కెట్లో నకిలీ హాల్‌మార్క్ బంగారు ఆభరణాలను అరి కట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వ్యాపారులు హెచ్చరిస్తున్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) హాల్‌మార్క్ ఉన్న పసిడిని మాత్రమే విక్రయించాలనే నిబంధనను తప్పనిసరి చేసినప్పటికీ ఇలాంటి సంఘటనలు కొనసాగుతున్నాయని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఛైర్మన్ అహమ్మద్ అన్నారు. వినియోగదారులను మోసం చేసేందుకు నకిలీ హాల్‌మార్క్ ఉన్న ఆభరణాలను కొందరు గ్రాముకు 200-300 రూపాయలు తగ్గింపుతో విక్రయిస్తున్నారని, ఇది వినియోగదారులకే కాకుండా చట్టబద్ధంగా వ్యాపారం చేసే వారికి భారీ నష్టాన్ని కలిగిస్తుందని ఆయన వివరించారు. ఇటీవల బంగారంపై సుంకం పెంచడంతో పెద్దఎత్తున స్మగ్లింగ్ ద్వారా బంగారం మార్కెట్లోకి వస్తోంది. ఆ తర్వాత వాటిని అనధికార పద్ధతిలో ఆభరణాలుగా మారుస్తూ, నకిలీ హాల్‌మార్క్ ద్వారా తక్కువకే విక్రయిస్తున్నారని, దీని వల్ల ప్రభుత్వం కోట్లాది రూపాయల్లో పన్నులను కోల్పోతుందని అహమ్మది తెలిపారు. కాగా ఆభరణాల వ్యాపారులు విక్రయించే బంగారానికి హాల్‌మార్క్ తప్పనిసరి చేస్తూ 2021, జూన్‌లో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.




## వాణిజ్యం

## అధిక పెన్షన్ మార్గదర్శకాలు జారీచేసిన ఈపిఎఫ్‌ఒ..

**న్యూఢిల్లీ, జనవరి 1:** 2014 నాటి ఉద్యోగుల పెన్షన్ పథకంపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన దాదాపు రెండు నెలల తర్వాత, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఎస్‌సి నవంబర్ ఆర్డర్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. డిసెంబరు 29న జోనల్, ప్రాంతీయ కార్యాలయాలకు పంపిన సర్క్యులర్‌లో, ఇపిఎఫ్‌ఒ పెన్షనర్లను గుర్తించడానికి పారామీటర్స్ విడుదల చేసింది. సెప్టెంబరు 1, 2014న ఈపిఎఫ్‌లో సభ్యులుగా ఉన్న ఉద్యోగులు, నెలకు రూ.15వేలుకి పరిమితం చేయబడిన పెన్షన్ జీతంలో 8.33 శాతానికి బదులుగా వారి అసలు జీతాల్లో 8.33శాతం వరకు పెన్షన్‌కు జమ చేసేందుకు అవకాశం ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా, ఇపిఎఫ్‌ఒ ఇప్పుడు మునుపటి వేతన పరిమితి రూ.5వేలు లేదా రూ.6,500 కంటే ఎక్కువ సంపాదించే వారికి, అలాగే పెన్షనర్లకు కొత్త విండోను తెరిచింది. అర్హత ఉన్న వ్యక్తులు ఇప్పుడు తమ దరఖాస్తును సమర్పించడానికి వారి పత్రాలతో ప్రాంతీయ ఇపిఎఫ్‌ఒ కార్యాలయాన్ని సందర్శించాలని కోరింది. న్యూఢిల్లీకి చెందిన భారత్ పెన్షనర్స్ సమాజ్‌కు అనుబంధంగా ఉన్న ఉద్యోగుల పెన్షన్ కో-ఆర్డినేషన్ కమిటీ జాతీయ న్యాయ సలహాదారు దాదా తుకారాం జోడ్ ఈ విషయంపై మాట్లాడారు. నవంబరు 2022 నాటి సుప్రీంకోర్టు తీర్పులో ఎక్కడా పేర్కొనలేదని




వాదించారు. సేవలో ఉన్నప్పుడు ఎంపికను ఉపయోగించాలి. సెప్టెంబరు 1, 2014 తర్వాత సర్వీస్ నుంచి పదవీ విరమణ చేసిన వారు, స్కీమ్‌కు సవరణలు అమలు చేసిన తేదీ సర్వీస్‌లో ఉన్నవారికి సంబంధించి ఇపిఎఫ్‌ఒ మార్గదర్శకాలను రూపొందించాలని ఆయన కోరారు.

## ఐపిఒకు 'మామాఎర్త్' !

**ముంబై, జనవరి 1:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి బ్రాండ్లను విక్రయిస్తున్న మామాఎర్త్ మాతృసంస్థ హానాసా కన్స్యూమర్ త్వరలో పబ్లిక్ ఆఫర్‌కు రానుంది. దీని కోసం తాజాగా కంపెనీ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ పత్రాలను మార్కెట్ నియంత్రణ సంస్థసెబీకి సమర్పించింది. ప్రమోటర్లకు చెందిన 4.7కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద జారీ చేయనున్నారు. ఐపిఒ ద్వారా వచ్చే నిధులను కంపెనీ బ్రాండ్ విస్తరణ, అనుబంధ సంస్థల్లో పెట్టుబడులు, కార్యకలాపాల నిర్వహణకు వినియోగించనున్నట్లు కంపెనీ సెబీకి ఇచ్చిన పత్రాల్లో పేర్కొంది. ఐపిఒకు ముందే కంపెనీ ప్రీ-ఐపిఒ ద్వారా రూ.80 కోట్ల వరకు సేకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రక్రియ ఖరారైతే అనంతరం కొత్తగా ఐపిఒ మొత్తాన్ని కంపెనీ తగ్గించనుంది. కాగా 2016లో గురుగావ్ కేంద్రంగా వరుణ్ అలఘ్, గజల్ అలఘ్ దంపతులు హానాసా కన్స్యూమర్ స్థాపించారు. మొదట మామాఎర్త్ బ్రాండ్‌ను తెచ్చిన కంపెనీ ఆ తర్వాత ఆక్వా, డెర్మా కొ, బీబ్లంట్, ఆక్వాలాజికా, డా.సెత్స్ వంటి కంపెనీలను ఏర్పాటు చేశారు. కంపెనీలో కునాల్ బన్సల్, రోహిత్ బన్సల్, మారికో కంపెనీకి చెందిన రిషభ్ హర్ష్, బాలీవుడ్ నటి శిల్పాశెట్టి పెట్టుబడులు పెట్టారు.




## కుదిపేస్తున్న క్రిప్టో స్కామ్..

**న్యూఢిల్లీ, జనవరి 1:** డబ్బుల కోసం వద్దన్న పనులు చేసేవారు ఉన్నంత వరకూ మోసగాళ్లు రెచ్చిపోతుంటారనేది నిజం. క్రిప్టో కరెన్సీల్లో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే నష్టాలు లేదా మోసాలకు ప్రభుత్వం బాధ్యత వహించదని భారత ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, చాలా మందిలో మార్పు రావడం లేదు. ప్రజలను క్రిప్టోలకు దూరం చేసేందుకు అధిక పన్నులు, ఛార్జీలను కూడా అమలు చేస్తోంది. ఈ క్రమంలో ఢిల్లీకి చెందిన ఓ ముఠా దాదాపుగా రూ.500 కోట్ల క్రిప్టో మోసానికి పాల్పడి పారిపోయిన వార్త ఇప్పుడు దేశంలో సంచలనంగా మారింది. అబద్ధాలతో సామాన్యులను తప్పుదోవ పట్టిస్తూ, నమ్మకంగా మోసానికి పాల్పడినట్లు వెల్లడైంది. కొత్తగా మార్కెట్లోకి రాబోతున్న క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడుతున్నా మంటూ మాయగాళ్లు ప్రజలను నమ్మించారు. ఇలా చాలా మంది నుంచి క్రిప్టో పెట్టుబడులంటూ దాదాపుగా రనూ.500 కోట్లు సేకరించినట్లు తెలుస్తోంది. పెట్టుబడిపెట్టిన వారికి 200 శాతం రాబడిని అందిస్తామంటూ మాయగాళ్లు వాగ్దానం చేశారు. దీనిపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇక్కడ నిందితులు దేశాన్ని విడిచిపారిపోయినట్లు తెలుస్తోంది. బడా మోసానికి పాల్పడిన నేరగాళ్లు ఇన్వెస్టర్లను వెకేషన్ కోసం గోవాకు తీసుకెళ్లి ఫైవ్‌స్టార్ హోటళ్లలో సమావేశాలు, పార్టీలు కూడా నిర్వహించినట్లు వెల్లడైంది. అలా గోవాలో పెద్ద కార్యక్రమాలను కూడా నిర్వహించారని తెలుస్తోంది. అక్కడి సమావేశంలో పెట్టుబడిదారులకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఎలా పని చేస్తుందో వివరిస్తూ, భారీగా రాబడిని అందిస్తామని ప్రజలను నమ్మించారు. తమ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేసే వారి కుటుంబాన్ని సెలవు దినాల్లో దుబాయ్ టూర్‌కి తీసుకెళతామని నిందితులు ప్రామిస్ చేశారు. అలా స్కామర్‌లు దుబాయ్‌లో విలాసవంతమైన ఆఫీస్‌ను కూడా నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అసలు ఇది ఎంత వరకు నిజం అనేదానిని చెక్ చేయడాన్ని కొంత మంది ఇన్వెస్టర్లు ప్రయత్నించగా వారికి దుబాయ్ తీసుకెళ్లి నిర్మాణంలో ఉన్న కొన్ని భవనాలను మోసగాళ్లు చూపారని తెలిపింది. వాటిని తమ కార్యాలయం కోసమే కడుతున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ భారీ రూ.500 కోట్ల మోసంలో ఓ వ్యక్తి రూ.1.47 కోట్లు పోగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాము తీసుకొస్తున్న కొత్త క్రిప్టో విలువ ప్రస్తుతం 2.5 డాలర్లుగా ఉందని, ప్రపంచ దేశాల్లో ప్రవేశపెట్టగానే రాకెట్ వేగంతో దూసుకెళ్తుం దని మోసగాళ్లు నమ్మించారని బాధితుడు పోలీసులకు చెప్పాడు. పెట్టుబడి తేదీని బట్టి నెల 5, 15, 25 తేదీల్లో పెట్టుబడిదారుల బ్యాంకు ఖాతాలో లాభాలు జమ అవుతాయని ఈ మోసగాళ్లు బాధితులకు తెలిపినట్లు వెల్లడైంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14